WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శుక్రవారం ఏప్రిల్ 25, 2025

సంపుటి - 21 | సంచిక 218 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

TV3 CHANNEL

### పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో

## తిరుమలలో భద్రత కట్టుదిట్టం



**తిరుమల, (నినాదం):** కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం హెచ్చరికల మేరకు తిరుమలలో భద్రతను మరింత పటిష్టం చేశారు. తిరుమల పోలీసు, విజిలెన్స్, ఆక్టోపస్ బలగాలు ఈ సందర్భంగా గురువారం మాక్ డ్రిల్‌ను నిర్వహించాయి. ▸▸తరువాయి 2లో

### ఆయుధాలతో శ్రీనగర్‌లోకి

## విదేశీయులు

### ఆధారాలు ఉన్నాయన్న పాకిస్థాన్



2

**న్యూఢిల్లీ, (నినాదం):** పెహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పాకిస్థాన్ ప్రతీకార చర్యలకు దిగింది. ఉగ్రదాడిలో పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు భారత్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ సర్కారు స్పందించింది. పెహల్గామ్ దాడిలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు చూపాలని పాకిస్థాన్ కోరింది. ప్రపంచ దేశాలకు ఆ ఆధారాలను వెల్లడించాలని

### గ్రామీణ ప్రాంతానికి

## అత్యుత్తమ వైద్యం

### గుంటూరు వైద్యుడికి సర్దార్ పటేల్ యూనిటీ అవార్డ్



2



### మానవీయం కోణంలోనే

## ఏఐ వినియోగం

- రాష్ట్రంలో త్వరలోనే భారీ డేటా లేక్
- వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్
- టెక్నాలజీతో రియల్ టైమ్లో సేవల డెలివరీ
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి (నినాదం):** వెలగపూడి – పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యం అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే అంశం పై సచివాలయంలో ఉన్నతాధికారులతో వర్క్‌షాప్ ప్రారంభమైంది.. రెండు రోజుల పాటు జరిగే ఈ 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' పై వర్క్‌షాప్ లో చంద్రబాబు తో పాటు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ తో బాటు వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేశారు. పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని స్పష్టం చేశారు.. టెక్నాలజీ వినియోగంతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ చేయవచ్చు అని.. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తాం.. త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చించారు. పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలన్నారు చంద్రబాబు . ▸▸తరువాయి 2లో

### ఉపాధి హామీ పనిచేసే వారిని

## కూలీలు అనొద్దు

- పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలచి వేసింది
- ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**అమరావతి (నినాదం):** పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలచి వేసిందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఉగ్రవాదుల తూటాలకు దేశమంతా కన్నీళ్లు పెడుతుందన్నారు. విశాఖలో రిటైర్డ్ ఎంప్లాయి, కావలిలో యువకుడు చనిపోవడం బాధాకరమంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ పహల్గామ్ మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతీయ సమైక్యతను పెంపొందించేలా.. అన్ని పంచాయతీల్లో జాతీయ సమగ్రతా ప్రాంగణాలుండాలని చెప్పారు. 13వేల 326 పంచాయతీల్లో జాతీయ సమగ్రతా ప్రాంగణాలు, స్థూపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులు చేసే వారిని ▸▸తరువాయి 2లో

## మోదీ సర్కారుకు పూర్తి మద్దతు

### కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, (నినాదం):** పహల్గాం దాడికి ప్రతీకారంగా అనుసరించాల్సిన వ్యూహంపై దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అఖిలపక్షం భేటీ ముగిసింది. రెండు గంటల పాటు కొనసాగిన ఈ భేటీలో ఉగ్రదాడి ఘటనను అఖిలపక్షానికి వివరించారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్. ప్రభుత్వ చర్యలకు మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ వివరాలు 2లో..

## ఉగ్ర దాడి పర్యటకులపై కాదు భారత్‌పై: మోదీ



**బిహార్, (నినాదం):** ఉగ్రవాదులకు ప్రధాని మోదీస్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఉగ్ర దాడి మృతులకు యావత్ దేశం అండగా ఉందని, అమాయకులను అన్యాయంగా బలి తీసుకున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం బీహార్‌లో ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఉగ్ర దాడి పర్యాటకులపై కాదని.. భారత్‌పై జరిగిందని అన్నారు. ఉగ్రవాదాన్ని మట్టిలో కలిపే సమయం వచ్చిందని, ఉగ్రదాడికి పాల్పడినవారు భారీ మూల్యం చెల్లించుకుంటారని అన్నారు. ఊహకు మించిన ప్రతీకారం ఉంటుందని,

ప్రతీకారం ఎలా ఉంటుందో.. ప్రపంచం కూడా చూడబోతోందని అన్నారు. ప్రతీ ఒక్క ఉగ్రవాదిని ఏరిపారేస్తామని, ఉగ్ర నేతలను కూడా విడిచిపెట్టేది లేదని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని, దేశ ప్రజలకు హామీ ఇస్తున్నానని.. ప్రతీకారం తీర్చుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

### అమరావతిలో మూడు

## ఎలివేటెడ్ కారిడార్లు





**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మే 2న ప్రధాని మోదీ చేతుల మీదుగా దాదాపు రూ.లక్ష కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తాజాగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. రాజధానిలో మూడు ప్రధాన రహదారుల్లో 8 వరుసల ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ మేరకు డీపీఆర్ తయారు చేసేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) టెండర్లను ఆహ్వానించింది. రాష్ట్ర రాజధాని అమరావతిని జాతీయ రహదారులతో అనుసంధానించే ఇ5, ఇ13, ఎన్13 రోడ్లను చేపట్టింది ప్రభుత్వం. ఇ–13 రోడ్డును చెన్నై–కోల్‌కతా నేషనల్ హైవే 16ను అనుసంధానించేందుకు ఏడీసీ ఈ టెండర్లు పిలిచింది. అమరావతికి సంబంధించి ఎన్–13 రోడ్డుకు కొనసాగింపుగా కృష్ణా నదిపై రాయపూడి దగ్గర ఐకానిక్ బ్రిడ్జి నిర్మిస్తారు. ఇది ఎన్టీఆర్ జిల్లాలో మూలపాడు దగ్గర మచిలీపట్నం–హైదరాబాద్ హైవేతో కలుస్తుంది. ఇ–5 రోడ్డును చెన్నై–కోల్‌కతా నేషనల్ హైవే 16తో లింక్ చేసేందుకు త్వరలో టెండర్లను ఆహ్వానించనున్నారు. ఈ మూడు రోడ్లను నేషనల్ హైవేలకు అనుసంధానం చేస్తూ ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణం చేయనున్నారు.

### అతలాకుతలమైన

## పాకిస్థాన్ స్టాక్ మార్కెట్




***ఉగ్రమూకల్ని పెంచి పోషించి, వాళ్లు చేసే అరాచకాలకు వత్తాసు పలుకుతూ.. సంబరపడిన దాయాది దేశం పాకిస్థాన్ కు ఇప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిత్తర చూపులు చూస్తోంది. భారత్ రూపంలో ఏ ముప్పు ముంచుకొస్తుందోనని పాకిస్థాన్ లోని అన్ని వ్యవస్థలూ కుదేలైపోతున్నాయి. సింధు జలాల ఒప్పందం రద్దు చేసుకుంటున్నట్టు భారత్ ప్రకటించడంతో పాకిస్థాన్ స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా పాతాళానికి పడిపోయింది. దీంతో ఇవాళ ఏకంగా ట్రేడింగ్ ఆపుకోవాల్సిన పరిస్థితి దాపురించింది.***

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశంలోని ప్రధాన స్టాక్స్ అన్నీ లోయర్ సర్క్యూట్స్ ని కొట్టడంతో స్టాక్ మార్కెట్ ను కొంత సమయం మూసివేయాల్సి వచ్చింది. పహల్గాం ఉగ్రవాద దాడి ఎఫెక్ట్ తో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ తీవ్రంగా దెబ్బతింది, పాకిస్తాన్‌లోని బెంచ్‌మార్క్ స్టాక్ ఇండెక్స్ KSE100 2,000 పాయింట్లు పడిపోయింది. KSE100 2,098.10 పాయింట్లు లేదా 1.79 శాతం తగ్గి 115,128.04 వద్ద ఉంది. ▸▸తరువాయి 2లో

### చంద్రబాబు పాలన

## రోమన్ చక్రవర్తుల పాలన

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్ మోహన్ రెడ్డి

**తాడేపల్లి, (నినాదం):** తాడేపల్లిలో జరిగిన వైయస్సార్సీపీ సమావేశంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పాలనను రోమన్ చక్రవర్తుల పాలనగా అభివర్ణించారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని, వ్యవస్థలన్నీ నాశనమయ్యాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే వైయస్సార్సీపీ కార్యకర్తలు నిలదీస్తారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా దోచుకుంటున్నారని, అమరావతి నిర్మాణంలోనూ అవినీతి జరుగుతోందని విమర్శించారు. వైయస్సార్సీపీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలకు అండగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్. జగన్ మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. గురువారం రోజున పలు జిల్లాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో



నెలకొన్న రాజకీయ పరిస్థితులపై జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నాయుడు పాలనను "రోమన్ చక్రవర్తుల పాలన"గా అభివర్ణిస్తూ, రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయని, అవినీతి విచ్చలవిడిగా ▸▸తరువాయి 2లో

## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

### ఆర్మీ జవాన్ మృతి



**న్యూఢిల్లీ, (నినాదం):** జమ్మూ కశ్మీర్‌లోని ఉదంపూర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు సైనికులు, స్థానిక పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ విషయాన్ని ఉగ్రవాదులు గమనించారు. దీంతో వారిపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దాంతో సైనికులు వెంటనే స్పందించి.. ఎదురు కాల్పులకు దిగారు. ఈ ఘటనలో ఓ ఆర్మీ జవాన్ మరణించారు. ▸▸తరువాయి 2లో

## వాఘా బోర్డర్‌ను మూసివేసిన పాకిస్థాన్



**న్యూఢిల్లీ, (నినాదం):** పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో వాఘా బోర్డర్ ను మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. నేషనల్ సెక్యూరిటీ కమిటీ(ఎన్ఎస్సీ) సమావేశం తర్వాత ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. కశ్మీర్‌లో జరిగిన దాడి తర్వాత భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్.. అత్యవసరంగా ఎన్సీసీ మీటింగ్‌ను నిర్వహించింది. పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో మీటింగ్ జరిగింది. ఆ భేటీలో టాప్ సివిల్, మిలిటరీ నేతలు పాల్గొన్నారు. పెహల్గామ్ ఘటన తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలకు కౌంటర్ ▸▸తరువాయి 2లో

### నల్ల రిబ్బన్లు ధరించి

## నమాజ్ చేయండి

### ముస్లింలకు అసదుద్దీన్ ఓవైసీ పిలుపు

**హైదరాబాద్, (నినాదం):** జమ్మూకాశ్మీర్లోని పహల్గం లో మంగళవారం ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది అమాయకులను బలి తీసుకున్న విషయం తెలిసిందే. భారత్ తో పాటు ప్రపంచాన్ని కుదుపు కుదిపేసిన ఈ ఘటనను



2

## గ్రామీణ ప్రాంతానికి అత్యుత్తమ వైద్యం

**గుంటూరు (నినాదం):** గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ న్యూరో సర్జన్ పాటిబండ్ల మోహన్ రావుకు అరుదైన అవార్డు దక్కింది. మినిమల్లి ఇన్వాసివ్ న్యూరో సర్జన్‌గా ఆయన సేవలను గుర్తించిన టాప్ నాచ్ పౌండేషన్ ఆయన్ను సర్ధార్ పటేల్ యూనిటీ అవార్డ్‌కి ఎంపిక చేసింది. అత్యాధునికి వైద్య విధానాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో మోహన్ రావు గుంటూరు సిటిలో రావూస్ ఆస్పత్రి ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. బ్రెయిన్ పాత్ సిస్టమ్ ద్వారా న్యూరో సర్జరి విభాగంలో అనేక క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను అతి తక్కువ ఖర్చుతోనే అందిస్తున్నారు. దీంతో ఈ ఆసుపత్రికి వివిధ రోగాలతో ఇబ్బందులు పడుతున్న వారు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుండే కాకుండా విదేశాలకు చెందిన రోగులు కూడా రావూస్ హస్పిటల్‌కు శస్త్రచికిత్సల కోసం వస్తున్నారు. ఇజ్రాయేల్, ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ వంటి దేశాలను నుండే కాకుండా ఆఫ్రికా దేశాలకు చెందిన రోగులు కూడా గుంటూరుకు వైద్యం కోసం వస్తున్నారు. చిన్న నగరమైనా గుంటూరు అతి ఖర్చుతో అత్యుత్తమైన శస్త్ర చికిత్సలు చేస్తున్న వైద్యుడిగా మోహన్ రావు పేరు గాంచారు. అమెరికాలో న్యూరో సర్జరీ విభాగంలో అనుభవాన్ని సంపాదించిన డాక్టర్ మోహన్ రావు అక్కడ నుండి తమ సొంత ప్రాంతమైన గుంటూరుకు వచ్చి ఇక్కడే ఆసుపత్రిని ఏర్పాటు చేసి చికిత్స చేస్తున్నారు. టాప్ నాచ్ పౌండేషన్ కూడా ఆరోగ్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డ్స్ అందిస్తుంది. రెండో రోజుల క్రితం గోవాలో జరిగిన కార్యక్రమంలో గోవా సిఎం ప్రమోద్ సావంత్ చేతులుగా మీదుగా పాటిబండ్ల మోహన్ రావు అవార్డ్ అందుకున్నారు. తమ సొంత ప్రాంతంలో వైద్యం అందిస్తున్న తనను గుర్తించి అవార్డ్‌కు ఎంపిక చేసిన ఫౌండేషన్ సభ్యులకు మోహన్ రావు ధన్యవాదాలు తెలిపారు.

### చంద్రబాబు పాలన
## రోమన్ చక్రవర్తుల పాలన

పెరిగిపోయిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇటీవలి ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సందర్భాల్లో వైయస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు చూపించిన తెగువను జగన్ కొనియాడారు. "వీరందరికీ సెల్యూట్ చేస్తున్నాను" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ప్రజలు యుద్ధ వాతావరణంలో బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోంది. ప్రజా వ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదు. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైయస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడు" అని హెచ్చరించారు.

### అమరావతిలో మూడు
## ఎలివేటెడ్ కారిడార్లు

హైదరాబాద్‌లో ఉన్న పీవీ నరసింహారావు ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్‌వే తరహాలో వీటిని నిర్మించనున్నారు. అయితే గతంలోనే వీటి డీపీఆర్ కోసం టెండర్లను ఆహ్వానించారు.. కానీ ఒకే బిడ్ రావడంతో మరోసారి టెండర్లను పిలిచారు అధికారులు మరోవైపు ప్రధాని మోదీ అమరావతిలో హాజరయ్యే సభ కోసం మూడు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఒక వేదిక మీద 30 మంది రాజధాని రైతులు, మహిళలతో పాటుగా రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తారు. ఈ సభకు మొత్తం 5 లక్షలమంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు.. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోదీ హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకు 1.1 కి.మీ. మేర రోడ్ షో నిర్వహిస్తున్నారు. ప్రధాని పర్యటన రోజు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా విజయవాడ పశ్చిమ బైపాస్ నుంచి కూడా రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మే2న మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సభాప్రాంగణం దగ్గరకు వస్తారు. ఆ రోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు సభ ఉంటుంది..

## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోంది. ఆ క్రమంలో ఉదంపూర్ జిల్లా బసంత్‌గఢ్‌లో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీ జవాన్ మరణించారు.ఈ మేరకు సైనిక అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదులు తలదాచుకొన్నారంటూ నిఘా వర్గాలు సమాచారం మేరకు దూదు–బసంత్‌గఢ్ ప్రాంతాంలో జమ్మూ కశ్మీర్ పోలీసులు, సైన్యం సంయుక్తంగా తనిఖీలు చేపట్టాయి. ఈ విషయాన్ని ఉగ్రవాదులు పసిగట్టారు. దీంతో తనిఖీలు నిర్వహిస్తున్న వారిపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో ఇరువైపులా భారీగా హోరాహోరీ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో జవాన్ తీవ్రంగా గాయపడ్డారని.. అతడికి చికిత్స కోసం ఆసుప్రతికి తరలించామని చెప్పారు. అయితే అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతు మరణించారని ఆర్మీ అధికారులు వివరించారు. ఎక్స్ ఖాతా వేదికగా వారు ఆర్మీ అధికారులు తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో కేంద్రం ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. అందులోభాగంగా ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రత వ్యవహారాల కేబినెట్ కమిటీ బుధవారం దాదాపు 3 గంటల పాటు సమావేశమైంది. ఆ క్రమంలో పొరుగున్న దాయాది దేశం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధు నదీ జలాలను నిలిపివేసింది. అలాగే అట్టారీ – వాఘా సరిహద్దును మూసి వేసింది. ఇక న్యూఢిల్లీలోని పాక్ దౌత్యవేత్తను పిలిపించి.. దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు వారికి వారం రోజుల గడువు విధించింది. మరోవైపు పాక్‌లోని భారతీయ రాయబార కార్యాలయ సిబ్బందిని వెనక్కి రావాలని ఇప్పటికే కేంద్రం స్పష్టం చేసింది. అలాంటి వేళ.. ఇరు దేశాల మధ్య పరిస్థితులు ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారాయి.

## మానవీయం కోణంలోనే ఏఐ వినియోగం



ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చు అని పేర్కొన్నారు.. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాలి.. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టాం అన్నారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్సఫర్మేషన్' అంశంపై చంద్రబాబు మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన మార్గనిర్దేశం చేశారు.. 2 ఎంపిబిఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు.. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్న సీఎం చంద్రబాబు.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని తెలిపారు.. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్నారు . ఇక వర్క్ షాపులో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన చేశారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై నిపుణులు ప్రజంటేషన్ ఇచ్చారు. ఇక ఈ రెండు రోజుల పాటి జరిగే ఈ వర్క్ షాపు తొలి రోజున వివిధ శాఖల కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు.

## అతలాకుతలమైన పాకిస్థాన్ స్టాక్ మార్కెట్

కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఘోరమైన దాడికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని దౌత్యపరమైన చర్యలను ప్రకటించిన ఒక రోజు తర్వాత. ఒక్కసారిగా పాకిస్థాన్ మార్కెట్ కుప్ప కూలిపోయింది. చివరి లెక్కల ప్రకారం, KSE100 2,098.10 పాయింట్లు లేదా 1.79 శాతం తగ్గి 115,128.04 వద్ద ఉంది. అలయన్స్ గ్లోబల్ లాజిస్టిక్స్ (AGL), ఫైస్‌ల్యాండ్‌క్యాంపినా ఎంగ్రో పాకిస్తాన్ (FCEPL), నిషాత్ మిల్స్ (NML), పాకిస్తాన్ ఇంటర్నేషనల్ బల్క్ టెర్మినల్ లిమిటెడ్ (PIBTL), ఎయిర్‌లింక్ కమ్యూనికేషన్ (AIRLINK) పంజాబ్ ఆయిల్ మిల్స్ (POML) ఈరోజు ఇండెక్స్ స్టాక్‌లలో కొన్ని 5 నుంచి 7 శాతం పడిపోయాయి. పహల్గాం దాడికి సరిహద్దు ఉగ్రవాదమే కారణమని భారత్ ఆరోపిస్తోంది. ఈ ప్రాంతంలో పనిచేస్తున్న ఉగ్రవాద గ్రూపులకు ఆశ్రయం కల్పించడానికి పాకిస్తాన్ బాధ్యత వహిస్తుందని పేర్కొంది. అటు, సింధు జల ఒప్పందాన్ని నిలిపివేసింది. పొరుగు దేశంతో తన దౌత్య సంబంధాలను తగ్గించుకుంది. మరోవైపు, భారతదేశం.. పాకిస్తాన్ రక్షణ, నావికాదళం మరియు వైమానిక సలహాదారులను న్యూఢిల్లీలోని తన మిషన్ నుండి బహిష్కరించింది, వారిని పర్సనా నాన్ గ్రాటాగా ప్రకటించింది. ఇస్లామాబాద్ నుండి దాని భారత సైనిక సలహాదారులను కూడా ఉపసంహరించుకునే ప్రక్రియలో ఉంది. అంతేకాకుండా, పాకిస్తాన్ జాతీయులకు సార్క్ వీసా మినహాయింపు పథకాన్ని తక్షణమే నిలిపివేశారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య అమలులో ఉన్న ఏకైక భూ సరిహద్దు క్రాసింగ్ అయిన అట్టారి వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ (ICP) ను కూడా మూసివేయాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటేషన్ ఉన్న భారతదేశంలోని పాకిస్థాన్ జాతీయులు మే 1 కి ముందు తిరిగి రావడానికి అనుమతి ఉంది.

పాకిస్తాన్ సైనిక సామాగ్రి తరలింపుతో సహా జమ్మూ మరియు కాశ్మీర్ సరిహద్దులో అసాధారణ కార్యకలాపాలు జరుగుతున్నాయని సైనిక విశ్లేషకులు గుర్తించారు. ఆన్‌లైన్ ఫ్లైట్ ట్రాకింగ్ డేటాను ఉటంకిస్తూ, భారతదేశం నుండి ప్రతీకార దాడిని ఊహించి పాకిస్తాన్ విమానాలను ఫార్వర్డ్ బేస్‌లకు మార్చవచ్చని రక్షణ పరిశీలకులు సూచించారు. ఇలా ఉండగా, "సింధు జలాల ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌కు చెందిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా మళ్లించడానికి చేసే ఏ ప్రయత్నమైనా, అలాగే దిగువ నది హక్కులను ఆక్రమించడాన్ని యుద్ధ చర్యగా పరిగణిస్తారు. దీనికి పూర్తి స్పెక్ట్రంలో పూర్తి శక్తితో ప్రతిస్పందిస్తారు" అని పాకిస్తాన్ గురువారం చెప్పుకొచ్చింది.

## పహల్గాం బాధితులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

***ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం - బాధితులకు అండగా ఉంటామన్న సీఎం చంద్రబాబు***

కుటుంబ సభ్యులతో కలిసి.. కొన్ని రోజులు వెకేషన్ ఎంజాయ్ చేసి వద్దామని భావించి.. కశ్మీర్ టూర్‌కు వెళ్లిన వారిని మృత్యువు ముష్కరుల రూపంలో పలకరించింది. ఎంజాయ్ చేసి తిరిగి వద్దామని వెళ్లిన వారు.. అటు నుంచి అటే అనంతలోకాలకు పయనం అయ్యారు. ఈ దాడిలో సుమారు 28 మంది చనిపోయారు. ఉగ్రదాడిలో మృతి చెందిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా ఇద్దరు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు అండగా నిలిచారు. బాధిత కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జె.డి. చంద్రమౌళి, కావలికి చెందిన ఐటి నిపుణుడు మధుసూదన్ అనే ఇద్దరు వ్యక్తులు పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో చంద్రబాబు నాయుడు వారి కుటుంబాలు ఒక్కొక్కరికి రూ. 10 లక్షల ఎక్స్–గ్రేషియాను ప్రకటించారు. చంద్రమౌళి మృతదేహం బుధవారం రాత్రి ఎనిమిది గంటలకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమానాశ్రయానికి చేరుకుని చంద్రమౌళి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం చంద్రమౌళి భార్య, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. "ఇది వ్యక్తులపై జరిగిన దాడి మాత్రమే కాదు, భారతదేశ సమగ్రత,శాంతిపై జరిగిన దాడి" అని అన్నారు. దేశ భద్రతను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశం శాంతి భద్రతలను అస్థిరపరచడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలను నివేదించడం ద్వారా నిఘా అధికారులుగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ విషాద సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని




చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడిలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు చనిపోగా.. మరో ఐదుగురు ప్రాణాలతో తప్పించుకోగలిగారు. వైజాగ్‌కు చెందిన ఈ ఐదుగురు టూరిస్టులు.. ఉగ్రదాడి జరుగుతున్న సమయంలో పక్కనే ఉన్న టాయిలెట్ కాంప్లెక్స్ దగ్గర ఉన్నారు. అక్కడ నుంచి సంఘటనా స్థలానికి కేవలం 15మీటర్ల దూరం మాత్రమే ఉంది. ఇక కాల్పుల శబ్దం వినపడగానే వారంతా అప్రమత్తమై.. అక్కడి నుంచి తప్పించుకుని.. పొదల వెనక దాక్కున్నారు. అలా ప్రాణాలు కాపాడుకున్నారు.

## నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ చేయండి

ప్రతీ ఒక్కరూ తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ముసలీలకు కీలక పిలుపునిచ్చారు. దేశంలోని ముస్లింలు అంతా రేపటి శుక్రవారం ప్రార్థనలో నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ చేయాలని కోరారు. ఉగ్రవాదుల హేయమైన చర్యకు నిరసనగా మనమంతా నిరసన తెలపాలని అన్నారు. ఇలాంటి ఘటనలను ఏ మతం కూడా సహించబోదని.. శాంతికి చిహ్నం అయిన ఇస్లాం కూడా దాడులకు వ్యతిరేకం అని పేర్కొన్నారు. కాగా పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించిన కేంద్ర ప్రభుత్వం.. తదుపరి కార్యచరణపై రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యర్యంలో గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. దీనికి అన్ని పార్టీల అగ్రనాయకులు హాజరవ్వగా.. ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ కూడా హాజరయ్యారు. ఉగ్రవాద అంతంలో తమవంతు సహకారం అందిస్తామని ఆయన తెలియజేశారు.

### పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో
## తిరుమలలో భద్రత కట్టుదిట్టం



ఉగ్రవాదులు దాడులకు పాల్పడితే పౌరులు, భక్తులను కాపాడేందుకు ముందస్తుగా మాక్ డ్రిల్‌ను నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్ రోడ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కొండపైకి పంపిస్తున్నారు. తిరుమల ఆలయ పరిసరాల్లో ప్రత్యేక భద్రతను పెంచారు. మంగళవారం మధ్యాహ్నం పహల్గాంలో ముష్కరులు దాడులు జరిపి 27 మంది పర్యాటకులను కిరాతకంగా చంపి, మరికొంత మందిని తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే.

## ఆయుధాలతో శ్రీనగర్‌లోకి విదేశీయులు

పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఇతరులతో కలిసి మాట్లాడారు. శ్రీనగర్‌లోకి కొందరు విదేశీయులు ఆయుధాలతో ప్రవేశించారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని డిప్యూటీ ప్రధాని దార్ తెలిపారు. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆ వ్యక్తులను శ్రీనగర్‌లో దాచినట్లు పాక్ డిప్యూటీ పీఎం ఆరోపించారు. భారతీయ నిఘా సంస్థలు విదేశీయులకు సపోర్టు ఇస్తున్నాయని, ఆ విదేశీయులు భారత్‌కు ఐఈడీలు సరఫరా చేస్తున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఒకవేళ భారత్ తమపై ఎలాంటి చర్యలకు దిగినా, దాన్ని ఎదుర్కొనేందుకు పాక్ సైనిక దళాలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు.

## వాఘా బోర్డర్‌ను మూసివేసిన పాకిస్థాన్

ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. పాక్ ప్రధాని కార్యాలయం తన ప్రకటనలో ప్రాంతీయ భద్రతా, జాతీయ భద్రతా పర్యావరణం గురించి పేర్కొన్నది. 1972లో కుదిరిన సిమ్లా ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. దీంతో వాఘా బోర్డర్‌ను మూసివేశారు.

**పాక్ తీసుకున్న నిర్ణయాలు ఇవే..**

సింధూ జలాల ఒప్పందం రద్దును వ్యతిరేకించిన పాక్..
నీటి మళ్లింపును యుద్ధ చర్యగా భావిస్తాం..
వాఘా బోర్డర్ మూసివేత..
సార్క్ వీసా మినహాయింపులు భారత్‌కు రద్దు..
పాక్‌లో ఉన్న భారతీయులు 48 గంటల్లో వెళ్లిపోవాలి..
పాక్‌లో భారత హై కమీషన్ సభ్యుల సంఖ్య 30కి కుదింపు..
భారతీయ విమానాలకు తక్షణమే పాక్ ఎయిర్‌స్పేస్ మూసివేత..
భారత్‌తో అన్ని రకాల వాణిజ్యం నిలిపివేత..

## ఉపాధి హామీ పనిచేసే వారిని కూలీలు అనొద్దు



కూలీలు అనొద్దని పవన్ కల్యాణ్ సూచించారు. నరేగా (ఉపాధి హామీ) శ్రామికులు, లేదా గ్రామీణ వికాస శ్రామికులు అనాలని సూచించారు. కూలీ అనేది బ్రిటిషర్స్ నుంచి వచ్చిందని.. గ్రామాభివృద్ధికి పాటు పడేవారు కూలీలు కాదన్నారు పవన్. గ్రామాల్లో అభివృద్ధితోపాటు అవినీతిపైనా దృష్టి పెట్టాలని, గత ప్రభుత్వ హయాం లో.. గ్రామాల్లో అన్యాక్రాంతమైన భూముల లెక్కలు తేల్చాలన్నారు పవన్. పంచాయతీరాజ్ శాఖను ఇష్టంగా తీసుకున్నానని.. గ్రామాలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఎదగాలని ఆకాక్షించారు.. పల్లెల్లో ఉండటమంటే ఇష్టం.. కానీ కుదరలేదంటూ పేర్కొన్నారు. అధికారులు కృషితో గ్రామాల్లో వేగవంతమైన అభివృద్ధి సాగుతోందని.. గతంలో చాలా తండాల్లో పర్యటించా.. అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు.

## మోదీ సర్కారుకు పూర్తి మద్దతు

అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ చెప్పారు. కాశ్మీర్‌లో శాంతి నెలకొనాలని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. ఈ ఉగ్రదాడిని అఖిలపక్షం తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేసింది. పహల్గామ్ ఉగ్రవాద దాడిపై కేంద్రం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న తర్వాత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షం ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. "పహల్గామ్ ఉగ్రవాద దాడిని అందరూ ఖండించారు. ఏదైనా చర్య తీసుకోవడానికి ప్రతిపక్షం ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇచ్చింది" అని రాహుల్ సమావేశం తర్వాత మీడియాతో అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ, అన్ని పార్టీలు ఈ దారుణమైన దాడిని ఖండించాయని, జమ్మూ కాశ్మీర్‌లో శాంతిని కాపాడటానికి కృషి చేయాలని అన్నారు. "అన్ని పార్టీలు దాడిని ఖండించాయి. జమ్మూ కాశ్మీర్‌లో శాంతిని కాపాడటానికి ప్రయత్నాలు జరగాలని మేము చెప్పాము" అని ఖర్గే అన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్షం భేటీకి హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జైశంకర్, కేంద్రమంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు హాజరయ్యారు. వీరితోపాటు ఖర్గే, రాహుల్, శ్రీకృష్ణదేవరాయలు, అసదుద్దీన్ ఒవైసీ సహ వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మరణించిన 26 మందికి అఖిలపక్షం నివాళులు అర్పించింది. ఇలా ఉండగా, రేపు జమ్మూకశ్మీర్‌లో రాహుల్‌గాంధీ పర్యటించబోతున్నారు.



### ప్రపంచం ఉలిక్కిపడేలా పాక్ మూకలపై
# ప్రతీకార ప్లాన్ అమలు చేయాల్సిందే !

కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 22 ఏప్రిల్ 2025 మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కార్ పార్కింగ్ ప్రాంత సమీపాన ఉన్న బైసరన్ మైదానంలో కేవలం 10 నిమిషాల్లో విచక్షణారహితంగా పురుషులపై పాకిస్థానీ ఉగ్రోన్మాద కుక్కలు చేసిన పాశవిక దాడిలో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలు తమ కుటుంబ సభ్యుల సమక్షంలో గాల్లో కలిసి పోవడం, ఈ అమానుష దాడికి ప్రతిస్పందనగా భారత దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు ఎగిసి పడడం చూస్తున్నాం. ఈ దుర్ఘటన పహెల్గామ్ పర్యాటకులపై జరిపిన దాడి మాత్రమే కాదని, భరతమాత గుండెల పై జరిగిన పాశవిక దాడి అని మోదీ పేర్కొనడం సముచితంగా ఉన్నది.

**టిఆర్‌ఎఫ్ ఉగ్ర కుక్కల దారుణ దుశ్చర్య:**

లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 2019లో ఏర్పడిన టిఆర్‌ఎఫ్ (ది రెసిస్టెన్స్ ఫ్రంట్) ఉగ్రవాదులని, వారు భారత ఆర్మీ జవాన్ల యూనిఫారం ధరించడంతో పర్యాటకులు వారిని గుర్తించలేదు పోయారు. 2019లో ఏర్పడిన నిషేధిత టిఆర్‌ఎఫ్ ఉగ్ర సంస్థ గతంలో వలస కార్మికులు, కాశ్మీరీ పండితులు, భారత ఏయిర్ ఫోర్స్ స్టేషన్‌పై డ్రోన్ దాడులు, డ్రోన్‌ల ద్వారా భారత్‌కు ఆయుధాలు, పేలుడు పదార్థాలను అక్రమంగా చేర్చడం లాంటి దుర్ఘటనలకు పాల్పడడం చూసాం. టిఆర్‌ఎఫ్ అనే మారు పేరుతో పని చేస్తున్న ఉగ్ర సంస్థ నిజానికి పుల్వామా ఘటనకు కారణమైన లష్కరే తోయిబా మాత్రమే అని అర్థం చేసుకోవాలి. కశ్మీర్‌లో అశాంతిని రేకెత్తించడం, హింసను ప్రేరేపించడం, ఉగ్రదాడులతో భయాందోళనలా చేయడమే లక్ష్యంగా టిఆర్‌ఎఫ్ ఉద్దేశంగా తెలుస్తున్నది. అమానవీయ రాక్షస ఉగ్రవాదుల దాడిలో ఇద్దరు విదేశీయులు (యూఏఈ, నేపాల్), ఉగ్రవాదుల కాల్పులను ప్రతిఘటించే ప్రయత్నం చేసిన ఒక స్థానిక గుర్రం నడిపే సాహస వ్యక్తి సయ్యద్ ఆదిల్ హుసేన్ షాతో పాటు మరో 23 మంది వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు చని పోవడం, వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటడం, భారతీయుల రక్త సలసల మసలడం జరుగుతోంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన అత్యంత దారుణ దాడిగా పహెల్గామ్ దుర్ఘటన నిలుస్తున్నది. ఒక్క భారతీయుడి ప్రాణానికి వంద మంది ఉగ్ర కుక్కల్ని వేటాడి చంపాల్సిందే అంటూ రగిలి పోతున్నది భరతమాత. ఈ పాశవిక దుర్ఘటనకు ప్రతి స్పందనగా భారత ప్రభుత్వం తీవ్రమైన జవాబును బహుమతిగా పాకిస్థాన్‌కు ఇస్తామని అంటూ హెచ్చరిక చేస్తూనే పలు కఠిన నిర్ణయాలను తీసుకోవడం సముచితంగా, సరైన సమాధానంగా ఉన్నది.

**భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలు:**

ఆర్టికిల్ 370 రద్దు తర్వాత జె & కెలో ప్రశాంతత నెలకొనడం, పర్యాటకుల సంఖ్య పెరగడంతో స్థానికుల జీవనోపాధులు మెరుగుపడడం, కాశ్మీర్‌లో అభివృద్ధి పరుగులు తీయడం, ఎన్నికలు సజావుగా జరగడం, ఆర్థికాభివృద్ధి కొత్తపుంతలు తొక్కడం, నిలకడగా పురోగమన దిశలో పయనించడం సహించని పాకిస్థాన్ ప్రేరేపించిన 5 లేదా 6 మంది ఉగ్ర కుక్కలు శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా పేట్రేగిపోవడం జరిగిందిని, దీనికి కారణమైన వారు తగు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని భారత ప్రభుత్వం హెచ్చరించడా ఆహ్వానించదగిన పరిణామమే. దీనికి ప్రతిస్పందనగా తాజాగా పాకిస్తానీ నటుడు ఫవాద్ ఖాన్ నటించిన "అబీర్ గులాల్" సినిమాను భారత దేశంలో నిషేధించడంతో పాటు బిసిసిఐ ఇక ముందు పాక్‌తో ఎలాంటి క్రికెట్ మ్యాచ్‌లో ఆడబోదని ప్రకటించడం తాజా పరిణామంగా తెలుస్తున్నది. వీటితో పాటు తక్షణమే 1960 నాటి సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడానికి తీసుకున్న నిర్ణయంతో పాకిస్తాన్‌లో తాగు సాగు నీటికి కటకట రానున్నది. అదే విధంగా అట్టారీ వద్దఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును మూసివేయడం కూడా జరిగిందని, భారత్‌కు వచ్చిన పాకిస్థానీయులు 01 మే 2025 లోపు తిరిగి తమ దేశం వెళ్లాలని నిర్ణయించారు. సార్క్ వీసా మినహాయింపుల పథకాన్ని నిలిపి వేయడం కూడా జరగడంతో పాక్ జాతీయాలు భారత్‌కు రావడానికి వీలు లేకుండా పోతుంది. ప్రస్తుతం ఎస్వీఈఎస్ వీసా కింద భారత్‌లో ఉన్న పాకిస్థానీయులు 48 గంటల్లో వెళ్లిపోవాలని సూచించింది. న్యూఢిల్లీ పాక్ హైకమీషన్‌లోని సిబ్బందిని వారం రోజుల్లో భారత్ వదిలి వెళ్లిపోవాలని ఆదేశిస్తూనే, ఇప్పటి ఇస్లామాబాద్ భారత హైకమీషన్‌లోని మొత్తం హైకమీషనర్ల సంఖ్యను 55 నుంచి 30కి తగ్గించడం కూడా జరిగింది. భారత ప్రభుత్వం, భారత త్రివిధ దళాలతో ప్రత్యక్షంగా పోరాటం చేయడానికి వణుకుతున్న పాకిస్థానీ ఆర్మీ ఛీఫ్ నేడు ఇలాంటి దొంగ దెబ్బలు తీయడానికి ప్రయత్నాలు చేయడం మాత్రమే ఆ పిచ్చి కుక్కలకు తెలుసు. నేడు పాకిస్థానీలు తమ బొందను తాము తొవ్వుకుంటున్నారని, రానున్న రోజుల్లో భారత్ తీసుకోబోయే చర్యలతో పాకిస్థాన్ ప్రపంచంలోనే ఏకాకిగా మారి తగు మూల్యం చెల్లించుకోనున్నదని స్పష్టం అవుతున్నది. ఈ దుర్ఘటన అనంతరం 144 కోట్ల భారతీయుల రక్తం సలసల మసులుతోంది. పాకిస్థానీ ద్రోహులకు గుణపాఠం సత్వరమే నేర్పాలి. ఉగ్రవాద కుక్కల కాటుకు భారత్ చావు దెబ్బ రుచి చూపాల్సిందే.

**- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** మేడేను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సిపిఐ కార్యాలయం లో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు మిట్టపల్లి పౌలు అధ్యక్షతన జరిగింది. 139 మేడే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 139వ మేడే ఉత్సవాలను కార్మిక వర్గం ఘనంగా నిర్వహించాలని కోరారు. బ్రిటిష్ కాలం నుండి సాధించుకున్న హక్కులను కేంద్రంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం కార్మికులకు హక్కులు లేకుండా కార్మికుల హక్కులను చట్ట సవరణ ద్వారా 44 చట్టాలను 4 కోడ్ లు గా విభజించి కార్మికులకు హక్కులు లేకుండా కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేయడం పూర్తిగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందనీ పేర్కొన్నారు. 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించాలనీ సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి పేర్కొ న్నారు. పరిశ్రమల అమ్మకం వేయాలి, ప్రభుత్వ రంగ పరిశ్రమ లన్నీ ప్రభుత్వాల ఆధీనంలోనే నిర్వహించబడాలి. జమ్ము కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి పౌలు, కలిందర్ అలీ ఖాన్, దాగం మల్లేష్, తోకల సరస్వతి లు పాల్గొన్నారు.


**Protium ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
(సెక్షన్ 13(4) క్రింద మరియు అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ నెం. 54) (SARFAESI చట్టం) ... స్వాధీనతా తేదీ: 23 ఏప్రిల్, 2025
స్వాధీన చేసుకున్న ప్రదేశము: చింతపల్లి, తెలంగాణ
సం/- అధీకృత అధికారి (ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్)



**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV
నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబయి పూణె రోడ్, ఆకుర్డి పూణె -411035.
బ్రాంచ్ చిరునామా : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, ఎవరెస్ట్ కాంప్లెక్స్, హెచ్. నెం.2-4-641641/1642 నుండి 646, ఓల్డ్ బస్ డిపో రోడ్, రామ్‌నగర్, హన్మకొండ, వరంగల్, ముల్కనూర్, తెలంగాణ- 506001.
బ్రాంచ్ చిరునామా : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.13 14 15 13 89 1 1వ అంతస్తు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన కొణ ప్లాజా బ్యాంక్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ - 507002

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం-4 ప్రకారం)

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేదీ / బకాయి మొత్తం / స్వాధీనతా తేదీ |
|---|---|---|---|
| 1. | LAN: U968LS0101230796 ... | మహబూబాబాద్ జిల్లా ... | 10.01.2025 రూ. 20,65,798/- స్వాధీనతా తేది 22.04.2025 |
| 1. 2. 3. | LAN: P546PBL2248335 ... : ఇం.నెం.1-20 & 1-21, స్టేషన్ రోడ్ కారేపల్లి, ఖమ్మం, తెలంగాణ- 507122 మరియు నివాసం : ఫ్లాట్ నెం. 202, 1వ అంతస్తు శ్రీ వెంకటసాయి అపార్ట్‌మెంట్స్ ఇం.నెం.15-13-300/1/202 సర్వే నెం.286/ఏ, 286/ఏఏ బ్యాంక్ కాలనీ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం జిల్లా 507002. నూతలపాటి రవి తండ్రి నూతలపాటి రంగారావు స్వప్న నూతలపాటి తండ్రి గణేష్ కర్రి, క్ర.సం.2 & 3, నివాసం : 1 176/1, పింజరమడుగు, కామేపల్లి, ఖమ్మం, తెలంగాణ -507122 | ... 286/ఏఏ లలో (28.33 చ.గ.ల విస్తీర్ణం ఏరియా బిల్టప్ ఏరియా 1102.50 చ.అ.లు) కామన్ ఏరియాలలో దామాషా వాటాతో పాటు ఇం.నెం. 15-13-300/1/202, శ్రీ వెంకట సాయి అపార్ట్‌మెంట్స్ మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.202 యావత్తు. సరిహద్దులు : తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : 5 ఫీట్ల వెడల్పు కారిడార్, ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం. | 15.01.2025 రూ. 21,96,032/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల తొంభై ఆరు వేల ముప్పై రెండు మాత్రమే) స్వాధీనతా తేది 22.04.2025 |

తేది : 22.04.2025
ప్రదేశము : తెలంగాణ
సం/- అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్.



**కెనరా బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate
ఎన్ఎస్ రోడ్ బ్రాంచ్, డి.నెం. 5-3-1062, వీర్జి టవర్స్, ఉస్మాన్‌గంజ్ ఏరియా, ఓల్డ్ పి.ఎస్. దగ్గర, బేగం బజార్, హైదరాబాద్-500001

**ఇ.-వేలం ఆహ్వానించుట ద్వారా చరాస్తుల అమ్మకపు ప్రకటన**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన చరాస్తి/లను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టగా వాటిని ఎన్ఎస్ రోడ్ బ్రాంచ్, కెనరా బ్యాంక్ వారి అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకొని దిగువ వాటిని వసూలు చేసుకొనుటకు "ఎక్కడ ఎలా వుందో అక్కడ అలా, అక్కడ ఏదైతే ఉందో అదే, ఏదైతే ఎలా వుందో అది అలానే ప్రాతిపదికన" తేది: 14.05.2025న అమ్మబడును.
(1) మెస్సర్స్ శ్రీ నిహార్ ఇండస్ట్రీస్, ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీమతి యార్లగడ్డ యమున వారి నుండి కెనరా బ్యాంక్ యొక్క ఎన్ఎస్ రోడ్ బ్రాంచ్ వారికి రావాల్సిన బకాయి మొత్తం రూ. 69,09,096.39 (23.04.2025 నాటికి ఒప్పంద బకాయిలు). ధరావత్తు సొమ్మును తేది 12.05.2025న సా॥ 05.00॥ గం.లలోగా డిపాజిట్ చేయవలెను. మెషినరీ వివరములు దిగువ విధముగా ఉన్నవి.

**వేలం తేది & సమయం: 14.05.2025న ఉ॥ 11.30గం॥ల నుండి మ॥ 12.30గం॥ల వరకు**
**ధరావత్తును డిపాజిట్‌కు ఆఖరి తేది: 12.05.2025న సా॥ 5.00గం॥లకు లేదా ఆ లోగా**

మెషినరీ వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

| ఐటమ్ వివరణ | పరిమాణము | వసూలు కావలసిన విలువ రూ.లలో |
|---|---|---|
| C1 ROUGH (CASTINGS(KSG) | 1405 | 41229 |
| ANNEALING FURNACE | 1 | 346739 |
| CUTTING MACHINE CIRCLE CUTTING MACHINE CI MODULES | LOT | 853510 |
| OLD MOTOR WITH STARTER | 1 | 17071 |
| POWER PRESS 30 TON | 1 | 186706 |
| SPINNING MACHINES | 2 | 42675 |
| ROLLING MILL PARTS | LOT | 133361 |
| ROLLING MILL PARTS | LOT | 2069241 |
| ALUMINUM MELTING MACHINE | 2 | 320586 |
| | మొత్తం | 4011119 |

**ఆస్తి యొక్క రిజర్వు ధర: రూ. 40,11,119.00/-**
**ధరావత్తు సొమ్ము : రూ. 4,01,112.00/-**

*బ్యాంక్‌కు తెలిసినంతవరకు ఏటువంటి రుణ భారములు లేవు.
తదుపరి వివరముల కొరకు శ్రీ రవీందర్ గుగులోతు, ఎన్ఎస్ రోడ్ బ్రాంచ్, హైదరాబాద్, కెనరా బ్యాంక్, ఫోన్ నం. 9440905000, 9036126456, ఇమెయిల్ ఐడి cb13000@canarabank.com, కు సంప్రదించవచ్చును. (లేదా) మెస్సర్స్ పిఎస్‌బి అలయేన్స్ (Ebkray) మొబైల్ నం. 8291220220, ఇమెయిల్ - support.ebkray@psballiance.com, వెబ్‌సైట్ https://ebkray.in/,

ఇతర నియమనిబంధనలు - ఎ) మెషినరీ నీ అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతితో తేది 13.05.2025న ఉ॥ 11.00 గం.ల నుండి మ॥3.00 గం.లలోగా తనిఖీ చేసుకొవచ్చును. బి) సదరు మెషినరీని రిజర్వు ధరకు తగ్గకుండ అమ్మబడును మరియు పాల్గొను బిడ్డర్లు వేలం ప్రాసెస్ సమయములో వారి ఆఫర్లను పెంచుకొనవచ్చు. సి) రిజర్వు ధరలో 10% ధరావత్తుగా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ఎన్ఎస్ రోడ్ వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీసి డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, ఎన్ఎస్ రోడ్ బ్రాంచ్ వారి ఖాతాకు RTGS/NEFT/ నిధుల బదిలి ద్వారా డిపాజిట్ చేయవచ్చును. మరియు ఖాతా నం. 209272434, IFSC Codd: CNRB0013000/ కు తేది 12.05.2025న సా॥ 5.00 గం.లలోగా డిపాజిట్ చేయవలెను. డి) విజేత బిడ్డరు అమ్మకం ధరలో 25% (అంతకుముందు చెల్లించిన ధరావత్తు తో కలుపుకొని) విజేత బిడ్డరుగా అతను/ఆమేను ప్రకటించిన వెంటనే డిపాజిట్ చేయవలెను మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా అమ్మకము ఖరారు చేసిన తేది నుండి 15 రోజులలోగా బ్యాలెన్స్‌ను చెల్లించవలెను ఒకవేళ అమ్మకం ధరను చెల్లించుటలో విజేత బిడ్డరు విఫలమైనచో ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారి ద్వారా అంతకముందు చెల్లించినవి జప్తుచేసుకోబడును మరియ చరాస్తులను తిరిగి అమ్మబడును. ఇ) సదరు వేలము పైన తెలిపిన రిజర్వు ధర నుండి ప్రారంభమగును. బిడ్డర్లు వారి ఆఫర్లను రూ. 50000/-తో పెంచుకొనవచ్చును. అత్యధిక బిడ్డు ధాఖలు చేసిన బిడ్డరు (రిజర్వు ధరకు మించి) బిడ్డరు పేరున విజేత బిడ్డరుగా ప్రకటించి ఆన్‌లైన్ వేలం ముగించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ఖారారుకు లోబడి విజేత బిడ్డరుగా అమ్మకమును ఖరారు చేయబడును.

తేది: 24.04.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


# రైతాంగ అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం

- గత పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్నారు
- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** రైతాంగ అభివృద్దే కాంగ్రెస్ సర్కార్ ద్వేయం అని పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణారా వు స్పష్టం చేశారు.గురువారంసుల్తానాబాద్ మండల కేంద్రంలోని శాస్త్రినగర్ లో సింగిల్ విండో ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేం ద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఆరుగాలం కష్టపడి, చెమ టోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాము పూర్తి పారదర్శకం గా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎ మ్మెల్యేగా గెలుపొందిన తర్వాతమాటకు కట్టుబడి, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎక్కడ కటిం గ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలోకి ధాన్యం తీసుకు వచ్చి తమ తమ సీరియల్ నంబర్ పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని రైతు పంట తూకం అయిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అ వుతాయని తెలి పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు.గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రై తులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 65 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామ ని చెప్పారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయమార్కె ట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ శ్రేణులు సాయిరి మహేందర్, చిలక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, అమిరిశెట్టి రాజలింగు, తోర్రికొండ ప్రభాకర్, తో పాటు సీఈవో సంతోష్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

# పహల్గాంలో ఉగ్రదాడి అమానుషం

**ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని - ప్రజా వేదికఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు నివాళులు**

**కోదాడ,ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి బడుగుల సైదులు, పంది తిరపయ్య, ముత్తవరపు రామారావు, హరికిషన్, సలీం షరీఫ్, నరసింహారావు, ఉదయగిరి, ఖాజా మియా, జానకిరామ్, బాబు, జిఎల్ఎన్ రెడ్డి, గోదేశీ రామారావు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**పట్టణ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో...** కాశ్మీర్ లోని పహెల్ గామ్ పర్యాటకుల మీద జరిగిన దాడిని ఖండిస్తూ కోదాడ పట్టణ ముస్లిం జేఏసీ స్థానిక వెంకటేశ్వర థియేటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదుట దాడి లో



చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొతుల ర్యాలీ నిర్వహించారు. భారత లౌకిక తత్వాన్ని ఏకత్వాన్ని దెబ్బతీసే ఇటువంటి ఏ కార్యక్రమాలైనా ఏ దాడులైనా అందరము కలిసికట్టుగా ఎదుర్కోవాలని ఉగ్రవాదుల్ ను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఫయాజ్ అలి, మౌలానా హామిద్, ఖాజ, మైనారిటీ నాయకులు నజీర్, వాజిద్, మౌలానా అతహర్, ఇస్మాయిల్, అయ్యుబ్, పట్టణ ముస్లిం పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో సాదా బైనామాకు పరిష్కారం

**ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**మల్యాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామ దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గురువారం మల్యాల మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహ న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున కోర్టు స్టే విధించిందని పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూభారతి చట్టం సెక్షన్ 6 కింద ఆర్డీవోలకు బాధ్యతలు అందించిందన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరు లేరన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం



చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశపెట్టారని అన్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన సన్న ధాన్యం కు నేడు యాసంగి సీజన్లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తాసి ల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు రామ లింగారెడ్డి, తోట్ల చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకై ప్రభుత్వ కళాశాలలో చేరండి

***ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ - గ్రామాలలో విస్తృతంగా ప్రచారం***

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):**



నాణ్యమైన విద్యకై విద్యార్థులు ప్రభుత్వం కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ పిలుపునిచ్చారు. జమ్మి కుంట మండలంలోని వావిలాల, తనుగుల, నాగం పేట, అబాదిజమ్మికుంట, జగ్గయ్యపల్లి, హుజూరాబాద్ మండలంలోని చెల్పూరు, ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు, ఇల్లంతకుంట తదితర గ్రామాలలో (ప్రిన్సిపాల్ అధ్వర్యంలో గురువారం అధ్యాపకులు ఐదు బృందాలుగా ఏర్పడి వచ్చే విద్యా సంవత్సరం-2026 డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం చేపట్టారు. అధ్యాపకులు గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ కళా శాల కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాలలో గోడ పత్రికలను వేశారు. గ్రామాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులతో మాట్లాడారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో అర్హత, అను భవం గల అధ్యాపకులు ఉన్నారన్నారు. అలాగే డిజిటల్ గ్రంధాలయం, అధునాతన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లు ఉన్నాయన్నారు. ఎన్, ఎన్, ఎస్ యూనిట్లు ఉన్నాయని, అలాగే వచ్చే విద్యాసంవత్సరం కళాశాలలో NCC ఎర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే దాతల సహకారంతో కళాశాలలో డే స్కాలర్ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నామని తెలిపారు, మరింత మంది దాతల సహకారంతో వచ్చే విద్యా సంవత్సరం అంతా మధ్యాహ్న భోజనం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మెరుగైనా విద్య కోసం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్ డా. ఓదెలుకుమార్ , డా. గణేష్ , డా. రాజేంద్రం , డా. శ్యామల, డా. మాధవి. కిరణ్ కుమార్, ఉమారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య

**దాడిని ఖండించిన సిపిఎం నాయకులు చెల్పూరి రాము**

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిపిఎం పార్టీ ఇల్లంతకుంట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము ఈ సందర్భంగా మాట్లాడుతూ. జమ్మూకాశ్మీర్ లో అమాయక ప్రజలు పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం హేయమైన చర్య అని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ మేరకు క్షతగాత్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని సిపిఎం పార్టీ ఆకాంక్షించింది. అత్యంత హేయమైన, హింసాత్మకమైన ఈ దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని. బాధిత కుటుంబాలకు 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి న్యాయం చేయాలని అన్నారు. కాశ్మీర్‌లో అంతా బాగుంది..శాంతిభద్రతలను భేషుగ్గా పునరుద్ధరించాం' అంటూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేస్తున్న ప్రచారమంటూ పచ్చి బూటకమని ఈ ఉగ్రవాద దాడి తెలియజేస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమయాన్ని వృధా చేయకుండా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.




**SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 23.04.2025న లాంఛనముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) ఎంగు సక్కు బాయి, భర్త: ఎంగు సోమేశ్వర్ రావు, వయస్సు: 57 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 16-11-23, మనీష్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 103, ప్రభుత్వ స్కూల్ ఎదురుగా, మూసారాంబాగ్, అంబర్‌పేట్, న్యూ మలక్‌పేట్, హైదరాబాద్-500036, బి/ఓ. చిరునామా-1: "సాయి కృష్ణ ఎంటర్‌ప్రైజెస్" యొక్క భాగస్వామి, సర్వే నెం. 150, ఇం.నెం. 9-49, హనుమాన్‌నగర్, బోడుప్పల్, మేడ్చల్-మల్కాజిగిరి-500092, చిరునామా-2: నెం. 8-12-96/ఎస్/245 మరియు 246, శ్రీ రమణ కాలనీ, బైరామల్‌గూడ, ఖర్మాన్‌ఘాట్, సరూర్ నగర్, రంగారెడ్డి-500059, 8143912175. 2) ఎంగు సోమేశ్వర్ రావు, తండ్రి ఎంగు శేషయ్య, వయస్సు: 66 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 16-11-23, మనీష్ అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెం. 103, ప్రభుత్వ స్కూల్ ఎదురుగా, మూసారాంబాగ్, న్యూ మలక్‌పేట్, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్-500016, బి/ఓ: "మెస్సర్స్ శ్రీ సాయి తిరుమల ఎంటర్‌ప్రైజెస్" ... | రూ. 44,81,938/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే) |

BSRBGTF2303290009 ...
ప్రదేశం: యాదాద్రి-భువనగిరి
తేది: 24.04.2025
సం/- అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**HINDUJA HOUSING FINANCE LIMITED**
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధం-IV రూల్ 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ...

AP/HDB/HYDB/A000000695 ... స్వాధీనత తేది: 19-ఏప్రిల్-25. డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 16.11.2024 & రూ. 9,88,237/-
AP/GAJ/GAJL/A000000178 ... స్వాధీనత తేది: 24-ఏప్రిల్-25. డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 16,02,117/-
AP/GAJ/GAJL/A000000034 ... స్వాధీనత తేది: 24-ఏప్రిల్-25. డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 16,74,734/-
AP-KPL-KMPL-A000000037 ... స్వాధీనత తేది: 19-ఏప్రిల్-25. డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 45,95,781/-
AP/HDB/LBNG/A000000509 ... స్వాధీనత తేది: 22-ఏప్రిల్-25. డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 9,46,550/-
AP/HDB/HYDB/A000000849 ... స్వాధీనత తేది: 22-ఏప్రిల్-25. డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 10,31,379/-
7. AP-HDB-SGRD-A000000148. 1. శ్రీ ఖలీల్ పాషా మొహమ్మద్, 2. శ్రీమతి హాజిర ఎండి, ఇం.నెం. 2-56, నర్సాపూర్ గ్రా॥ & మం॥, సంగారెడ్డి, తెలంగాణ-502313. స్వాధీనతా తేది: 24-ఏప్రిల్-25.
డిమాండ్ నోటీసు తేది & మొత్తం: 21.12.2024 & రూ. 14,50,547/-
ఆస్తి షెడ్యూల్: సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నర్సాపూర్, మెదక్ జిల్లా, నర్సాపూర్ మం॥, నర్సాపూర్ టౌన్ మరియు మున్సిపాలిటీ వద్ద 200 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 168 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఎసిసి 100 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల ఇంటి నెం. 2-56 (పిటిఐఎన్ నెం. 1225100241) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు, దక్షిణం: 2 వెడల్పు సేరి మరియు హలిమ బేగం యొక్క గృహము, తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: శ్రీమతి సలీమ సుల్తాన యొక్క గృహము.
ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సం/- అధీకృత అధికారి
ప్రదేశం: తెలంగాణ, తేది: 25.04.2025, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# తగు జాగ్రత్తలతో మలేరియా కట్టడి !

**(25 ఏప్రిల్ "ప్రపంచ మలేరియా దినం" సందర్భంగా)**



**ఆడ అనాఫిలిస్ దోమకాటు వల్ల ప్లాస్మోడియం అనబడే పరాన్న సుక్ష్మ జీవి మానవ రక్తంలోకి చేరి మలేరియా వ్యాధికి కారణం అవుతుంది. చికిత్సను అశ్రద్ధ చేయడం ప్రాణాంతకం కూడా కావచ్చు. ప్రపంచాన్ని వణికించిన ప్రాణాంతక వ్యాధుల్లో మలేరియా కూడా ఒకటి. నేటికీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మలేరియా వ్యాధి పేద బడుగు బలహీన వర్గాలను పట్టి పీడిస్తున్నది, ప్రాణాలను సహితం తీస్తున్నది. అధ్యయన వివరాల ప్రకారం ప్రతి ఏట ప్రపంచవ్యాప్తంగా 229 మిలియన్ల కొత్త మలేరియా కేసులు బయట పడుతున్నాయి. నేడు ఐరాస గుర్తింపు పొందిన మలేరియా రహిత దేశాల జాబితాలో జపాన్, యూఏఈ, శ్రీలంక లాంటి దాదాపు 45 దేశాలు సగర్వంగా కనిపిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో సహితం దాదాపు వందకు పైగా దేశాల 3.3 బిలియన్ల ప్రజలు మలేరియా అంచున కొట్టుమిట్టాడుతుండడం విచారకరం. ఆఫ్రికా దేశాల్లోనే 93 శాతం మలేరియా కేసులు, 94 శాతం మలేరియా మరణాలు నమోదు అవుతున్నట్లు అంచనా.**

ప్రపంచ మలేరియా దినం–2025 ఇతివృత్తం:

ఐరాస నాయకత్వంలో 2007 నుంచి ప్రతి ఏట 25 ఏప్రిల్ రోజున "ప్రపంచ మలేరియా దినం (వరల్డ్ మలేరియా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 వరల్డ్ మలేరియా డే ఇతివృత్తంగా "మలేరియా నిర్మూలన దిశగా రీఇన్వెస్ట్, రీఇమేజింగ్, రీఇగ్నైట్" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి మలేరియా వ్యాధి నిర్ధారణ, మెరుగైన చికిత్స, తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగ నిర్మూలన వంటి ఇతర విషయాల్లో వచ్చిన విప్లవాత్మక సానుకూల మార్పులతో మలేరియా నుంచి ప్రజలను కాపాడడం తేలిక అయ్యింది. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల మలేరియా వ్యాధిగ్రస్థులను కాపాడడంతో పాటు ఒక బిలియన్ ప్రజలకు వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం విజయవంతంగా జరిగింది. ప్రపంచ దేశాలను "జీరో మలేరియా" దేశాలుగా ప్రకటించడానికి కావలసిన కృషి నిరంతరం కొనసాగుతున్నది.

మలేరియా నియంత్రణ జాగ్రత్తలు, వ్యాధి లక్షణాలు:

మలేరియా నిర్మూలన సదుద్దేశంతో ప్రపంచ దేశాలు వడి వడిగా సరైన దిశలో అడుగులు వేయడం, మలేరియాను నియంత్రించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం ప్రణాళికాబద్ధంగా, శాస్త్రీయంగా జరుగుతోంది. మలేరియా కట్టడికి పౌర సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా నడుం బిగిస్తేనే ప్రయోజనం ఉంటుందని గమనించాలి. దోమల నిర్మూలన, పరిసరాల శుభ్రత, వ్యాధి నిర్ధారణ, సరైన చికిత్స, నిధుల కేటాయింపు, సామాన్య ప్రజలకు అవగాహన లాంటి చర్యలతో మలేరియా నియంత్రణ సుసాధ్యం కావడం మన అనుభవంలోకి వస్తున్నది. మలేరియా వ్యాధి లక్షణాల్లో జ్వరం, చలి వణుకు, చెమట, తల నొప్పి, అలసట, కండరాల కీళ్ల నొప్పులు, వాంతులు, రక్తహీనత, దగ్గు, కడుపు నొప్పి లాంటివి ఉన్నాయి. డిజిటల్, ఏఐ–ఎంఎల్ యుగంలో వేగంగా దూసుకుపోతున్న నవ్య మానవుడు దోమకాటు కారణంగా వచ్చే మలేరియా కోరల్లో చిక్కుకోవడం సోచనీయం. దోమకాటు బారినపడకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు సోకినపుడు వెంటనే వైద్య చికిత్స తీసుకోవడం మన కనీస కర్తవ్యం. ఈ విషయంలో పౌరులు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ చర్యలు లాంటివి సమాంతరంగా జరిగితేనే భారతం మలేరియా రహిత దేశాల జాబితాలో చేరుతుందని తెలుసుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# సాహితీ దిగ్గజం తిరునగరి

## తిరునగరి రామానుజయ్య వర్ధంతి

అభినవ మహాకవి, భారతి భాష భూషణ్ దాశరథి కృష్ణమాచార్య పురస్కార గ్రహీత డాక్టర్ తిరునగరి ఈ లోకాన్ని వదిలి నాలుగేళ్ళు అయ్యింది. తిరునగరి రామానుజయ్య (సెప్టెంబరు 24, 1945 – ఏప్రిల్ 25, 2021) తెలంగాణ రాష్ట్రంకు చెందిన సాహితీవేత్త, పద్యకవి. పద్యం, గేయం, వచన ప్రక్రియలలో సాహిత్య కృషి చేశారు. పద్యకవి, వచనకవితా కవి, కవిత్వ విమర్శకుడు తిరునగరి.

తిరునగరి యాదాద్రి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో శ్రీమతి జానకిరామక్క, మనోహర్ దంపతులకు 1945 సెప్టెంబర్ 24న జన్మించారు. కవిత్వమే శ్వాసగా జీవించే కవిత్వోపాసకులు ఆయన. మానవత్వం తన కవిత్వ వస్తువుగా, మానవ వేదనలను కవిత్వీకరించటంలో ఆయన ఘనాపాటి.

టి. అసాధారణ ధారణాశక్తితో ఎందరో రచనలను ఉదాహ రిస్తూ, ఆశువుగా పద్యాలు చెప్తూ తాను చేసే సాహిత్యో పన్యాసాలు చేయడంలో తనకు తానే సాటి. సహజ, సరళ శైలిలో రాయడంలో దిట్ట. కవిత్వ రచన, విమర్శనం, వ్యాఖ్యానాలు ఆయనకు కరతలామలకాలు. మూడు దశాబ్దాలపాటు తెలుగు భాషోపాధ్యాయుడుగా, తెలుగు ఉపన్యాసకులుగా పనిచేసిన తిరునగరి వేలాదిమంది శిష్యులకు వందనేయులు, ఆరాధ్యులు.

తెలుగు, సంస్కృతం, ఆంగ్ల త్రి భాషల్లో పట్టు సాధించి, ప్రాచ్య, పాశ్చాత్య కవిత్వ సిద్ధాంతాలను ఆకళింపు చేసుకుని, గత ఐదు దశాబ్దాల నుంచి నిరంతర సాహిత్య సేవకు అంకితమైన సాహితీవేత్త.

ఆయన సాహిత్య వ్యాసాలు వెయ్యికి దాటే వుంటాయి. గొప్ప గేయ రచయిత కూడా. తిరునగరి వందలాది లలిత, దేశభక్తి, ప్రబోధాత్మక గేయాలు రచించారు. వందలకొద్ది సాహిత్య సదస్సులలో, కవి సమ్మేళనాలలో ప్రధానవక్తగా పాల్గొన్నారు. అనితర సాధ్యమైన ప్రసంగాలు చేసారు.

హైదరాబాదులోని ఆకాశవాణి, దూరదర్శన్ కేంద్రాల నుండి దాదాపు 100 లలిత, దేశభక్తి గీతాలు, కవితలు, ప్రసంగాలు ప్రసారమయ్యాయి. ప్రైవేట్ ఆల్బమ్స్ కు భక్తి గీతాలు, ప్రబోధగీతాలు రాశారు. అయన వరంగల్ వాణి, ఆంధ్రపత్రికకు ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పనిచేశారు. ఆంగ్లం, హిందీ నుండి కవితలు, వ్యాసాలు అనువాదం చేశారు. తిరునగరి జీవితం – సాహిత్యం అన్న అంశాలపై ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగుశాఖలో పరిశోధనలు జరిగాయి. పాతికకు పైగా ప్రభుత్వ, ప్రభుత్వేతర పురస్కారాలు ఆయన అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యిచ్చే దాశరథి పురస్కారం–2020 గ్రహీత ఆయన. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ఆం.ప్ర. ప్రభుత్వ సత్కారం (1975), నల్లగొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యా యుడుగా సత్కారం (1976,1978), యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పండిత సత్కారం (1992), బి.ఎన్.రెడ్డి సాహిత్య పురస్కారం (1994), ఆం.ప్ర. ప్రభుత్వ కళానీరాజన పురస్కారం (1995), ఆం.ప్ర. ప్రభుత్వ విశిష్ట (ఉగాది) పురస్కారం (2001), విశ్వసాహితి' ఉత్తమ పద్యకవి పురస్కారం (2003), భారత్ భాష భూషణ్ (డాక్టరేట్) అఖిల భారత భాషా సాహిత్య సమ్మేళనం భోపాల్, మధ్యప్రదేశ్ (2003), ఆటా (అమెరికా తెలుగు అసోసియేషన్) సత్యారం (2006), ఆం.ప్ర. ప్రభుత్వ అధికార భాషా సంఘం సత్కారం (2006), రాచమళ్ళ లచ్చుమ్మ స్మారక 'మాతృమూర్తి' అవార్డు, నల్గొండ (2008), ప్రతిభా పురస్కారం 2012 – తెలుగు విశ్వవిద్యాలయం, 2014, వేదా చంద్రయ్య తెలంగాణ రాష్ట్ర స్థాయి పురస్కారం (2015), పద్మశ్రీ ఎస్.టి. జ్ఞానానందకవి సాహిత్య పురస్కారం (2016), శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం దాశరథి పురస్కారం (2017), గిడుగు తెలుగు భాషా పురస్కారం (2017), సారిపల్లి కొండలరావు, యువకళా వాహిని సాహిత్య పురస్కారం (2019), ఆరాధన సాహిత్య పురస్కారం (2019), అభినందన సినారె సాహిత్య పురస్కారం (2019), డా. దాశరథి వంశీ జీవిత సాఫల్య సాహితీ పురస్కారం (2019), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దాశరథి సాహితీ పురస్కారం – 2020, ఆగస్టు 15న ప్రగతి భవన్ లో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా, ఇలా ఎన్నో పురస్కారాలు, సన్మానాలు అందుకున్నారు. ఔద్యోగిక సమయంలో యాదాద్రి జిల్లా ఆలేరులో నివాస మేర్పరచు కున్నారు. ప్రస్తుతం చింతల్(హెచ్ ఎం టి)లోని గణేశ్ నగర్ లో విశ్రాంత జీవితాన్ని గడుపుతుండే వారు. 2021 ఏప్రిల్ 25న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# రేడియో ఆవిష్కర్త మార్కొనీ

## గుగ్లి ఎల్మో మార్కొని జయంతి

**గుగ్లి ఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ (1874 ఏప్రిల్ 25 – 1937 జూలై 20) ఇటాలియన్ ఆవిష్కర్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను సుదూర ప్రాంతాలకు రేడియో ప్రసారాలు పంపుటకు, రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధి చేయుటలో పితామహుడుగా గుర్తింపు పొందాడు. అతను రేడియో యొక్క ఆవిష్కర్త. 1909 లో కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్ తో కలసి వైర్?లెస్ టెలిగ్రాఫీ అనే అంశంపై భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తీసుకున్నాడు. 1897 లో బ్రిటన్ లో వైర్?లెస్ టెలిగ్రాఫ్, సిగ్నల్ కంపెనీకి వ్యవస్థాపకునిగా ఉన్నాడు. అతను ఇతర భౌతిక శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆధారంగా చేసుకొని రేడియో అనే కొత్త ఆవిష్కరణ చేసి వ్యాపార రంగంలో ఘనమైన విజయాన్ని సాధించాడు.**



ప్రసారం చేయడం.

రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి.

మార్కోని 1874 ఏప్రిల్ 25 లో ఇటలీ దేశంలోని బొలొగ్నాలో అన్నీ జేమ్?సన్, గుసెప్ మార్కోనీ దంపతులకు జన్మించాడు. విద్యార్థి దశలో మార్కోనీ పరిశోధనల పట్ల మక్కువ చూపించేవాడు. తన తల్లిదండ్రులచే నియమించబడిన ప్రైవేట్ ఉపాధ్యాయుల నుండి ఇంట్లో రసాయనశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలను నేర్చుకున్నాడు.

లివోర్నోలోని ఉన్నత పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ విన్సెంజో రోసా 17 ఏళ్ల మార్కోనీకి భౌతిక దృగ్విషయాల ప్రాథమిక విషయాలను, అలాగే విద్యుత్తుపై కొత్త సిద్ధాంతాలను నేర్పించాడు. 18 యేళ్ళ వయస్సులో అతను తిగిరి బోలోగ్నాకు తిరిగి వచ్చాడు.

1890 ల ప్రారంభంలో, అతను "వైర్‌లెస్ టెలిగ్రాఫీ" అనే ఆలోచనపై పనిచేయడం ప్రారంభించాడు, అంటే ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఉపయోగించిన వైర్లను కనెక్ట్ చేయకుండా టెలిగ్రాఫ్ సందేశాలను ప్రసారం చేయడం.

బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. 1888 లో, విద్యుదయస్కాంత వికిరణాన్ని ఉత్పత్తి చేయగలవచ్చునని, గుర్తించగలమని నిరూపించాడు.

ఒకరోజు అర్థరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది.

మార్కొనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట అవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు.

క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యు దయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే.

వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %బూబా% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది.

1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు.

మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం (%ఎతీశూఎ ఖర్అన్త్ర ర్ఘఅశీఅ%) పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి.

1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది.

బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది.

1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# దేశ విదేశాల్లో రాణించిన టంగుటూరి

**భానుమతి వలెనే టంగుటూరి సూర్యకుమారి కూడా బహుముఖ ప్రజ్ఞావంతురాలు. ఆమె నాట్యకారిణి, నటి, గాయని మాత్రమే కాదు మంచి వక్తగా కూడా గుర్తింపు తెచ్చుకుంది, తెలుగు పాటని, తెలుగు భాషని, భారతీయ నృత్యాలను స్వదేశంలోనే కాకుండా విదేశాల్లోనూ ప్రాచుర్యం పొందడానికి ఆవిడ చేసిన కృషి అపూర్వం. అనన్య సామాన్యం. ప్రాచ్య, పాశ్చాత్య నృత్య, సంగీతాలకు మధ్య సుహృద్భావ సేతువుగా అంతర్జాతీయ కీర్తినందిన మధురగాయని ఆమె.టంగుటూరి సూర్యకుమారి (నవంబర్ 13, 1925 – ఏప్రిల్ 25, 2005) అలనాటి తెలుగు సినిమా నటి, ప్రసిద్ధ గాయకురాలు.**



ఆమె నవంబర్13,1925లో రాజమండ్రిలో జన్మించారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు తమ్ముడు టంగుటూరి శ్రీరాములు కూతురు. మూడో ఏటనుంచే పాటలుపాడేది. 1937లో మద్రాసు చేరుకుని, పన్నెండు, పదమూడేళ్ళ ప్రాయంలోనే సినీరంగ ప్రవేశము చేసి, 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. 1952లో ఆమె తొలి మద్రాసు అందాల సుందరి (మిస్ మద్రాసు)గా ఎంపికైంది. సూర్యకుమారి రూపం, కంఠస్వరం రెండూ బాగా ఉండడంచేత, అప్పటికే పెదనాన్న ప్రకాశం సభల్లో ప్రార్థన గీతాలు పాడుతూండడం చేత సినిమావారి పిలుపు వచ్చింది. సాంప్రదాయ నియమ, నిష్ఠలుగల కుటుంబం కావడం చేత కొంత వ్యతిరేకత ఎదురయ్యింది. సూర్యకుమారి కంఠం, రంగూ, రూపం ఆకర్షణీయంగా ఉన్నా, మామూలు అమ్మాయిల కంటే కొంచెం పొడవుగా ఉండటం చేత, సినిమా రంగంలో సమస్య ఎదురైంది. ఆనాటి సగటు హీరోలు ఆమె కంటే పొట్టిగా ఉండటం కారణం. అదీ కాక ఆమె బ్రాహ్మణ, పేరుపొందిన రాజకీయ కుటుంబం నుంచి రావటమే కాదు, ప్రేమ సన్నివేశాలలో హీరోయిన్ మీద హీరో చెయ్యి వెయ్యడం, ఇత్యాదివి ఒప్పుకొనేవారు కాదు. గొప్ప చాతుర్యం ఉండి కూడా ఆమె సినిమాల్లో సుస్థిరత పొందలేక పోయింది. అయినా సూర్యకుమారి సినిమాల్లోకి వచ్చి తెలుగు, తమిళ, కన్నడ, హిందీ నాలుగు భాషల్లోనూ మొత్తం ఇరవై ఆరు సినిమాల్లో నటించింది. విప్రనారాయణ' ఆమె తొలిచిత్రం. అదృష్టం, జయప్రద దేవత, చంద్రహాసన, దీనబంధు. భక్తపోతన, భాగ్యలక్ష్మి, కృష్ణప్రేమ, గీతాంజలి, అదృష్టదీపుడు, మరదలి పెళ్లి, భక్త రామదాసు తదితర తెలుగు చిత్రాల్లో ఉడన్', 'ఖటోలా' తదితర హిందీ చిత్రాల్లో, 'కటకం', 'సంసారనౌక మొదలైన తమిళ చిత్రాల్లో నటించింది. అలాగే కన్నడ చిత్రం భారతి'లో, ఆంగ్ల చిత్రం 'బాంటే వయిటి లోనూ నటించింది. సూర్యకుమారి, లండన్లో నాట్య ప్రదర్శనలు నిర్వహిస్తూ, కాళికాదేవిగా నాటకాల్లో నటించేది.

లలిత గీతాలు యాభై, దేశభక్తిగీతాలు యాభై మొత్తం నూరు గ్రామఫోను రికార్డులు ఇచ్చింది. అలాగే ఒక యాభై దాకా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల సినిమాల్లో తన గొంతుతో పాడిన పాటల రికార్డులు ఉన్నాయి.

నటన కంటే సూర్యకుమారి పాడిన దేశభక్తి గీతాలు, లలితగీతాలు, అష్టపదులు వంటివాటికి ఎక్కువ ప్రజాదరణ లభించడంచేత ఆమె పాట కచ్చేరీలు తరుచూ చేస్తూండేది. ఆంధ్రలోని చాలా ఊళ్ళలో లలిత సంగీత కచ్చేరీలు చేసింది. పేరు ప్రతిష్టలు, ప్రజాదరణ ఆమెకు తృప్తినివ్వలేదు. ఏదో ప్రత్యేక కృషి చెయ్యాలన్న తపన, మూడు నాలుగేళ్ళపాటు కరతాళ ధ్వనులకు, ప్రశంసలకు దూరంగా ఉండి, చదువుమీద దృష్టి కేంద్రీకరించి, ప్రైవేటుగా కేంబ్రిడ్జి సీనియర్ పరీక్ష వ్రాసి, ప్రథమశ్రేణిలో పాసైంది.

పలు భాషా చిత్రాలలో నటించిన సూర్యకుమారి మంచి గాయకురాలు కూడా. స్వాతంత్ర్యోద్యమ సమయములో మా తెలుగు తల్లికి మల్లెపూదండ, దేశమును ప్రేమించుమన్నా మొదలైన అనేక దేశభక్తి గీతాలు పాడింది. ప్రకాశం పంతులు ఆమె కళాభిరుచిని బాగా ప్రోత్సహించి, శాస్త్రీయ సంగీతం నేర్పించాడు. ఆయన ఏ సభకు వెళ్ళినా ఆమెను తీసుకెళ్ళి జాతీయ గీతాలు పాడించేవాడు. 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రావతరణ సభలో నెహ్రూ, రాజాజీ, ప్రకాశం ప్రభృతుల సమక్షంలో , వందే మాతరం, మా తెలుగు తల్లికి మల్లె పూదండ పాటలు ఆలపించి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. వీటితో పాటు 'స్వప్నజగతిలో ఛాయావీణ' మొదలైన లలిత గీతాలు, అడవి బాపిరాజు 'ప్రభువుగారికీ దణ్ణం పెట్టు', 'రావోయి చిన్నవాడా' మొదలైన జానపద గీతాలు కూడా పాడుతుండేది. హెచ్.ఎం.వి. తదితర గ్రామఫోన్ కంపెనీలు ఈమె పాటలను రికార్డు చేశాయి. ఆమె పాడిన పాటలు గ్రాంఫోన్ రికార్డులుగా వెలువడి విరివిగా అమ్ముడు పోయేవి. ప్రత్యేకంగా రాయించుకున్న పాటలు ఆమెతో పాడించి మరీ గ్రామఫోన్ రికార్డులుగా తీసుకురావడానికి అప్పటి గ్రాంఫోన్ కంపెనీ హెచ్.ఎం.వి. విశేష ఆసక్తి ప్రదర్శించేది, అలా ఆమె పాడిన పాటల్లో జాతీయ గీతాలు, భావగీతాలు, అష్టపదులు ఇలా చాలా రకాలు ఉన్నాయి. శంకరంబాడి సుందరాచారి రచించిన 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ..' పాటని ఆమె పెదతండ్రి టంగుటూరి ప్రకాశం పంతులుతో వివిధ రాజకీయ సభల్లో పాడి ప్రాచుర్యం తెచ్చింది. ఆ సభల్లో వక్తగానూ ఆమెకు పేరుండేది. వెండి కంచాలలో వేడి బువ్వుందోయ్, పసిడి కంచాలలో పాల బువ్వుందోయ్, తిందాము రావోయ్ జాబిలి, ఆడుకుందాము రావోయ్ జాబిలీ' అంటూ నటిస్తూ పాడిన 'దేవత' చిత్రంలోని పాట, నారదుడుగా 'శ్రీకృష్ణ ప్రేమ'లో నటిస్తూ 'రేపే వస్తాడంట గోపాలుడు మాపే వస్తాడంట గోపాలుడు...' ఇలా చాలా పాటలు ప్రజాదరణ పొందాయి. 1958లో భారత చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధుల బృందంలో ఒక



ప్రతినిధిగా అమెరికాను సందర్శించి, తన ఉపన్యాసాలతో ఆకట్టుకుంది. అలా వారితో ఏర్పడిన సంబంధాలు 1959లో కొలంబియా యూనివర్సిటీ ట్యూటర్ గా వెళ్లి, పాశ్చాత్య సంగీతం, పాశ్చాత్య నృత్యాల్లో శిక్షణ పొంది వచ్చింది.

సూర్యకుమారి ఆరోజుల్లోనే హాలీవుడ్ కి వెళ్లి ప్రముఖ దర్శకుడు ఆల్ ఫ్రెడ్ హిచ్ కాక్ వద్ద పని చేసింది. ఇంగ్లండ్లో సిరపడి ప్రముఖ పెయింటర్ హెరాల్డ్ ఎల్విన్ ను వివాహం చేసుకుని ఇండియా పెర్ఫార్మింగ్ ఆర్ట్స్' అనే సంగీత నాట్య పాఠశాలను నిర్వహించింది. ఇందులో భారతీయ పాశ్చాత్య కళలను, కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, పరస్పర సదవగాహన పెంపొందించం ముఖ్య ఆశయం. 1968లో ఆమె కృషిని బ్రిటిషు రాణి గుర్తించింది. 1969లో గాంధీజీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తూ సెయింట్ పాల్ కెథెడ్రల్ లో గానం చేసిన ప్రథమ భారతీయ వనిత ఆమె. నార్వే, స్వీడన్, హాలెండ్, స్పెయిన్, కెనడా, అమెరికా మొదలైన పలు దేశాలలో భారతీయ సంగీత శిక్షణాలయాలు నెలకొల్పి, వందలాది కళాకారులను తయారు చేసింది. అమెరికాలో బ్రాడ్వే థియేటరులో విశ్వకవి రవీంద్రుని 'కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో రాణి పాత్ర ధరించి, బ్రాడ్వే అవార్డు పొందిన మొదటి భారతీయ నటి. ఆ నాటకాన్ని న్యూయార్కులో ఎనిమిది నెలలపాటు ప్రదర్శించి, అటు తరువాత ఆఫ్రికాలో నాలుగు నెలలు పర్యటించింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రాసి 'ది కింగ్ ఆఫ్ ది డార్క్ ఛాంబర్' నాటకంలో నటించింది. ఆ నాటకానికి దేశ విదేశాలలో విశేష ఆదరణ లభించడమే కాకుండా విదేశీయుల అభిమానాన్ని కూడా చూర గొ నే అవకాశం కలిగింది. కొలంబియా యూనివర్సిటీలో, లండను యూనివర్సిటీ విద్యాసంస్థలలో, బ్లాక్ థియేటరులోను భారతీయ నృత్యకళ సంగీతంపై వర్క్ షాపులు నిర్వహించింది.

1975లో హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభ ఆమె సేవలను గుర్తించి సత్కరించింది. 1979లో రాజ్యలక్ష్మి అవార్డుతో ఆమెను గౌరవించింది. ఆమె ఏప్రిల్ 25, 2005 న లండనులో మరణించింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యం

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25 న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాణాంతక వ్యాధి మలేరియా అనే పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ఉద్దేశం. 5వేల సంవత్సరాల క్రితం నుండే మలేరియా మానవజాతిని పట్టి పీడిస్తున్నదని తేలింది. క్రీస్తు పూర్వం 2700 మొదలుకుని చైనాలో చాలాసార్లు మలేరియా లాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్ధం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అల్జీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్త కణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మొట్ట మొదటిసారిగా ప్రపంచానికి చాటి చెప్పాడు. దీని వలన, తరువాత కనుక్కున్న ఇంకొన్ని విశేషాల వలన ఆయనకు 1907లో నోబెల్ బహుమతి లభించింది.

మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు.

మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణజీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. వ్యాధి ఉన్నవారిలో సర్వ సామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరి నీరు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్ సి సమృద్ధిగా కలిగిన బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్లయిన నారింజ, బత్తాయి, ద్రాక్ష, అనాసపనస, నిమ్మ మొదలైన ఆహార పదార్థాలతో పాటు బి-కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# మాది ఉద్యమ పార్టీ తెలంగాణ ప్రజల సేవే మా లక్ష్యం

- బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- రజతోత్సవ సభను విమర్శిస్తే ఊరుకోం ఖబర్దార్



**ఎల్కతుర్తి: ఏప్రిల్ 24(నినాదం న్యూస్)** మాది ఉద్యమ పార్టీ, అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కెల్లపల్లి రవీందర్రావు హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్, గురుకులాల సంస్థ మాజీ కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన పార్టీ మా బిఆర్ఎస్ పార్టీ 2001లో పుట్టినప్పటినుండి, ప్రతి సంవత్సరం ఈ పండుగను జరుపుకుంటాం. 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద రజతోత్సవ సభను జరుపుకోబోతున్నాం. 2001 లో కేసీఆర్ పిడికిలి బిగించి పార్టీని స్థాపించారు 14 సంవత్సరాలు ఉద్యమం చేశారు. ఎన్నో ఇబ్బందులకు గురి చేసిన కేసీఆర్ తెలంగాణ కోసం ఎన్నోసార్లు రాజీనామా చేశారు. మళ్లీ ప్రజల సహకారంతో తెలంగాణ కోసం మళ్లీ గెలిచాము. ప్రజల మనసు గెలిచాము తెలంగాణ ప్రజల కోరిక దేశవ్యాప్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆడబిడ్డలకు 2500.లు స్కూటీలు ఇస్తామన్నారు, రైతులకు కాళేశ్వరం నీటితో కేసీఆర్ పంటలు పచ్చగా పండేందుకు కృషి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సరైన ప్రణాళిక లేక పంటలు ఎండబెట్టారు. కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు అందించి ఆదుకున్నారు. 16 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ చేతగాని పార్టీ అని తేలిపోయిందని అన్నారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది మీ 420 హామీలను చూసి ప్రజలు అధికారం ఇచ్చినందుకు ప్రజాసేవ చేయండి, మీరిచ్చిన హామీలు నెరవేర్చండి కానీ, మా రజతోత్సవ పండుగను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం ఖబర్దార్ అని హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ గా మారిన తెలంగాణను రెండు పర్యాయాలు మా ప్రభుత్వంతో అభివృద్ధి చేశాం అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ కోసం కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఎందరో అమరులయ్యారు 25 సంవత్సరాల సభ రజతోత్సవ సభను ఈనెల 27న జరుపుకుంటున్నాం. కెసిఆర్ రాష్ట్ర రాజకీయాలను కాదు దేశ రాజకీయాలను ప్రభావితం చేయగలరు. సభ కోసం వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ కు బందోబస్తు గురించి వివరించడం జరిగింది. పోలీస్ బందోబస్తు తోపాటు టిఆర్ఎస్ వాలంటీర్లు రెండు వేల మందిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల సదుపాయాలు, పార్కింగ్ సదుపాయం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగెడ మహేందర్, యేల్పూరి స్వామి, తంగెడ నగేష్, తంగెడ శాలిని, శ్రీపతి రమాదేవి, మేకల స్వప్న, కదారి రాజు, గోల్డే మహేందర్, గుండేటి సతీష్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గోపీశాల విజయ్ గౌడ్, జూపాక జడ్సన్, చెవుల తిరుపతి, సాతూరి శంకర్, మదార్, గోడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య, మదన్ మోహన్ రావు, సాతూరి చంద్రమౌళి, వేముల సమ్మయ్య, చెవుల కొమురయ్య, వేముల శ్రీనివాస్, కోరే రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.


Bank of India
Relationship beyond banking

ఖైరతాబాద్ బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-2332 3923, 2332 3924 క్రెడిట్ డిపార్ట్‌మెంట్, 2330 0449, టెలి ఫ్యాక్స్: 2332 1594

స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 31.12.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ బోడుపల్లి లక్ష్మణచారి,** తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద (ఇంతకుముందు మీర్‌పేట్ గ్రామ పంచాయతీ), బాలాపూర్ రెవెన్యూ మం॥ (ఇంతకుముందు సరూర్‌నగర్ మం॥), మీర్‌పేట్ గ్రామంలోని (మధురానగర్) ఆర్.ఎన్. రెడ్డి నగర్ పక్కన, ఆర్.సి.సి. రోడ్డు, సర్వే నెం. 21 భాగములో 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 7 భాగములో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 547 చ॥అ॥లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 547 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు ప్లింత్ ఏరియా 547 చ॥అ॥లు, ఆర్.సి.సి. రోడ్డుతో పాటు మొత్తం ప్లింత్ ఏరియా 1641 చ॥అ॥లతో నిర్మాణంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులతో నిర్మాణములో ఉన్న ఇం.నెం. 16-107 (పాత ఇం.నెం. 16-101) కి చెందిన వారు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం గృహ రుణము (86097511000479) క్రింద **రూ. 13,75,133.09 ప్లస్ 30.12.2024 నుండి @9.10%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటిని కలుపుకొని మరియు ఆస్తి రుణము (86096261000179) క్రింద రూ.24,95,483.04 **ప్లస్ 30.12.2024 నుండి @9.65%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటిని కలుపుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

**శ్రీ బోడుపల్లి లక్ష్మణచారి** రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 22 ఏప్రిల్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. శ్రీ బోడుపల్లి లక్ష్మణచారిని మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము గృహ రుణము (86097511000479) క్రింద **రూ. 13,75,133.09 ప్లస్ 30.12.2024 నుండి @9.10%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటిని కలుపుకొని మరియు ఆస్తి రుణము (86096261000179) క్రింద రూ. 24,95,483.04 **ప్లస్ 30.12.2024 నుండి @9.65%** రేటు చొప్పున వడ్డీ + 2.00% అపరాధ వడ్డీ నెలవారి వాయిదాలపై ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తుల వివరణ:**

రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద (ఇంతకుముందు మీర్‌పేట్ గ్రామ పంచాయతీ), బాలాపూర్ రెవెన్యూ మం॥ (ఇంతకుముందు సరూర్‌నగర్ మం॥), మీర్‌పేట్ గ్రామంలోని (మధురానగర్) ఆర్.ఎన్. రెడ్డి నగర్ పక్కన, సర్వే నెం. 21 భాగములో 100 చ॥గ॥లు లేదా 83.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 7 భాగములో గల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 547 చ॥అ॥లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 547 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు ప్లింత్ ఏరియా 547 చ॥అ॥లు, ఆర్.సి.సి. రోడ్డుతో పాటు మొత్తం ప్లింత్ ఏరియా 1641 చ॥అ॥లతో నిర్మాణంలో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులతో నిర్మాణములో ఉన్న ఇం.నెం. 16-107 (పాత ఇం.నెం. 16-101) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 6, దక్షిణం: ప్లాట్ నెం. 7 భాగము, తూర్పు: ప్లాట్ నెం. 19, పడమర: 30' వెడల్పు రోడ్డు.

తేది: 22.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్


## చిల్లేపల్లి హెల్త్ సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**నేరేడుచర్ల ఏప్రిల్24(నినాదం న్యూస్) :** మండలంలోని చిల్లేపల్లి హెల్త్ సబ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుస్సు(ఐఎంఐ)స్పెషల్ టీకాల కార్యక్రమంలో 0–5 సం.ల పిల్లలకు గతంలో టీకాలు వేయించు కొనివారికి,ఐఎంఐ కార్యక్రమంలో కొన్ని టీకాలు తీసుకొని ఆపిన వారికి,సంచార జాతుల వారికి,ఐఎంఐ కార్యక్రమము ద్వారా టీకాలు అందించా లన్నారు.0–5 సం.ల పిల్లల అందరికీ టీకాలు ఇప్పించి వ్యాధుల నుండి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ సల్వాది శ్రీనివాస్,ఏఎన్ఎం ఎం.మమత,ఆశా వర్కర్ స్వర్ణలత, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు కొవ్వొత్తులతో నివాళి




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీరాంపూర్ ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సదానందం పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఆర్కేబి6 ఏరియాలో ర్యాలీ నిర్వహించి మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నగేష్, ప్రధాన కార్యదర్శి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం తో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నూతన రెవెన్యూ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్సీ తోపాటు జిల్లా కలెక్టర్ వెంకటేష్ తోత్రే, జాయింట్ కలెక్టర్ డేవిడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడారు. నూతన చట్టంతో ధరణి లో అన్యాయంగా నష్ట పోయిన రైతుకు న్యాయం జరుగుతుందన్నారు.ప్రజల నుంచి అభిప్రాయాలను క్రోడీకరించి భూసమస్యల శాశ్వత పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రెవెన్యూ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చారని, భూమి హక్కులు రైతులకే ఉండాలని స్పష్టం చేశారన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి రైతు కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. ధరణి సమస్యలు భూ భారతితో తొలగిపోతాయన్నారు. 2017 డిసెంబరులో భూ రికార్డుల ప్రక్షాళన చేసిన ధరణి రైతులకు శాపంగా మారి, రెవెన్యూ వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# కత్తిగూడెంలో పెసా గ్రామ సభ



**మంగపేట, ఏప్రిల్ 24 ( నినాదం న్యూస్ ) :** మండలంలోని కత్తిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఇసుక రీచ్ నిర్వహణ గ్రామంలోని శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక మరియు మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యాక్స్ లిమిటెడ్ కు దక్కింది. కత్తిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం కత్తిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కత్తిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి చదలవాడ కృష్ణాజీ ఆధ్వర్యంలో గురువారం పెసా గ్రామ సభ నిర్వహించారు. ఈ పెసా గ్రామ సభకు మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్, కత్తిగూడెం గ్రామ ప్రత్యేక అధికారి భిక్షపతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కత్తిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక మరియు మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యాక్స్ లిమిటెడ్, శ్రీ సమ్మక్క సారలమ్మ ట్రైబల్ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అనే రెండు సొసైటీలు ఉన్నాయి. అయితే అందులో శ్రీ సమ్మక్క సారలమ్మ ట్రైబల్ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సొసైటీకి సంబంధించి ఆడిట్ కాకపోవడంతో కేవలం శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక మరియు మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యాక్స్ లిమిటెడ్ మాత్రమే రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీగా గుర్తించి ఉన్నతాధికారులు ఉత్తర్వులు పంపినట్లు అధికారులు తెలిపారు. కత్తిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మొత్తం 12 మంది గిరిజన ఓటర్లు ఉన్నారు. గ్రామసభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు (4 ) మంది హాజరు కావాలి. గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభకు మొత్తం12 మంది ( వంద శాతం ). నిబంధనల ప్రకారం కోరం ఉండడంతో అధికారులు గ్రామ సభను నిర్వహించారు. సొసైటీని గుర్తించడం కోసం చేతులు ఎత్తి అభిప్రాయం తెలిపే పద్ధతిలో అధికారులు ఓటింగ్ నిర్వహించారు. శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక మరియు మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యాక్స్ లిమిటెడ్ సొసైటీకి అనుకూలంగా 12 మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. దీంతో సభ్యుల ఏకగ్రీవ అభిప్రాయం మేరకు శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక మరియు మొరం క్వారీ లేబర్ కాంట్రాక్ట్ మ్యాక్స్ లిమిటెడ్ సొసైటీకి ఇసుక రీచ్ నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్ మాట్లాడుతూ ఇసుక క్వారీల ద్వారా గిరిజనులు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగపేట ఎంపీడీఓ భద్రు నాయక్, కత్తిగూడెం గ్రామ ప్రత్యేక అధికారి భిక్షపతి, కత్తిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి చదలవాడ కృష్ణాజీ, కారోబార్ వల్లి శ్రీను, పెసా సభ్యులు పాల్గొన్నారు.


केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

బొల్లారం బ్రాంచ్ (DPCD 13025), నెం.299, చింతల్ బజార్, బొల్లారం, హైదరాబాద్- 500010 ఇ-మెయిల్ : cb13025@canarabank.com ఫోన్ నెం.040-27862538, 9440905021

అమ్మకపు ప్రకటన

కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ తెలంగాణ- 500010 వారిచే వేలము వేయబడే దిగువ తెలిపిన వాహనాల యొక్క కొనుగోలు కొరకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుతున్నవి.

**1) పి. శిరీషా భర్త పి. అనిల్ రెడ్డి,** ఇం.నెం.1-21-94, మొదటి అంతస్తు, రోడ్ నెం.2, బ్యాంక్ కాలనీ, అల్వాల్, హైదరాబాద్- 500010. **2) పురుమండ్ల అనిల్ రెడ్డి తండ్రి పి. రాజిరెడ్డి,** ఇం.నెం.1-21-94, మొదటి అంతస్తు, రోడ్ నెం.2, బ్యాంక్ కాలనీ, అల్వాల్, హైదరాబాద్- 500010.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన వాహనాలను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టగా వాటిని **కెనరా బ్యాంక్ యొక్క బొల్లారం బ్రాంచ్ వారు స్వాధీనము చేసుకొని 1) పి. శిరీషా భర్త పి. అనిల్ రెడ్డి,** ఇం.నెం.1-21-94, మొదటి అంతస్తు, రోడ్ నెం.2, బ్యాంక్ కాలనీ, అల్వాల్, హైదరాబాద్- 500010. **2) పురుమండ్ల అనిల్ రెడ్డి తండ్రి పి. రాజిరెడ్డి,** ఇం.నెం.1-21-94, మొదటి అంతస్తు, రోడ్ నెం.2, బ్యాంక్ కాలనీ, అల్వాల్, హైదరాబాద్- 500010. వారి నుండి కెనరా బ్యాంక్, హైదరాబాద్, బొల్లారం బ్రాంచ్‌కు బకాయి ఉన్న 21.04.2025 నాటికి **రూ.8,30,736.75 (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు డెబ్బై ఐదు మాత్రమే)** దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన వాహనాలను ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే ప్రాతిపదికన **తేది: 27.05.2025**న విక్రయిస్తారని తెలియజేయడమైనది. రిజర్వు ధర : **రూ.45,000/- (రూపాయలు నలభై ఐదు వేలు మాత్రమే),** బయానా : **రూ.4500/- (రూపాయలు నాలుగు వేల ఐదు వందలు మాత్రమే)**

| క్ర.సం. | వివరాలు | పరిమాణం | రిజర్వు ధర | బయానా ధర |
|---|---|---|---|---|
| 1 | Chevrolet Enjoy LT TCDI BS IV (8S) MAKE: 05/2016<br>Date of Registration: 07.12.2016<br>Registration. No: TS10 Ek1020<br>Chassis No. MA6HBEEAGFH006663<br>Engine No: 10FY6Z161210330 Type of body : Hatchback | 1 | రూ. 45,000/- | రూ. 4,500/- |

బయానాను 26.05.2025న లేదా ఆలోగా సా.4.00 గం.లకు డిపాజిట్ చేయవలెను

* బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు లేవు.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు: కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ : **(www.canarabank.com)** లో ఏర్పాటు చేసిన ఇ-వేలం లింక్‌ను రిఫర్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్ వారిని మొబైల్ నెం.**9440905021** సంప్రదించవచ్చును.

ఇతర నియమ నిబంధనలు: ఎ) వాహనము/ మెషినరీని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో తేది: **26.05.2025**న ఉ॥ **11.00**గం॥ నుండి సా॥ **4.00**గం॥ల వరకు ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చు. బి) రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు ఆస్తి విక్రయించబడును మరియు పాల్గొనే బిడ్డర్లు వేలము ప్రక్రియ సమయమున వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచుకోవచ్చును. సి) రిజర్వు ధరలో **10%** బయానా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను. లేదా కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ ఖాతా నెం.**209272434, IFSC Code CNRB0013025,** ఖాతా జమకు **RTGS/NEFT** /ఫండ్ బదిలీ ద్వారా తేది : **26.5.2025**న సా॥**4.00** గం॥లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. డి) బయానా చెల్లింపు తరువాత కాగోరు బిడ్డర్లు దిగువ డాక్యుమెంట్లు/ వివరాల కాపీని కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, హైదరాబాద్ కు స్వయంగా లేదా ఇ-మెయిల్ ద్వారా 26.05.2025న సా.4.00 గం.లకు లేదా ఆలోగా దాఖలు చేయాలి. i) బయానా మొత్తము నిమిత్తము డిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డర్ ద్వారా దాఖలు చేయవలెను. RTGS/NEFT ద్వారా చెల్లించినచో UTR నంబర్‌తో దాన్ని ఎక్నాలెడ్జ్‌మెంట్ రశీదు, ii) పాన్‌కార్డ్, ఐడి ప్రూఫ్ మరియు అడ్రస్ ప్రూఫ్ ఫోటో కాపీలు దాఖలు చేయవలెను. అయినప్పటికి బిడ్ మొత్తమునందు బ్యాలెన్స్ మొత్తము చెల్లించు సమయమున బ్యాంక్‌కు విజయవంతమైన బిడ్డరు ఈ డాక్యుమెంట్లు ఒరిజినల్ సమర్పించవలెను. iii) బిడ్డర్ల పేరు, సంప్రదించు నం., చిరునామా, ఇ-మెయిల్ ఐడి. iv) బయానా ఆన్‌లైన్ రిఫండ్ కొరకు బిడ్డర్లు యొక్క బ్యాంక్ ఖాతా వివరములు. ఇ) విజేతకానీ బిడ్డర్లకు ధరావత్తు తిరిగి చెల్లించబడును. అట్టి ధరావత్తుపై ఎటువంటి వడ్డీ చెల్లించరు. ఎఫ్) పైన తెలియజేయబడిన ప్రకారము వేలము రిజర్వు ధర నుండి ప్రారంభించబడును. **బిడ్డర్లు వారి ఆఫర్లను రూ.5,000/- గుణాంకములలో మెరుగుపరచుకొనవచ్చును.** ఆన్‌లైన్ వేలం ముగింపుపై అత్యధిక బిడ్డు (రిజర్వుధరపై) దాఖలు చేసిన బిడ్డరు, వేలంలో విజయవంతమైన బిడ్డరుగా ప్రకటించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ నిర్ధారణకు లోబడి విజయవంతమైన బిడ్డరు పేర అమ్మకము ఖరారు చేయబడును. జి) విజయవంతమైన బిడ్డరుగా అతడు/ ఆమెను ప్రకటించిన వెంటనే మిగిలిన మొత్తము చెల్లించాలి మరియు మిగిలినది సెక్యూర్డ్ క్రెడిటార్ అమ్మకము నిర్ధారించిన తేది నుండి 24 గం.లలోగా చెల్లించాలి. అమ్మకపు ధర చెల్లించుటలో విజయవంతమైన బిడ్డరు విఫలమైనచో అతనిచే డిపాజిట్ చేయబడిన మొత్తమును ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారి ద్వారా జప్తు చేసుకొనబడును మరియు సదరు ఆస్తి మరల అమ్మకమునకు పెట్టబడును. హెచ్) రూ. **50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు)** కంటే పైబడిన అమ్మకం రాబడుల కొరకు గెలుపొందిన బిడ్డరు అమ్మకం రాబడులపై 1% రేటు వంతున టిడిఎస్ తగ్గించవలెను మరియు బ్యాంక్‌కు టిడిఎస్ సర్టిఫికెట్ అసలు రశీదును దాఖలు చేయవలెను. ఐ) కన్వేయన్స్ కొరకు స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి, రిజిస్ట్రేషన్ చార్జీలు మొదలగునవి అన్ని వర్తించు చార్జీలు విజయవంతమైన బిడ్డరే భరించవలెను. గెలుపొందిన బిడ్డరు చట్టబద్ధ/చట్టయేతర బకాయిలు, పన్నులు, రేట్లు వగైరా ఏవైనా ఉంటే వాటిని కూడా భరించవలెను. జె) ఎటువంటి ముందస్తు కారణములు తెలుపకనే ఇ-వేలము యొక్క నిబంధనలు మరియు షరతులు వాయిదా వేయుటకు/ రద్దుచేయుటకు లేదా మార్చుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. కె) వేలము సమయంలో బ్రాంచ్ మరియు ప్రదేశం వద్ద హాజరయ్యే బిడ్డర్లు మాత్రమే బిడ్డింగ్ కొరకు పరిశీలించబడుతారు. మిగిలిన బిడ్డర్ల బిడ్లు వేలము కొరకు పరిశీలించబడవు. ఎందుకు అనగా వేలము ఆఫ్ లైన్ వేలము కాబట్టి మరియు బయానా మొత్తం బిడ్డరు ద్వారా ఇచ్చిన వివరాల ప్రకారం తిరిగి ఇవ్వబడును. తదుపరి వివరముల కొరకు సంప్రదించండి : బి. రాజేష్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్, కెనరా బ్యాంక్, బొల్లారం బ్రాంచ్, మొబైల్ నెం.9440905021, ఇ-మెయిల్ ఐడి : **cb13025@canarabank.com.**

తేది:22.04.2025, ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## వాటర్ ఫ్రిడ్జిని ప్రారంభించిన తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు దారుల సౌకర్యార్థం వాటర్ ఫ్రిడ్జ్ ను ప్రారంభించిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ నల్ల బెల్లం వ్యాపారం చేసే వ్యక్తులకు కౌన్సెలింగ్,మరల అక్రమ వ్యాపారాల జోలికి వెళ్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. పిడిఎస్,ఇసుక, గుట్కా,గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఇలాంటి అక్రమ వ్యాపారాలను సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. అక్రమ వ్యాపారాలతో పాటు గంజాయి రవాణా, వినియోగం, సమాజానికి హాని కలిగించేవన్నారు. ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేయాలని తెలిపారు. అక్రమ రవాణాకు పోలీసులు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. విధి నిర్వహణలో పోలీసులు అధికార దుర్వోగానికి పాల్పడిన సత్వర న్యాయం అందని సందర్భంలో సామాన్యుడికి ఉచితంగా న్యాయం అందించేందుకు జిల్లా పోలీస్ ఫిర్యాదుల ప్రాధికార సంస్థ డి పి సి ఏ నో ఏర్పాటు చేశారు. పోలీసులు నిందితులను స్టేషన్ కి తీసుకొచ్చి కొట్టిన దాడి చేసిన ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రాజ్ కుమార్ ,ఎస్సైలు బోలగాని సతీష్ ,సంతోష్,కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోళ్లు సజావుగా జరగాలి




**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే చెల్లింపులు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 184 కొనుగోలు కేంద్రాలకు గాను 179 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 22 వేల 624 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు.


MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | బూసురోతు అరుణ్‌కుమార్, బూసురోతు వరలక్ష్మీ & బూసురోతు పైడి రాజు/ NHL01160013252/ కోరుకొండ రోడ్, రాజమండ్రి | ఆంధ్రప్రదేశ్, పిన్: 534341, పశ్చిమ గోదావరి, పి.ఓ. గుటల Edso, పోలవరం, గాంధీ బొమ్మ సెంటర్, ఏలూరు జిల్లా, పోలవరం మండలం, కొత్త పట్టిసీమ గ్రామం, గుటల శివారు, గుటల పంచాయతీ వద్ద బ్లాక్ నెం. 3, డోర్ నెం. 3-11 దగ్గర, ఆర్. సర్వే నెం. 550లో గల యావదాస్తి. | 18.03.2024 & రూ. 5,07,129/- | 19-04-2025 |

తేది: 25 ఏప్రిల్- 2025 / ప్రదేశము: కోరుకొండ రోడ్ రాజమండ్రి సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ఎస్టీ వర్గీకరణ కోసం తుడుందెబ్బ ఆవిర్భావం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఆదివాసి తెగల్లో షెడ్యూల్ తెగల ఏబీసీడీ వర్గీకరణ కోరుతూ 1996లో ఆదివాసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అమరులు దబ్బకట్ల నరసింహారావు ఆశయ సాధనలో షెడ్యూల్ తెగలల్లో ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఆదివాసి తుడుం దెబ్బ ఆవిర్భవించిందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసీ అన్నారు. ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో ఆదివాసి తుడుం దెబ్బ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 2024 ఆగస్టు ఒకటిన సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీల్లో ఉప కులాలను అన్ని రంగాల్లో అభివృద్ధి కొరకు ఆయా రాష్ట్రాలు వర్గీకరించాలని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణకు తుడుం దెబ్బ కోరినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్టీలలో చిన్న తెగల అభివృద్ధికి ఎస్సీ వర్గీకరణ కమిషన్ నియమించాలని, ఈనెల 25న ఐటీడీఏ కేంద్రంగా ఆదివాసి జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి ఈ రాష్ట్రంలోని ఆదివాసి ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న నెమలి నర్సయ్య మాదిగ, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, నాయకపోడ్ దెబ్బ ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంఛార్జ్ గాలి సమ్మయ్య పాల్గొన్నారు.

### ముక్త్యాల బ్రాంచ్ పైప్ లైన్

## బాధిత రైతులతో కలెక్టర్ సమావేశం



**హుజూర్ నగర్ ( చింతలపాలెం) ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పైప్ లైన్ వల్ల నష్టపోతున్న చింతలపాలెం బాధిత రైతులతో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ బాధిత రైతులు తమ సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కారం లో భాగంగా బాధిత రైతులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు పైప్ లైన్ వల్ల తమ పంట భూములు ముక్కలుగా విడిపోయాయని, గతంలో శివగంగా లిఫ్ట్ పైప్ లైన్ వల్ల వచ్చిన నష్టాన్ని మళ్లీ ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పైప్ లైన్ పోయే భూములతో పాటు మిగిలిన ముక్కల భూములను కూడా ప్రభుత్వం సేకరించాలని, ప్రస్తుతం అందిస్తున్న భూ నష్టపరిహారం సరిపోని కారణంగా దాన్ని పెంచాలని కోరారు. స్పందించిన కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారాన్ని సమీక్షించి పెంపు అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. త్వరలో హుజూర్‌నగర్ ఆర్డీవో ఆధ్వర్యంలో మరోసారి బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజినీర్ రమేష్ బాబు, అదనపు కలెక్టర్ రాంబాబు, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, చింతలపాలెం తహశీల్దార్ సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, చింతలపాలెం బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టంతో

## భూ సమస్యలు పరిష్కారం

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో భూభారతి చట్టం -రైతుల చుట్టం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అవగాహన సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ తమ తమ గ్రామాల్లోని రైతులు ప్రజలకు చట్టంలోని అంశాలను తెలియజేయాలన్నారు. భూ సమస్యలు, రికార్డుల్లో తప్పులను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో సవరించుకునే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పించిందన్నారు. సాదా బైనామా దరఖాస్తులపై ఆర్డిఓ విచారించి, పంచనామా చేసిన అనంతరం పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విరాసత్ అనేది 30 రోజుల్లో తహసిల్దార్ చేయాలని చట్టంలో ఉందన్నారు. భూములకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తహసిల్దార్ ఇచ్చిన ఆర్డర్ పై ఆర్డీవో, కలెక్టర్, సిసిఎల్ఏ స్థాయిల్లో తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. పది రోజుల్లో ప్రారంభం కానున్న భూభారతి చట్టం ఆన్లైన్ పోర్టల్ లో తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. వచ్చిన దరఖాస్తులను విచారించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ , తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, పీఏ సీఎస్ ఛైర్మన్ సంపత్ రావు, పలువురు అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అభినందించారు. హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వడ్డేపల్లి లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ధర్మసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించగా గురువారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరును తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు రానున్న రోజుల్లోనూ ఇదేవిధంగా రాష్ట్రస్థాయి ఫలితాల్లో జిల్లా పేరును ముందు నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఆయా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ

# న్యాయవాదులు కోర్టు విధుల బహిష్కరణ

**కోదాడ,ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** జమ్మూకాశ్మీర్ లోని పహల్ గాం లో టూరిస్టులపై జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపి,ఉగ్రదాడుల్లో మరణించి వారికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ అకారణంగా అమాయక టూరిస్టు లపై ఉగ్రవాదులు దాడి జరపడం ఖండించాలని కోరారు. ప్రశాంత జమ్మూకాశ్మీర్ లో పెరిగిన టూరిజంను దెబ్బతీయడానికి,ఉగ్రవాద మూకలు వికృతంగా వ్యహరించారన్నారు.ఉగ్రవాదుల దాడులలో మరణించిన మృతుల కు ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు



ఉయ్యాల నర్సయ్య, జాయింట్ సెక్రటరీ నయీమ్,కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు,లైబ్రరీ సెక్రటరీ బండారు రమేష్, సీనియర్ న్యాయవాదులు,మేకల వెంకటరావు, పాలేటి నాగేశ్వరరావు, వేజల్ల రంగారావు,రంజాన్ పాషా,శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య,రామిరెడ్డి, గట్ల నర్సింహా రావు, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, సామ నవీన్,చలం,కె.మురళి, కరీం, ఎం.రాజారాం, ఎం.రామకృష్ణ,ముల్క వెంకటరెడ్డి, దావీదు, నాగుల్ మీరా, హేమలత,బెల్లంకొండ గోవర్ధన్,పెద్దబ్బాయ్,రాజు,కె.శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు ప్రేరేపిస్తున్న కుల, మత తత్వాలు



**నర్సంపేట, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** పాలకులు ప్రేరేపిస్తున్న కుల, మత తత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలని ఏఐఎఫ్యుటీ(న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు.నెక్కొండ మండల కేంద్రంలో ఏఐఎఫ్టియు (న్యూ )ఆధ్వర్యంలో మేడే కరపత్రాలు గురువారం ఆవిష్కరణ జరిగినది. తోట వెంకన్న ముఠా రెండవ పెద్ద మనిషి రమణారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి సర్కార్ సామ్రాజ్యవాదం బహుళ జాతి కంపెనీలకు దాసోహం ఇందాన్నారు. అనేక సంవత్సరములుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా మార్చివేసి చట్టం తీసుకువచ్చిందన్నారు.దీని మూలంగా ఎంతో మంది కార్మికులు అమరత్వం పొంది సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాలరాశి వేయడం జరుగుతున్నది. దీనికి తోడు హిందుత్వం పేరుతో దేశంలో మైనార్టీలపై దళితులపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హత్యలు చేస్తూ దేశాన్ని భయాందోళన గురి చేయడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను, రైతు వ్యతిరేక చట్టాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారన్నారు.చికాగో అమరవీరుల రక్తంతో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న దన్నారు. కార్మిక వర్గం మే ఒకటవ తేదీన ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేది ఏమీ లేదు,బానిస సంకెళ్లు తప్ప అంటూ నినదిస్తూ, మరింత బలమైన పోరాటాలను కొనసాగించి వారి త్యాగాలతో సాధించుకున్న హక్కులను కాపాడుకొనుటకు, కార్మిక కర్షక ఐక్యతతో ముందుకు సాగుతూ మే1 న 139 వ మేడేను మరింత ఉత్సాహపూరితంగా ఘనంగాజరుపు కోవాలన్నారు.కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పాలని,కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగిందని మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు బొర్ర ఆనంద్,సంఘ నాయకులు రమణారెడ్డి, రవి,శ్రీను,యాకూబ్,స్వామి, అశోక్ రాజు,రాజేష్,ఐలన్న,శీను, మల్లేశం, వీరన్న, కుమార్యు, ఉప స్వామి,సిహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలే



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రైవేట్ హాస్పటల్స్ యజమానులు తప్ప కుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రైవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్స్‌లో ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలని, బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని అన్నారు. అలా లేని పక్షంలో ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్- 2010 ప్రకారం హాస్పిటల్స్ పై చర్య తీసుకుంటామని, నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్ కు రూ.10వేల నుంచి రూ.5లక్షల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పిసిపి యన్డి ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయ కూడదని, లింగ నిర్ధారణ చేసినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ లో చేసిన వైద్య సేవలను, హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వ తేదీ లోపు నమోదు చేయాలన్నారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగు పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసులు నిర్ధారణ అయితే జిల్లా కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని వివరించారు.జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తల్లి ఆరోగ్యం పోషణాధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణధీర్, డెమో. సంపత్, పూర్ణ సంపత్ రావు పాల్గొన్నారు.

### చలో వరంగల్ సభను

## విజయవంతం చేయాలి

**- పోస్టర్ ఆవిష్కరణలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి**



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సందర్భంగా ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. గురువారం తాడ్వాయి మండల కేంద్రంలో రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నియోజకవర్గంలోని పార్టీశ్రేణులు, అబిమానులు, మేధావులు తరలిరావాలన్నారు. రజతోత్సవ సభకు ప్రతి గ్రామ కమిటి ఆధ్వర్యంలో గ్రామంలో గులాబీ జెండా ఎగరవేసి పండుగలా తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు రేగా నర్సయ్య, కోర్నిబెల్లి శివయ్య, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహనరావ్, మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి పత్తి గోపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్, గ్రామకమిటి అధ్యక్షులు కోర్నిబెల్లి శివయ్య, తుమ్మల రాజేందర్, గజ్జెల మహేష్, సీనియర్ నాయకులు ఎండీ రఫిక్, వట్టం శోభన్, అర్రెమ్ కృష్ణ, యూత్ నాయకులు లంజపెల్లి వెంకటేష్, తడక సాయి, గజ్జెల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఉంటేనే స్మార్ట్ ఇండిస్ట్రీస్ వస్తాయి

**అమరావతి, (నినాదం న్యూస్):**రాజధాని అమరా వతిలో ప్రధాని వెరీదీ పర్యటన నేపథ్యంలో 90 శాతం ఏర్పాట్లు పూర్త య్యాయని మంత్రి నారాయణ తెలిపారు. వచ్చే నెల 2న ప్రధాని వెరీదీ చేతుల మీదుగా అమరావతి పనులు పునఃప్రారంభ మవుతాయని చెప్పారు. సభా వేదిక వద్దకు వచ్చేందుకు 8 రోడ్లు, 11 పార్కింగ్ ప్రాంతాల్ని గుర్తించినట్లు తెలిపారు. రాజధానిలో వెరీదీ పర్యటన ఏర్పాట్లను మంత్రి, ఉన్నతాధికా రులు పరిశీలించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఎయిర్‌పోర్టు అంశంపై స్పందిం చారు. హైదరాబాద్‌లో ఒక ఎయిర్‌పోర్టు ఉంది. అయినా శంషాబాద్ నిర్మిం చాం. ఇప్పుడు రెండో ఎయిర్‌పోర్టు లేకుంటే హైదరాబాద్‌లో 10శాతం విమానాలు కూడా దిగేవికాదు. రానున్న 100 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని సీఎం అమరావతి నిర్మాణం చేస్తున్నారు. స్మార్ట్ ఇండిస్ట్రీస్ వస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఇంటర్నేషనల్ ఎయి ర్‌పోర్టు ఉంటేనే స్మార్ట్ ఇండిస్ట్రీస్ వస్తాయి. దీనికి అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతున్నాం. ప్రజలు ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరిస్తే చేస్తాం. లేదంటే భూసేకర ణపై ఆలోచిస్తాం. పెరిగిన భూముల విలువ నిలవాల న్నా.. పెరగాలన్నా ప్రజలు ఉండాలి. ప్రజలు లేక పోతే భూముల విలువ పడిపోతుంద్ణి అని తెలిపారు.

## ఇక అలా పిలవద్దు, అతిక్రమించను

**- పవన్ కీలక నిర్ణయం..!!**



**అమరావతి, నినాదం న్యూస్ :** డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారులకు స్పష్టత ఇచ్చారు.ఉగ్రదాడి మృతులకు పవన్ కల్యాణ్, అధికారులు సంతాపం తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సహకారంతో అనతికాలంలోనే వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు వివరించారు. అదే సమయంలో తన శాఖ అధికారులకు మార్గనిర్దేశం చేసారు. ఇప్పుడు పవన్ తీసుకున్న నిర్ణయం ప్రభుత్వ వర్గాల్లో ఆసక్తి కరంగా మారుతోంది.పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ కీలక నిర్ణయాలు వెల్లడించారు. గ్రామాలు స్వయంప్రతిపత్తి వ్యవస్థలుగా ఎదగాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. పంచాయ తీల నిధులు వాటికే ఖర్చు చేయాలని అధికారులకు చెప్పినట్లు పవన్ తెలిపారు. అధికారులు, ఉద్యోగుల సహకారంతో అనతికాలంలోనే వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించినట్లు వివరించారు. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాలనే చిత్తశుద్ధితో పనిచేసినట్లు పవన్ తెలిపారు. డబ్బులు, సిఫార్సులు లేకుండా పంచాయతీరాజ్‌లో బదిలీల ప్రక్రియ చేశామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలకు నిధులు ఇచ్చినట్లు వెల్లడించారు.ప్రభుత్వంపై నమ్మకం ఉంచి పనులు నిర్వహించిన గుత్తేదార్లకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నుంచి నిధుల విడుదలలో జాప్యం జరిగిన మాట వాస్తవమని అన్నారు. అతి త్వరలోనే నిధులు వస్తాయని తనకు సమాచారం వచ్చిందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు గత ప్రభుత్వం పంచాయితీలకు ఇవ్వలేదని, కూటమి రాగానే వెయ్యి కోట్లకు పైగా ఆర్థికసంఘం నిధులు విడు దల చేశామని పవన్ గుర్తు చేశారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నా మని వివరించారు. రూల్స్ బుక్‌ను ఎప్పటికీ అతిక్రమించి పనిచేయనని పవన్ కల్యాణ్?పేర్కొన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాలకు నిధులు ఇచ్చామని, గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం వల్ల గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న పవన్, కూటమి ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో 75 లక్షలకు పైగా శ్రామికులకు నిధులు ఇచ్చామని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీ అనే పదం వాడొద్దని, కూలీకి బదులుగా గ్రామీణ వికాస శ్రామికుడు అనే పదం ఉపయోగించాలని సూచించారు. పవన్ కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన ఏపీ వాసుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఏపీ ఖజానాలోకి ప్రైవేటు వ్యక్తుల ఎంట్రీ ?

**అమరావతి నినాదం న్యూస్ :** ఏపీఎండీసీ భవిష్యత్తు ఆదాయాలను చంద్రబాబు ప్రభుత్వం సంపూర్ణంగా తాకట్టుపెడుతోందని మాజీ ఆర్థిక మంత్రి, వైసీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు. ఏపీ చరిత్రలో అప్పులు కోసం రాష్ట్ర ఖజానాల్లోకి అధికారికంగా వెళ్లే అవకాశం ఇస్తున్నారని విమర్శించారు. సమయానికి కిస్తీలు రాకపోతే ఆ ప్రైవేటు వ్యక్తులు నేరుగా ఖజానాలోకి వెళ్లి డబ్బు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలు తాక్టటు పెడితే చాలా అన్యాయం అంటూ గగ్గోలు పెట్టారని, ఇవాళ ఏపీఎండీసీకి చెందిన గనులను మొత్తం తాకట్టు పెట్టారని బుగ్గన గుర్తుచేశారు.దేశంలో ఎప్పుడూ జరగని విధంగా కూటమి ప్రభుత్వం అప్పుల విషయంలో రాజ్యాంగ విరుద్ధమైన విధానాలకు తెగబడిందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఫైర్ అయ్యారు. ప్రభుత్వ రంగ సంస్థ గా ఉన్న ఏపీఎండీసీ నుంచి రూ.9వేల కోట్ల అప్పులను బాండ్ల రూపంలో సేకరిస్తున్న విధానంలో భారీ అవకతవకలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఆర్బీఐ నుంచే రాష్ట్రానికి వచ్చే నిధులు నేరుగా ఆ బాండ్ల కొనుగోలుదార్లకు మళ్ళించేందుకు అనుమతి ఇవ్వడం అత్యంత దారుణమన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ విధానానికి అనుమతించిన అధికారులు కూడా భవిష్యత్తులో దానికి సమాధానం చెప్పాల్సి వస్తుందని బుగన రాజేంద్రనాథ్ తేల్చి చెప్పారు.కూటమి ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా ఆఫ్ బడ్జెట్ బారోయింగ్‌ను ప్రారంభించిందని, సంపద సృష్టి జరగడం లేదని బుగ్గన ఆరోపించారు. అప్పులు విపరీతంగా చేశారని, ఏపీఎండీసీ ద్వారా రూ.9వేల



కోట్లకు బాండ్లు విడుదల చేయడం ద్వారా కొత్తగా అప్పులు చేయాలని ఒక స్కీం ప్రారంభించారని తెలిపారు. ఏపీఎండీసీ ఆదాయాలను తాకట్టు పెట్టి, దానిపైన ఈ అప్పులు చేయాలనేదే ఈ స్కీం అన్నారు.బ్యాంకుల నుంచి అప్పు పుట్టకపోవడంతో నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ బాండ్స్ మీద అప్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏపీఎండీసీకి ప్రభుత్వ రంగ సంస్థగా ఎక్కడైనా ఖనిజాలు ఉంటే, వాటిని వెలికితీసి, విక్రయించడం ద్వారా ఆదాయాన్ని ఆర్జించడం ఈ సంస్థ ముఖ్య కార్యకలాపాలు అన్నారు. దీనిలో ఎక్కువగా అవుట్ సోర్సింగ్ ద్వారానే ఆ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉంటుందన్నారు. ఏపీఎండీసీ వ్యాపారం అంతా థర్డ్‌పార్టీకి టెండర్లు పిలిచి అవుట్ సోర్సింగ్ ద్వారానే చేపడుతుందని, కాబట్టి ఏపీఎండీసీకి మూలధన వ్యయం పెద్ద ఎత్తున అవసరం లేదని, కానీ రూ.9 వేల కోట్లు కావాలని ఇప్పుడు బాండ్లు జారీ చేస్తున్నారని ఆరోపించారు.ఇంత పెద్ద ఎత్తున నిధులను సేకరించాలంటే ఏపీఎండీసీకి మంచి రేటింగ్ అవసరం అవుతుందని బుగ్గన తెలిపారు. ఇందుకోసం ముంబైకి చెందిన ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థకు సంప్రదించారన్నారు. ఈ సంస్థ ఆయా సంస్థలను పరిశీలించి రేటింగ్‌ను ఖరారు చేసి ప్రకటిస్తుందన్నారు. ఈ సంస్థ ఏపీఎండీసీకి ఇచ్చిన రేటింగ్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోందన్నారు.ఏపీ చరిత్రలో ఎప్పు జరగని విధంగా ఆర్బీఐకి డైరెక్ట్ డెబిట్ మెకానిజం ద్వారా డబ్బులు డ్రా చేసుకునేందుకు అనుమతి ఇస్తారని, దీని ప్రకారం ఏపీఎండీసీకి సంబంధించిన సంపూర్ణ ఆదాయాలను తాజాగా జారీ చేస్తున్న బాండ్ లకు చెల్లించే అసలు, వడ్డీలకు వాడబోతున్నారన్నారు. దీనిలో సంస్థకు సంబంధించిన పూర్తి మైనింగ్ ఆదాయాలు అప్పు ఇచ్చే సంస్థకు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ కలెక్షన్ ఒక ఖాతాలో పెట్టి, దాని మీద నియంత్రణ సదరు బాండ్స్ సంస్థకు ఉంటుందన్నారు.అప్పులు తిరిగి చెల్లించేందుకు బాండ్ సర్వీసింగ్ పేరుతో ప్రత్యేకమైన రెండో ఖాతా (డెబిట్ సర్వీస్ రిజర్వ్ ఎక్కౌంట్-డీఎస్ఆర్ఏ) తెరుస్తున్నారని, ఆరు నెలలకు సంబంధించిన అప్పు, వడ్డీ చెల్లింపులకు సంబంధించిన మొత్తం డీఎస్ఆర్ఏ ఖాతాలో ముందుగానే ఉంచాలని బుగ్గన తెలిపారు. ఒకవేళ ఈ ఖాతాలో నిల్వ తక్కువగా ఉంటే, ప్రభుత్వాన్ని అడగకుండానే, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్బీఐ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి ఇచ్చే నిధులను ప్రభుత్వ అనుమతి లేకుండానే ఈ బాండ్లు కొనుగోలు చేసిన ప్రైవేటు వ్యక్తులు తీసుకునేందుకు అధికారం ఇవ్వబోతున్నారని బుగ్గన తెలిపారు.ఇటువంటి నిబంధనలు, వెసులుబాట్లు చరిత్రలో ఎప్పుడూ ఇలా ఇవ్వలేదని బుగ్గన గుర్తుచేశారు. ఒకవేళ ఏ కారణం వల్ల అయినా ఈ నిల్వ తక్కువగా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులు బాండ్లు కొనుగోలు చేసిన వారికి వెళ్ళిపోతాయన్నారు. ఈ బాండ్లు కొనుగోలు చేసిన వారికి చేసే చెల్లింపులకు గానూ ముందుగానే నిర్దేశించిన ఖాతాల్లో మొదటి నెలలోనే ముప్పై శాతం అంటే, మూడో భాగం సదరు ఖాతాలో ఖచ్చితంగా ఉంచాలన్నారు. ఇలా ప్రతి నెలా కూడా ముప్పై శాతం నిధులను ఆ ఖాతాలో ఉంచుతూ పోవాలన్నారు.ఇది కాకుండా డీఎస్ఆర్ఏ ఖాతాలో ఆరు నెలలకు చెల్లించాల్సిన మొత్తాలను కూడా నిల్వగా చూపుతూ రావాలని బుగ్గన తెలిపారు. ఏ కారణాల వల్ల అయినా ఈ నిధులు తగ్గిపోతే నేరుగా ఆర్బీఐ నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు బాండ్లు కొనుగోలు చేసిన వారికి వెళ్ళిపోతాయన్నారు. ఇండియా రేటింగ్స్ సంస్థ ప్రభుత్వ ఆదాయం గత ఏడాది అంతంత మాత్రంగానే ఉందని పేర్కొందని బుగ్గన తెలిపారు. 1.3 శాతం మాత్రమే వృద్ధి కనిపిస్తోందని, ద్రవ్యలోటు స్థూల ఉత్పత్తిలో 4.2 శాతం ఉండాల్సి ఉంటే 4.6 శాతంకు పెరిగింది కాబట్టి ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పిందని తెలిపారు.అయినా కూడా రేటింగ్ ఎందుకు ఇచ్చారంటే, డిబెంచర్ కొనుగోలుదార్లకు డీఎస్ఆర్ఏ ఖాతాలో నిల్వ లేకపోతే నేరుగా ఆర్బీఐ నుంచి నిధులు ఆ ఖాతాకు జమ అయ్యేందుకు అంగీకరించడం వల్లే దీనికి 'సీఈ' రేటింగ్ ఇచ్చారన్నారు. ఇదీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అని తేల్చేశారు. ఏపీ ఎండీసీ గత ఏడాది వార్షిక నివేదికలో తొమ్మిది నెలలకు గానూ సంస్థ రెవెన్యూ రూ.910 కోట్లుగా ఉందని, అంటే 12 నెలలకు చూస్తే సుమారు రూ.1200 కోట్లు ఆదాయం వస్తుందని తెలిపారు. కానీ వీరు చేస్తున్న అప్పులు, డిఎస్ఆర్ఏ ఖాతాలో ముందుస్తుగా పెట్టే ఆరు నెలల నిల్వలతో కలిపి చూస్తే ఏకంగా రూ.10 వేల కోట్లు అన్నారు. అంటే వీరి ఆదాయంతో పోలిస్తే చేస్తున్న అప్పులు ఎనిమిది రెట్లు ఎక్కువని తెలిపారు. ఇది ఏ బ్యాంక్ అంగీకరించదన్నారు.

## చంద్రబాబు ఇక తప్పించుకోలేరు - అమరావతిపై జగన్ సంచలన వ్యాఖ్యలు..!!

**అమరావతి నినాదం న్యూస్ :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వం లక్ష్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. పార్టీ నేతల సమావేశంలో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం వద్ద ఉగ్ర ముష్కరు ల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపంగా మౌనం పాటించి నివాళులర్పించారు. రాష్ట్రంలో పాలనా పరమైన వైఫల్యాలు.. లోపాల గురించి జగన్ పలు అంశా లను ప్రస్తావించారు. విశాఖలో భూ కేటాయింపులు .. అమరావతి గురించి జగన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి.మాజీ సీఎం జగన్ ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని.. దుర్మార్గంగా రెడ్ బుక్ పాలన జరుగుతోం దని జగన్ మండిపడ్డారు. ప్రజా వ్యతిరేకతను అణిచివేయటం సాధ్యం కాదన్నారు. హామీలు అమలు కోసం ప్రతీ ఒక్కరూ నిలదీస్తారని తేల్చి చెప్పారు. గ్రామాల్లో టీడీపీ నేతలు ధైర్యంగా ప్రజల మధ్య తిరిగే పరిస్థితి లేదన్నారు. విద్య, వైద్య రంగాలను దారుణంగా మార్చేసారని చెప్పారు. నాలుగు లక్షల పెన్షన్లు తీసాసారని ధ్వజమెత్తారు.బెల్టు షాపులు.. మద్యం దుకణాలు ప్రతీ చోట వెలిసాయని.. విచ్చల విడిగా అమ్మకాలు చేస్తున్నార ని జగన్ మండిపడ్డారు. ప్రతీ బాటిల్ పైన రూ 20 ఎక్కువకు అమ్ముతున్నారని చెప్పారు. ఉచిత ఇసుక పేరుతో రెండింతలు ఎక్కువ దోచేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను మళ్లించటానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. విశాఖలో ఉర్సాకు భూముల కేటాయింపు పైన జగన్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఉర్సా లాంటి కంపెనీలకు మాత్రం మూడు వేల కోట్ల విలువైన భూములు దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. విశాఖలో లులూ వంటి వాటికి ఎలాంటి టెండర్లు లేకుండా రూ 1500 కోట్ల విలువైన భూములు ఇస్తున్నారని జగన్ పేర్కొన్నారు.అమరావతి నిర్మాణాల్లో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ దోచుకుంటున్నారని విమర్శించారు.

# పర్యావరణంపై ఆ కుటుంబానికి ప్రత్యేక శ్రద్ధ

- తాత అడుగుజాడల్లో మనవరాలు
- పద్మశ్రీ వనజీవి రామయ్య దశదినకర్మ సందర్భంగా
- మూడువేల మొక్కలు, జ్యూట్ బ్యాగులు అందించిన బొడ్డుపల్లి రమేష్ గౌతమి దంపతులు



**ఖమ్మం, ఏప్రిల్ 24( నినాదం న్యూస్ ):** మూడువేల పండ్ల మొక్కలతోపాటు జూట్ బ్యాగులను పద్మశ్రీ మన జీవి రామయ్య మనవరాలు బొడ్డుపల్లి గౌతమి రమేష్ అందించారు. ఇటీవల పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మృతి చెందగా ఆయన దశాదిన కర్మను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మనవరాలు బొడ్డుపల్లి గౌతమి రమేష్ తాత పర్యావరణహితంపై చూపిన శ్రద్ధను కొనసాగింపుగా మూడువేల జ్యూట్ బ్యాగులను, పండ్ల పూల మొక్కలను అక్కడికి వచ్చిన వారికి అందించారు. దశాదినకర్మకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఆ మొక్కలను తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణంపై ఆ కుటుంబానికి ఉన్న శ్రద్ధను కొనియాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ ప్రముఖులు అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో బంగారు పతకం స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థిని హర్షిత



**ఆళ్లపల్లి ఏప్రిల్ 24 నినాదం న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లోని ఖమ్మం న్యూవిజన్ జూనియర్ కాలేజీ బాలికల కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ అంబేద్కర్ కాలనీకి చెందిన విద్యార్థిని బొమ్మెర హర్షిత బైపిసి అత్యంత ప్రతిభ కన బరిచి 430/440 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించి విద్యార్థులు సైతం రాష్ట్ర స్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన అభినందన సభను ఏర్పాటు చేసి, బొమ్మెర హర్షిత తల్లిదండ్రులు బొమ్మెర సమ్మయ్య, మేఘన ప్రశాంతిల కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. హర్షిత అందరికీ ఆదర్శంగా నిలిచారని ఇది గొప్ప ప్రభంజనంగా న్యూవిజన్ ఖమ్మం జూనియర్ కాలేజి విద్య వ్యవస్థకు మైలురాయిగా నిలిచిందని ఏదేమైనా మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన మర్కోడు గ్రామానికి చెందిన విద్యార్థిని హర్షిత ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపు 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించడం పట్ల మండల, గ్రామ ప్రజలు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదర్శ వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, ఏప్రిల్24( నినాదం న్యూస్ ):** కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన చల్లా రవీందర్ కళావతి కుమారుడు కార్తీక్ – చిత్ర లేఖల ఆదర్శ వివాహం స్థానిక శివాలయంలో జరగగా వివాహ విందు కార్యక్రమంలో కామేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు దొడ్డిగర్ల సుందరం మరియమ్మ దంపతుల కూతురు చి.మానస వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు పండితాపురం గ్రామానికి చెందిన కొజ్జా నాగులు మంగమ్మ ల కుమారుడైన వీరబాబు మహేశ్వరిల వివాహం బుధవారం నాడు జరగగా గురువారం రోజు జరిగిన వివాహ రిసెప్షన్ లో మరియు కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన దారణ లక్ష్మీనారాయణ పద్మల కుమారుడు చి. సాధ్వి, చి. రాజశ్రీ లకు జరిగిన వోణి, పంచ కట్టు వేడుకలలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డిపాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని, పంచ కట్టు వేడుక జరుపుకున్న చిరంజీవులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి సత్యం, రాం రెడ్డి జగన్నాథ్ రెడ్డి నల్లమోతు లక్ష్మయ్య భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు చిలమర్తి ఉపేందర్, రామచంద్రు,బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను , బండి నాగరాజు, జన్నారపు లింగయ్య మంజల రామకృష్ణ, బత్తుల రాంబాబు, బావ్ సింగ్, రమేష్ సొందు, గుగులోతు మంజ గుగులోతు కిషన్ గుగులోతు పంతులు, బానోతు తులిశ్య, గుగులోతు లచ్చిరాం, గుగులోతు రవి మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్‌లో అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లు




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్ ) :** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు అక్షయ తృతీయ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను ఏర్పాటు చేశారు. బుధవారం నిజామాబాద్ బ్రాంచ్ లో వినియోగదారుల సమక్షంలో అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా షో రూమ్ హెడ్ అక్షయ్ మాట్లాడుతూ మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ ఆదేశాల మేరకు అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లను నిజామాబాద్ బ్రాంచ్ లో ప్రారంభించామని తెలిపారు. అంతేకాకుండా బంగారు ఆభరణాల తరుగు చార్జీలలో 25% తగ్గింపు, బంగారు ఆభరణాల తరుగు చార్జీల పై 25% వరకు తగ్గింపు, ప్రీషియస్ స్టన్స్ %ఽ% అన్ కట్ డైమండ్స్ ఆభరణాల తరుగు చార్జీల పై ఫ్లాట్ 25% తగ్గింపు, వజ్రాల విలువ పై మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్ షరతులతో కూడిన 25 శాతం వరకు తగ్గింపు ఉంటుందని అన్నారు. బంగారం కొనుగోలు చేసుకునే సమయంలో 10% అడ్వాన్స్ చెల్లించి కొనుగోలు చేసే సమయంలో కానీ, అడ్వాన్స్ బుకింగ్ చేసిన సమయంలో , ఏ రోజు అయితే బంగారం తక్కువ ధర ఉంటుందో దాని ధరతో వినియోగదారులకు బిల్లు చెల్లింపు చేసుకొనే విధంగా వినియోగదాలకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. అక్షయ తృతీయ శుభ సందర్భాంగా మలబార్ గోల్డ్%ఽ% డైమండ్స్ 'డివైన్' అనే ప్రత్యేకమైన బ్రాండ్ క్రింద'తన్విక్' అనే కొత్త ఆభరణాల సేకరణ ఆవిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ ప్రశాంత్, కాజా, మార్కెటింగ్ మేనేజర్ ఇమ్రాన్, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పని దినాలు కల్పించాలి

**- ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదంన్యూస్) :** జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, రాబోయే రోజుల్లో ఉపాధి పనులను క్రమేనా నిలిపి వేసేందుకు కుట్ర పన్నుతుందని మొన్న దీనికి కేటాయించిన బడ్జెట్లో కోత పెట్టిందని అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ఆరోపించారు. ఉపాధి కూలీలకు 200 పని దినాలు కల్పించి 600 రూపాయల కూలీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోపాల్ గ్రామంలో ఉపాధి కూలీల పని క్షేత్రంలో కూలీలతో మాట్లాడుతూ ఉపాధి యాక్ట్ ప్రకారం కూలీలకు కల్పించే వసతులు ఏమీ లేవని, పని క్షేత్రంలో నీడ వసతి గాని, నీటి వసతి గాని, మెడికల్ కిట్లు గాని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు గానీ లేవని వారు అన్నారు. కూలీలకు వారానికి ఒక గ్రూప్ వారికి మాత్రమే పని కల్పిస్తున్నారని, కనీసం వందరోజుల పని దినాలలో 40 రోజులు కూడా పనులు కల్పించలేదు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు గత సంవత్సరం రోజుకు 300 రూపాయలు నిర్ణయిస్తే ఈ సంవత్సరం దానికి 7 పెంచి 307 రూపాయలు నిర్ణయించిందని కేవలం ఏడు రూపాయల పెంపు పెరుగుతున్న నిత్యవసర ధరలతో పోలిస్తే ఏమాత్రం సరిపోదని వారన్నారు. కూలీలకు పనిముట్లు అందజేయడం లేదని కనీసం గడపరా, పారా సరి చేయుటకు డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు. గ్రామ ప్రాంతాలను మున్సిపల్ లో, నగరాలో కలపడం వల్ల ఉపాధి పనులు పొందిన కూలీలకు దీనివల్ల పనులు దొరకడం లేదు, ఈ రకంగా 50% కూలీలు పనులు కోల్పోయారు. పట్టణ వాసులకు కూడా ఉపాధి హామీ పనులు కల్పించాలని వారన్నారు. కూలీలకు రేషన్ ద్వారా తక్కువ ధరలకే పోషక విలువలు కలిగిన నిత్యావసర సరుకులు అందించాలని వరన్నారు. అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి హామీ జాబ్ కార్డు ఇవ్వాలని అన్నారు. పనులు చేసిన కూలీలకు డబ్బులు సకాలంలో వారి ఖాతాలో జమ చేయడం లేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా సహాయకార్యదర్శి అగ్గు చిన్నయ్య,సీపీఐఎంఎల్0 న్యూడెమోక్రసి మోపాల్ మండల కార్యదర్శి బండమీద నరసయ్య, ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న, చెగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును తేది: 13.11.2022 నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడిన కంపెనీ)** భారత కంపెనీల చట్టము 2013 క్రింద ఆర్‌బిఐ వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కంపెనీగా నమోదైన ఒక కార్పొరేట్ సంస్థ, నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ కార్యాలయం: **కామారెడ్డి** (ఇకమీదట కంపెనీ/రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందినప్పటికీని రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.
సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించుచున్నాము. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.06.2024 | డిమాండ్ నోటీసు తేది: 28.03.2025 |
|---|---|---|
| **1) మద్ది సృజన్ రెడ్డి తండ్రి: మద్ది మహేందర్ రెడ్డి,** ఇం.నెం. 4-55, గ్రామం & మండలం: తాడ్వాయి, జిల్లా: కామారెడ్డి, సెల్ నెం: 9010057666, పిన్‌కోడ్: 503120. **2) మద్ది మహేందర్ రెడ్డి, తండ్రి: నారాయణ్ రెడ్డి,** ఇం.నెం. 4-55, గ్రామం & మండలం: తాడ్వాయి, జిల్లా: కామారెడ్డి, సెల్ నెం: 9010057666, 703666682, పిన్‌కోడ్: 503120. **3) బొల్లం దిలీప్ గౌడ్ తండ్రి: బొల్లం శంకర్ గౌడ్,** ఇం.నెం. 1-95, గ్రామం: నారాయణపూర్, మండలం: ఎల్లారెడ్డి పేట: జిల్లా: కరీంనగర్, సెల్: 9822345551, పిన్ కోడ్: 505305. | రావలసిన బకాయి మొత్తం రూ. 7,83,630/- | రుణము మొత్తం రూ. 20,00,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల ఆస్తి చిరునామా: KMRD2TF1904300014 - స్థిరాస్తి వివరణ:** ఆస్తి యజమాని పేరు **మద్ది మహేందర్ రెడ్డి తండ్రి: నారాయణ్ రెడ్డి,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 26.07.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2051/2023, కామారెడ్డి** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **షెడ్యూల్ "ఏ" స్థిరాస్తి:** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి, జెడ్‌పిపి నిజామాబాద్, ఎం.పి. కామారెడ్డి & జి.పి లింగాపూర్ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి మం॥, లింగాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 95/6 లోని విస్తీర్ణము ఉత్తరం నుండి దక్షిణం వరకు: 27.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు: 50.0 అడుగులు, మరియు దీని మొత్తం ఏరియా 1350.0 చదరపు అడుగులు (150.0 చదరపు గజాలు)=124.5 చదరపు మీటర్లు గల ఖాళీ ప్లాట్ నెం. 40, జి.పి.ఎల్.పి. నెం. 1/89, మ్యాప్‌లో ఎరుపు రంగుతో గుర్తించబడి మరింత స్పష్టంగా చూపబడింది, **సరిహద్దులు: తూర్పు వైపు:** ఇతరుల యొక్క గృహము ఇం.నెం. 8-97, **పడమర వైపు:** 25 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం వైపు:** ఇతరుల యొక్క గృహము, **దక్షిణం వైపు:** అమ్మకందారుల ప్లాటు.
**షెడ్యూల్ "బి" స్థిరాస్తి:** రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా కామారెడ్డి, జెడ్‌పిపి నిజామాబాద్, ఎం.పి. కామారెడ్డి & జి.పి లింగాపూర్ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి మం॥, లింగాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 95/7 లోని విస్తీర్ణము ఉత్తరం నుండి దక్షిణం వరకు: 27.0 అడుగులు మరియు తూర్పు నుండి పడమర వరకు: 50.0 అడుగులు, మరియు దీని మొత్తం ఏరియా 1350.0 చదరపు అడుగులు (150.0 చదరపు గజాలు)=124.5 చదరపు మీటర్లు గల ఖాళీ ప్లాట్ నెం. 41, జి.పి.ఎల్.పి. నెం. 1/89, మ్యాప్‌లో ఎరుపు రంగుతో గుర్తించబడి మరింత స్పష్టంగా చూపబడింది, **సరిహద్దులు: తూర్పు వైపు:** ఇతరుల యొక్క గృహము, **పడమర వైపు:** 25 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం వైపు:** కొనుగోలుదారుల ప్లాటు, **దక్షిణం వైపు:** ఇతరుల యొక్క గృహము ఇం.నెం. 8-98.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా వ్యవహరించుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 10.04.2025,**
ప్రదేశం: కామారెడ్డి

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# దేశానికి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి




- అహల్య భాయ్ జయంతి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి, నిర్బంధించిన ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మిభాయ్, రాణి రుద్రమ్మ, జిజియా భాయ్ లాంటి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నిజామాబాద్ నగరంలోని స్థానిక ప్రగతి నగర్ మున్నూరు కాపు కల్యాణ మండపంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టియుపిఎస్) ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అహల్య భాయ్ హెూల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి, నిర్బంధించిన ఇందిరాగాంధీ చరిత్ర కాకుండా అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మిభాయ్, రాణి రుద్రమ్మ, జిజియా భాయ్ లాంటి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. భారతదేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి రాజమాతగా హిందూ దేవాలయాల పునః నిర్మాణానికి, ఆధ్యాత్మిక సేవ రంగాలలో, మహిళలను చైతన్యం చేయడంలో అహల్య దేవి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వందలాది దేవాలయాలు, ధర్మశాలలను నిర్మించి 1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, మరమ్మత్తుకు వారు ఎంతో అత్యంత కృషి చేసారన్నారు. అహల్య దేవి న్యాయ బద్ధమైన పాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించిందన్నారు. తన ఏకైక కుమారుడిని మరణశిక్ష విధించడమే ఆమె న్యాయ పాలనకు నిదర్శనం అన్నారు. అహల్య దేవి పాలనలో పిల్లలు లేని వితంతువుల ఆస్తిని జప్తు చేసే సాంప్రదాయ చట్టాన్ని తొలగించడం, మహిళా రక్షణ దళాలు ఏర్పాటు సహా కొన్ని మైలురాయి నిర్ణయాలు కూడా తీసుకుందన్నారు. నేడు సమాజంలో హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్న దాడులను హిందువులు అంత సంఘటీతంగా ప్రతిఘటించాలన్నారు. కాశ్మీర్ పహల్ గామ్ లో ఉగ్రవాదులు చేసిన మరణకాండ తనను ఎంతగానో కల్చివేసిందన్నారు. దీనికి తప్పకుండ గట్టి సమాధానం చెప్పి తీరుతామని పాకిస్తాన్ ఉగ్రవాదులను హెచ్చరించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కటుంబాలకు అండగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ప్రధానకార్యదర్శి సురేష్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, డిఇఓ అశోక్, ముఖ్య వక్త కల్పన, ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్,రాజ్ సాగర్ పాల్గొన్నారు.

# 35వ డివిజన్‌లో రజతోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** నగరంలోని నాందేవ్ వాడ లోని 35 వ డివిసన్ లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మాజీ అధ్యక్షులు కరిపే రాజు ఆధ్వర్యంలో జెండా దిమ్మెకు రంగులు వేసి రజతోత్సవ కార్యక్రమానికి ముస్తాబుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 27 వ తేదీన వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరగబోయే బహిరంగ సభను తెలంగాణ లోని ప్రజలందరూ లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో ఓటుకు నోటు కేసులో ప్రత్యక్షంగా డబ్బుసంచితో దొరికిన రేవంత్ రెడ్డి అమలుకాని హామీలిచ్చి ప్రజలను అరిగోస పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనను తెలంగాణ ప్రజలు తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,ప్రమీల,బాబాన్న,నరేష్,రవి,శివ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

- వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ లేని సమయాల్లోనే కాంటా వేయాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర బృందం



**ఖమ్మం, ఏప్రిల్24( నినాదం న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర బృందంతో, ఐ.కె.పి., ప్యాక్స్, డి.సి.ఎం.ఎస్., మెప్మా, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అంతకు ముందు పౌరసరఫరాల కమీషనర్ కార్యాలయం నుంచి డిప్యూటీ కమీషనర్, జనరల్ మేనేజర్ ప్రొక్యూర్ మెంట్, ఎస్.డబ్ల్యూ.సి జనరల్ మేనేజర్ కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నేలకొండపల్లి మండలంలోని అరుణాచల రైస్ మిల్లును తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు రికార్డు పరిశీలించిన రాష్ట్ర బృందం ప్రభుత్వం సూచించిన విధంగా నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు సీరియల్ నెంబర్ పాటించాలని, కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఎండ ప్రభావం తీవ్రంగా ఉన్నందున వృద్ధులను ఎవ్వరిని కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచకూడదని, ఎండలేనిసమయాల్లోనే కాంటా వేయాలని, రైతులకు త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద కొనుగోలు కేం ద్రం నుంచి వచ్చిన ధాన్యం త్వరితగతిన అన్ లోడ్ చేసి వివరాలను ఓపిఎంఎస్‌లో అప్ డేట్ చేసుకోవాలని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బియ్యం మే నెల వరకు చెల్లించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఇప్పటి వరకు రైతుల వద్ద నుంచి 29 వేల 695 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, జిల్లాలో 799 మంది రైతుల నుంచి 6 వేల 165 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి 3 కోట్ల 8 లక్షల 25 వేల 600 రూపాయలు బోనస్ రూపంలో చెల్లించామని తెలిపారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల డిప్యూటీ కమీషనర్ కొండలు రావు, జనరల్ మేనేజర్ నాగేశ్వర్ రావు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ (సిఎస్.), ఖమ్మం రూరల్, నేలకొండపల్లి సి.ఎస్. ఆర్.ఐ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ నారాయణ పాఠశాలలో ఇంటెరాక్టివ్ డిస్ ప్లే బోర్డు ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలల ఇంటెరాక్టివ్ డిస్ ప్లే బోర్డును గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, ఏజీఎం శివాజి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాజి పటేల్ మాట్లాడుతూ స్మార్ట్ బోర్డు ఆవిష్కరణ చేసారని, నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇటవంటి స్మార్ట్ బోర్డుని ప్రవేశపెడుతూ విద్యార్థుల మెరుగైన ప్రతిభను కనబర్చడానికి దోహదపడుతుందన్నారు. నారాయణ విద్యాసంస్థలు అన్నిరంగాలలో ముందుంటారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ, డీన్ సందీప్, ఏవోనవీన్, పాఠశాల హైస్కూల్ బృందం పాల్గొన్నారు.

# పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుంది

- నాణ్యమైన పాలను అందించడమే విజయ డైరీ లక్ష్యం
- పట్టణాల్లో విజయ డైరీ పార్లర్ ఏర్పాటు



**ఖమ్మం, ఏప్రిల్24( నినాదం న్యూస్ ):** రాష్ట్రంలో పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత రెడ్డి అన్నారు. గురువారం పొన్నేకల్లు గ్రామంలో పాడి రైతులతో సమావేశం చేయనైనది. ఇట్టి సమావేశంలో పాడి రైతుల అభివృద్ధికీ తొడ్పాగా గేదె పాలకు ఇటీవల ధర 5/- పెంచడంతో పాటు అన్ని విధాలా సహాయ సకరాలు అధించడం జరుగుతుంది అని తెలియజేశారు. దానికి పాడి రైతులు ఆనందం వ్యక్తం చేసినారు. అలాగే సొసైటీ రిజిస్ట్రేషన్ కోసం పాడి రైతులు తీర్మానించగా దీనికి చైర్మన్ అభినదించడం జరిగింది.ఖమ్మం జిల్లా పట్టణంలోని వి.డి.ఓ కాలనీ దగ్గర వెజిటబుల్ మార్కెట్ ప్రాంగణంలో విజయ తెలంగాణ డెయిరీ పార్లరును ప్రారంభించారు.

వినియోగదారులకు అందుబాటులో నాణ్యమైన విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను అందించేలా విజయ డెయిరీ పార్లరును ఏర్పాటు చేయడం అభినందనీయమనితెలియజేయడమైనది.అదేవిధంగా త్వరలో పట్టణ ప్రాంతంలో మరికొన్ని విజయ డెయిరీ పార్లర్లు ఏర్పాటు కానున్నాయని తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్,గుత్తా అమిత్ రెడ్డి, ఖమ్మం డెయిరీ ప్లాంటులోని కంప్రెసర్, ప్యాకేజింగ్, కోల్డ్ రూమ్స్, బాయిలర్ ప్రాంతం పరిశీలించి ఉద్యోగులతో ప్లాంట్ గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉపసంచాలకుల కార్యాలయ ప్రాంగణంలో పాడి రైతులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు, పాల ఉత్పత్తి దారులు, పాడి రైతులు వారి యొక్క సమస్యలు, విజయ డెయిరీ అభివృద్ధికి సహకరించే సూచనలు అడగగా దానికి పాడి రైతులు వివిధ అభిప్రాయాలు తెలియజేసారు.తెలంగాణ రాష్ట్ర విజయ డెయిరీ చైర్మన్, గుత్తా అమిత్ రెడ్డి, పాడి రైతులను ఉద్దేశించి పాల బిల్లులు గత కొంత కాలంగా అలస్యమైనదీ కానీ ఇపుడు అలాంటి పరిస్థితి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాల బిల్లులు సకాలంలో ఆదిస్తున్నామని తేలియజేసారు.

ఇందిరా మహిళా డెయిరీ వారు చైర్మన్ ని కలిసి తెలంగాణ విజయ డెయిరీకీ గత సేకరణ కంటే ఇపుడు మహిళా సంఘాల ద్వారా గననియంగా సేకరణ చేసి విజయ డెయిరికీ పంపిస్తున్నామని. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రోత్సహంతో మధిర నియోజవర్గంలోని మహిళా సంఘాలకు ఇంటికి రెండు గేదలను అందించనున్నారని తెలియజేసారు, దారికి చైర్మన్ తెలంగాణ విజయ డెయిరీ పాల సేకరణ, అమ్మకాలు పట్టణ స్థాయిలోనే కాక గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరణ చేయుటకు గ్రామీణ ప్రాంత పాడి రైతులు చేయూతనివ్వాలని కోరడం జరిగింది తద్వారా విజయ డెయిరీ అభివృద్ధి మరియు పాడి రైతుల సంక్షేమ కోసం విజయ డెయిరీ కృషి చేస్తుందని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో మధుసూదనరావు, జనరల్ మేనేజర్ (పి%ఽ%ఐ), హైదరాబాద్, న్యూరిద్దీన్, అడిషనల్ డీ.ఆర్.డీ.ఓ , కోర్లకుంట్ల నాగేశ్వర రావు, చెర్మన్, క్యాటిల్ బ్రీడ్ అసోసియేషన్, ఖమ్మం. పి.మోహన్ మురళి,విజయ డెయిరీ, ఉప సంచాలకులు డెయిరీ మేనేజర్, మల్లు మురళీకృష్ణ. డెయిరీ ఇంజినీర్ నాగమణి. జూనియర్ హనుమంత్. సేల్స్ ఇన్చార్జ్ బి.కృష్ణ. పి.అనిత కుమారి, యస్.నాగశ్రీ. బి.శ్రీలత, పి.అప్పారావు. వి.మురళి కృష్ణ. బి.భాస్కర్ రావు. పాడి రైతులు పాల్గొన్నారు.

# నాచారంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన




నాచారం, ఏప్రిల్24 (నినాదం న్యూస్) : నాచారం డివిజన్ లో 70 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. నాచారం లోని పాత గ్రామంలో ఇది వరకు 54 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. మిగిలిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఈ రోజు 50 లక్షల రూపాయలు మంజూరు చేయించ డం అయినది. అలాగే రవీంద్ర నగర్ సాయిబాబా గుడి కమాన్ నుండి సుమారు 200 మీటర్ల మేర పాడైన రోడ్డు స్థానంలో 20 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ కాలనీ వాసులు బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడం ఏమిటి

- అందాల పోటీలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల మహిళల ఆధ్వర్యంలో సదస్సు

జవహర్ నగర్ ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): తెలంగాణలో పంటలు పండక రైతులు పిట్టల రాలుతున్న పట్టించుకోకుండా రైతుబంధు ఇవ్వడంతో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించడం ఏమిటి అంటూ ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 12వ ప్రపంచ మహిళ అందాల పోటీలను నిరసిస్తూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో గురువారం ప్రజాసంఘాల నాయకురాలు లక్ష్మీబాయి పుణ్యవతి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల మహిళలు మాట్లాడుతూ అంగన్వాడీ ఆశా వర్కర్లకు నెలల తరబడి జీతాలు చెల్లించడం లేదని ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్యంలో ప్రభుత్వాలు ఉండడం సిగ్గుచేటని అన్నారు. సామాన్య ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఎంత మాత్రం ప్రయోజనం లేని అందాల పోటీలకు కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే అని దుయ్యబట్టారు. మహిళల మనోభావాలను దెబ్బతీసే అందాల పోటీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళ సంఘం నాయకురాలు జయ, అల్లూరు సావిత్రి, పిఓడబ్ల్యు అధ్యక్షురాలు అనసూయ, స్వరూప, మహిళలు వినోద, విజయ, గిరిజ, శారద ,యాదలక్ష్మి, ఉమా, జయ, కనకమ్మ, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



మహేశ్వరం, ఏప్రిల్ 24( నినాదం న్యూస్) : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం రాజీవ్ గాంధీ నగర్ సారం బండ తండా గ్రామపంచాయతీకి చెందిన కేతావాత్ కవిత బాలునాయక్ కుమార్తె మీనాక్షి (దివ్య) మహేందర్ నాయక్ తో సొంత గృహంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమంలో పాలుపంచుకుంటా

- కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : కుత్బుల్లా పూర్ నియోజ కవర్గం సూరా రం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమంలో తోడ్పడతా నన్నారు. పలు సమస్యలపై వచ్చిన నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, ఏప్రిల్ 24 ( నినాదం న్యూస్ ) : మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పని చేసే నాన్ టీచింగ్ స్టాఫ్, డ్రైవర్లు, స్వీపర్లు, అటెండర్లు తదితర కార్మికులకు యాజమాన్యం తో మాట్లాడి మెరుగైన వేతన ఒప్పందం చేస్తామని, ఆరోగ్య భీమా సౌకార్యం కల్పించడానికి కృషి చేస్తానని, అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాచుపల్లి జగద్గిరిగుట్ట టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ స్కూల్ బాలికల డిగ్రీ కళాశాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యూకేషనల్ సోసైటీ కార్యదర్శి విఎస్ అళగు వర్షిణి సందర్శించారు. జరుగుతున్న పనుల భౌతిక పురోగతిని సమీక్షించారు. ప్రక్కనే ఉన్న డంప్ యార్డ్ ప్రభావాన్ని అడిగి తెలుసుకున్నారు. పరిసర పరిస్థులను సమీక్ష చేశారు.

- మేడ్చల్ మల్కాజిగిరి, నినాదం న్యూస్

# భూ భారతికు రైతులకు న్యాయం

- అవగాహన సదస్సులో కలెక్టర్ సీ.నారాయణరెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య




చేవెళ్ల ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టంతో ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్థానిక శాసనసభ్యులు కాల యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో, మొహీనాబాదు మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సురంగల్ రోడ్ లో స్టార్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సును డివిజనల్ అధికారి చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భూ భారతి చట్టం-2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నా మన్నారు. భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందని, సమస్యని బట్టి తాసిల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు రామ్ రెడ్డి షాబాద్ దర్శన్ తమ్మలి రవీందర్ ఎండి అశ్వత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు మానయ్య మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు జెడ్పిటిసిలు సీనియర్ నాయకులు డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్వహిస్తాం

- మహిళా సంఘం నేతలు లక్ష్మీబాయి పుణ్యవతి




జవహర్ నగర్ ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): 72వ మిస్ వరల్డ్ అందాల పోటీలకు వ్యతిరేకంగా హైదరాబాదులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మహిళా నేతలు లక్ష్మీబాయి పుణ్యవతి తెలిపారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో మిస్ వరల్డ్ అందాల పోటీలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు లక్ష్మీబాయి పుణ్యవతి అధ్యక్షత వహించి అనంతరం మాట్లాడుతూ 72వ మిస్ వరల్డ్ అందాల పోటీలు హైదరాబాదులో జరపడానికి నిర్ణయించడం రాష్ట్ర మహిళలకు ఎంత మాత్రం అంగీకారం కాదని సామాన్య ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఇవి ఎంత మాత్రం ఉపయోగపడదని ఈ అందాల పోటీలపై ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ప్రజాదానాన్ని దుర్వినియోగ పరచడమే అవుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు, ఆశ వర్కర్లకు నెల జీతాలు ఇవ్వడానికి, పంటలు ఎండిపోయి గుండెలు మండుతున్న రైతులకు రైతు బంధు నష్ట పరిహారం ఇవ్వడానికి సర్కార్ బడుల్లో మంచినీళ్లు సౌకర్యం టాయిలెట్లు కల్పించలేని ప్రభుత్వం మాత్రం ఖజానాలో డబ్బులు లేవని చెబుతూ కార్పొరేట్ కంపెనీల సౌందర్య ఉత్పత్తి దారుల ప్రయోజనాలకు ఉపయోగపడే ఈ అందాల పోటీలను నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. మహిళల మనోభావాలు దెబ్బతీసే మహిళల ఆత్మగౌరవాని కి భంగం కలిగించే ఈ అందాల పోటీలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం సభ్యులు జయ, అల్లూరి సావిత్రి, పిఓడబ్ల్యు అధ్యక్షులు అనసూయ, స్వరూప, ఐద్వా యం.వినోద, విజయలక్ష్మి, గిరిజ ,శారద ,ఎన్ ఎఫ్ బి డబ్ల్యు జిల్లా నాయకులు ఉమా, జయ కనకక్క, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు హర్షనీయం

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు




అల్వాల్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : వేసవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు హర్షనీయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు.వెంకటాపురం లో సూర్య కిరణ్ వీనస్ మేరీ దేవేందర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వేసవి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఏర్పాటు చేసినందుకు అభినందించారు ఇలాంటివి ఎన్నో ఏర్పాటుచేసి ప్రజలకు బాసటగా నిల్వాలని కోరారు. తదనంతరం అల్వాల్ సర్కిల్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దేవేందర్ జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి కేకును కట్ చేసి శుభాభివందనములు తెలిపారు. ఆయురారోగ్యాలుగా ఉండి ప్రజలకు సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, రాజసింహారెడ్డి, నల్ల బలవంత రెడ్డి, నాగేశ్వరరావు, భాస్కర్, కిట్టు, కేబుల్ శేఖర్, శివ, సాయి కుమార్, మహిళా ప్రెసిడెంట్ వీనస్ మేరీ, పద్మ, భబిత, గాయత్రి, శశికళ, నిర్మల, పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

- నియోజకవర్గ ప్రజాప్రతినిధులు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 21.41 లక్షల రూపాయల విలువగల చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలందరికీ ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్య మంత్రి సహాయ నిధిని వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కె. ఎం.గౌరిష్, జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, కుంట సిద్ధిరాములు, నదీం రాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, యేసు, ఇస్మాయిల్, చెట్ల వెంకటేష్, బస్వరాజ్, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాద్, రంజాన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనకు కృషి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్




అల్వాల్, ఏప్రిల్ 24( నినాదం న్యూస్) : మచ్చ బొల్లారం డివిజన్లోబయోలాజికల్ ఈ లిమిటెడ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దాట్ల ఫౌండేషన్ మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కలిసి ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి 70శాతం యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఎంతో దోహదపడుతున్నారని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి స్థానిక తెలిపారు. ఫార్మా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ డిజిటల్ కమ్యూనికేషన్ ల్యాబ్ లో ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టైలరింగ్ డ్యూటీ అండ్ వెల్నెస్ మరియు రిటైల్ ట్రైనింగ్ గత మూడు 4 నెలలు కొనసాగించి వారిని ఉన్నత బాటలో నడిపించుట కృషి చేయడం ఎంతో అభినందనీయ మన్నారు. శిక్షణ పొందిన యువతులకు స్కిల్ డెవలప్మెంట్ ఒకేషనల్ స్కిల్స్ లో ప్రతిభావంతులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల ఫౌండేషన్ కు సంబంధించిన ఆర్గనైజర్ కృష్ణ చైతన్య, దేవా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- భారతినగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో కోటి 45 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : ప్రజల అవసరాలకు. అనుగుణంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీలో 44 లక్ష రూపాయలతో చేపట్టనున్న పార్క్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు, ఎల్ఐజీ కాలనీలో 23 లక్షల రూపాయలతో పార్కు పునరుద్ధరణ పనులు, హెచ్ఐజి కాలనీలో 28 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పునరుద్ధరణ పనులు, రామచంద్రాపురం డివిజన్ పరిధిలో శ్రీనివాస నగర్ కాలనీలోని బాలవిహార్ పార్క్ లో 50 లక్షల రూపాయలతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, జిహెచ్ఎంసి అధికారులు, ఆయా కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# టూరిస్టులపై కాల్పులు దుర్మార్గమైన చర్య



మహేశ్వరం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి చాలా బాధాకరమని తెలంగాణ లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్య క్షులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కడ్తాల్ మండలం మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కాల్పుల్లో గాయాలైనవారు త్వరగా కోలుకోవాలని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. టూరి స్టులపై కాల్పు లు దుర్మార్గమైన చర్య అని వివరించారు, జమ్ము కశ్మీర్ లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అమా యకులను చంపడం దుర్మార్గ చర్య అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలి పారు. జమ్ముకశ్మీర్లో టెర్రరిస్టుల మరణకాండ పురరావృతం కాకుండా కేంద్రం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అభిమానులు సీనియర్ నాయకులు పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు


# మే నెల సెలవుల కోసం కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల ధర్నా

- మండుతున్న ఎండలు సౌకర్యాలు కరువైన సెంటర్లు
- మేడ్చల్ జిల్లా సీఐటీయూ నాయకులు ఉన్నికృష్ణ



మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్24,(నినాదం న్యూస్) : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు మే నెల అంతా ఒకేసారి సెలవు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఉన్నికృష్ణన్ పాల్గొని మాట్లాడారు. మన పక్కనే ఉన్న కర్ణాటక ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ హెల్పర్లకు ఉష్ణోగ్రత ఎక్కువ పెరగడం వలన ఒక నెల సెలవు ప్రకటించింది. మన తెలంగాణ ప్రభుత్వం కూడా అంగన్వాడీ టీచర్ హెల్పర్ లందరికీ మే నెల అంతా అందరికీ సెలవు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి సునీత బి శోభారాణి మాట్లాడుతూ ఎండలు పెరగడం వలన గర్భిణీ స్త్రీలు బాలింతలు. చిన్నపిల్లలు ఎండలు తట్టుకోలేక సెంటర్స్ లో కూడా హాజరు శాతం తగ్గిపోతుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో సౌకర్యాలు లేనందున ఎండలు దృష్టిలో పెట్టుకొని మే నెల అంతా అంగన్వా టీచర్ హెల్పర్లకు సెలవు ఇవ్వాలని కోరారు. ఈ విషయం మీద ఇప్పటికే శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్రంలో కూడా నెల రోజులు సెలవులు ఇవ్వడానికి ఆలోచిస్తున్నామని ప్రకటించడం జరిగింది. దయచేసి మంత్రి తాము చెప్పిన ఈ నెల రోజుల సెలవులను సర్కులర్ రూపంలో విడుదల చేసి అంగన్వాడీ ఇచ్చిన మాట నిలుపుకోవాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా బి డబ్ల్యు ఓ కు మొరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ 'చలో వరంగల్' వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 125 - గాజులరామారం డివిజన్ కు చెందిన ఉద్యమకారులు, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, డివిజన్ యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయి ఆధ్వర్యంలో వేర్వేరుగా రూపొందించిన "ఛలో వరంగల్" బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుక వాల్ పోస్టర్ లను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ నుంచి ఏ కార్యక్రమం నిర్వహించిన, ఏ పిలుపునిచ్చిన భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని గాజుల రామారం డివిజన్ కు ఒక మంచి పేరు ఉంది. ఎప్పటిలాగే ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతీ నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, స్థానిక నాయకులు ప్రసాద్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

- రైతులకు ఉచిత న్యాయ సేవలు
ఆధార్ తరహాలో భూకమతాలకు
భూదార్ సంఖ్య కేటాయింపు ఏటా
భూ రికార్డుల ఆధునీకరణ
అవగాహన సదస్సుల్లో కలెక్టర్
పమేలా సత్పతి

కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ లోని కేవీఆర్ ఫంక్షన్ హాల్, శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతిమండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు. నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్న తర్వాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తామని వివరించారు. ఈ చట్టంలో నివాస స్థలాలు, గ్రామ కంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందు పరుస్తున్నట్లు పేర్కొన్నారు. చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు



క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని నూతన చట్టంతో కింది స్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలిపారు.

ఏదైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మాట్లాడుతూ చట్టంలోని వివిధ రకాల సెక్షన్లను వివరించారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం య్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. అంతకు ముందు కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బస్ ప్రమాద బాధితుడికి కందుల రాజన్న ట్రస్ట్ ఆర్థిక సహాయం



కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్): హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బత్తిని సంతోష్ ఇటీవల జరిగిన బస్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంతోష్ కాళ్ళ వేళ్లను తొలగించడానికి సర్జరీ చేయాలని వైద్యులు నిర్ధయించిన నేపథ్యంలో ఆసుపత్రి ఖర్చుల కోసం కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మానవత్వంతో అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్, ట్రస్ట్ చైర్మన్ కందుల నాగర్, వ్యవసాయ సభ్యుడు తోట సాగర్ పొన్నం చేతుల మీదుగా సంతోష్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీ నివాసులు రంగనాయకుల శ్రీనివాస్, ఉప్పుమల్ల సంజీవ్, బొంగోని రాజు, గాదర్ల మల్లేశం, బసర్లాజు సుధాకర్, ఆదిత్య శర్మ, ధర్మపురి మాధురి, కాలనీమహిళలు, కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సంకినేని రాణాప్రతాప్, పెద్ది సందీప్, బండారి అమర్, ఎర్రోజు సాయికృష్ణలు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో క్వాలిఫై కావడం హర్షనీయం

కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ గురుకులాల్లో 2025 సంవత్సరంలో జేఈఈ మెయిన్స్ లో 525 మంది విద్యార్థులు అడ్వాన్స్ కు అర్హత సాధించడం చాలా మంచి విషయమని తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ అన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఎస్సీ గురుకులాల విద్యార్థులు ఇంత మంచి ఫలితాలు సాధించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా గురుకులాల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు, ఉపాధ్యాయులకు, అలాగే ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే బీసీ గురుకుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 63 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయి అడ్వాన్స్ కు ఎంపికకావడం అభినందనీయం మన్నారు. ఈ సందర్భంగా బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు కు, లెక్చరర్లకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు 40 శాతం మెనును పెంచడం, అలాగే గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఇంతటి మంచి ఫలితాలు వచ్చాయన్నారు.



## ఒలంపియాడ్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాల పంపిణీ

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత
వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు
డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్): పాఠశాల విద్యాశాఖ కరీంనగర్, అల్ఫోర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులలో భాగంగా హాజరైన స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేసిన నిర్వాహకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి. కరీంనగర్ జిల్లా పరిపాలన అధికారి పామెల సత్పతి, ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ కోచింగ్ లో భాగంగా రామడుగు మండలం వెదిరలోని అల్ఫోర్స్ హై స్కూలేని సందర్శించి ప్రభుత్వ పాఠశాల 8వ తరగతి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అల్ఫోర్స్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన నిర్వాహకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి. విద్యార్థులకు 21 రోజులపాటు ఉచిత భోజన వసతితో అనుభవ




జ్ఞులైన ఉపాధ్యాయు లచే చక్కటి ప్రణాళిక లతో కార్యక్రమాన్ని రూ పొందించినట్లు తెలుపుతూ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి దశలో 350 మంది విద్యార్థులలో 80 మంది విద్యార్థులను ఎంపికైన రని ఆ ఎంపికైన వారికి రెండో దశలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం వ్యాయామం, యోగా సాయంత్రం డ్యాన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు సేవలందించే అవకాశం కల్పించిన కలెక్టర్ పామెల సత్పతి, ఐఏఎస్ జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వివిఎస్ జనార్దన్ రావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటిన ఏఎస్ఐ ఉమారాణి
అభినందించిన హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్

జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): కేరళ రాష్ట్రం కొచ్చి పట్టణంలో ఈ నెల 11 వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా పోలీస్ టెన్నిస్, బ్యాడ్మింటన్ గేమ్ లో తన ప్రతిభను చాటి కంచు పథకాన్ని సాధించిన ఏఎస్ఐ ఉమారాణిని అభినందించిన హుజూరాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్ జి, జమ్మికుంట పట్టణ సిఐ వరంగటి రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్ర పేరును నిలబెట్టిన జమ్మికుంట పట్టణంలో ఏఎస్ఐ గా పనిచేస్తున్న ఉమారాణి ని ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని వారు తెలిపారు. వృత్తిలో ఎంతో సిన్సియర్గా పనిచేసే ఉమారాణి స్పోర్ట్స్ విషయంలో కూడా అంతే సిన్సియర్గా కష్టపడి కరీంనగర్ జిల్లా పేరును తెలంగాణ రాష్ట్ర పేరును నిలబెట్టడం గర్వకారణం అని వారు అభినందించారు. ప్రతి ఉద్యోగికి క్రీడాస్ఫూర్తి ఉండాలని భవిష్యత్తులో ఉమారాణి మరెన్నో ఉన్నత పథకాలు సాధించి పోలీస్ శాఖ పేరును నిలబెట్టాలని కోరుకుంటూ ఆమె క్రీడా స్ఫూర్తిని మిగతావారు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



# పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య

వంచ శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్
అడ్ హాక్ కమిటీ, టిడిపి
పార్లమెంట్ నియోజకవర్గం

కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్): కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల దాడిని తెలుగుదేశం పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. ఉగ్రవాదుల్లో జమ్మూ కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరఫున సంతాపం ప్రకటించడ మైనది. 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తీవ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉంది. మరణించిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని క్షతగాత్రులకు సరియైన వైద్యం అందించాలని తెలుగుదేశం పార్టీ తరఫున కేంద్రాన్ని కోరుతున్నాం. హిందూ అయితేనే కాల్చి చంపడం దేనికి సంకేతం. మోడీ ఆలోచించాలి. నా భర్తను చంపారు నన్ను చంపండి అని నూతనంగా పెళ్లయిన ఒక జంట వేడుకుంటే మోడీకి చెప్పుకోండి అని అనడం ఎంత దుర్మార్గం. హిందువుల మరణానికి మోడీ బాధ్యులైనప్పుడు సరైన చర్యలు తీసుకోక చూస్తూ ఊరుకోవడం దేనికి అల్టాంటి ఉగ్ర మూకల పట్ల మోడీ సర్కార్ ఎందుకు కాలయాపన చేస్తుంది. ఉగ్ర మూకలను ఎదుర్కోవడానికి భారత సైనిక బలం సరిపోవడం లేదా ఇది కేంద్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. భారత ప్రజలు ముఖ్యంగా దాడుల పట్ల భయం భయంగా ఎందుకు బ్రతకాల్సి వస్తుంది. మనదేశంలో మనకు రక్షణ లేకపోతే భారతదేశంలో హిందువులు బ్రతకడం దేనికి పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడిని కేంద్రం ఎందుకు చూస్తూ ఊరుకుంటుంది. కేంద్రం పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడులు జరిగినప్పుడు సరైన చర్యలు తీసుకుంటే ఈరోజు పహల్గాం లో ఈ దాడి జరిగేదా అందుకు నిరసన తెలియజేస్తూ తీవ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని కోరుతూ మృతుల వారి కుటుంబాలకు సంఘీభావం తెలియజేస్తున్నాం.




## పహల్గాం ఘటనపై భగ్గుమన్న మహిళలు



జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): పహల్గాం లో హిందూ పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడి హేయమైన చర్య అని ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అమాయకులైన పర్యాటకులను నిర్దాక్షిణ్యంగా విచక్షణ రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని జమ్మికుంట వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అఖిలాండం సూర సంధ్యారాణి దోమకుట్ల జ్యోతి మాట్లాడుతూ, అభం శుభం తెలియని హిందూ పర్యాటకులను విచక్షణారహితంగా కాల్చి చంపడం సిగ్గుమాలిన చర్యని ఇలాంటివారిని కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రశాంతంగా ఉన్న భారత దేశంలో పాకిస్థాన్ ముష్కరులు చేసిన ఘటనను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సరైన గౌరవం దక్కుతుంది

జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో గుర్తింపు లభిస్తుందని అందుకు ఉదాహరణ పార్టీ కోసం కష్టపడి నప్పును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించడం జరిగిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తెలిపారు. గురువారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నరెడ్డి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా తోట నప్పు మాట్లాడుతూ, జమ్మికుంట మండల మహిళ అధ్యక్షురాలిగా నన్ను నియమించినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి వొడితల ప్రణవ్ కి, జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నరెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆమె అన్నారు. నాపై నమ్మకంతో జమ్మికుంట మండల అధ్యక్షురాలుగా నియమించినందుకు పార్టీ అభివృద్ధికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కొరకు మహిళా సంక్షేమం కోసం కష్టపడి పని చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను మండలంలోని గ్రామాలను సందర్శించి మహిళలకు తెలిసేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు మండలంలో వెళ్లనని ఆమె ఈ సందర్భంగా అన్నారు.



# నాణ్యమైన విద్యకై ప్రభుత్వ కళాశాలలో చేరండి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల
ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్

జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): నాణ్యమైన విద్యకై విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ %d% పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రమేష్ పిలుపు నిచ్చారు. జమ్మికుంట మండలంలోని వావిలాల, తనుగుల, నాగంపేట, అబాదిజమ్మికుంట, జగ్గయ్యపల్లి, హుజూరాబాద్ మండలంలోని చెల్పూరు, ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు, ఇల్లంతకుంట తదితర గ్రామాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో గురువారం అధ్యాపకులు ఐదు బృందాలుగా ఏర్పడి వచ్చే విద్యా సంవత్సరం-2026 డిగ్రీ అడ్మిషన్ల కోసం ప్రచారం చేపట్టారు. అధ్యాపకులు గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ కళాశాల కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాలలో గోడ పత్రికలను వేశారు. గ్రామాలలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులతో మాట్లాడారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో అర్హత, అనుభవం గల అధ్యాపకులు ఉన్నారన్నారు. అలాగే డిజిటల్ గ్రంథాలయం, అధునాతన సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లు ఉన్నాయన్నారు. ఎన్. ఎస్. ఎస్ యూనిట్లు ఉన్నాయని, అలాగే వచ్చేవిద్యాసంవత్సరంకళాశాలలో %బీఐజ% ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే దాతల సహకారంతో కళాశాలలో చేస్తారే విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్నామని తెలిపారు. మరింత మంది దాతల సహకారం తో వచ్చే విద్యా సంవత్సరం అంతా మధ్యాహ్న భోజనం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మెరుగైన విద్య కోసం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ - ప్రిన్సిపాల్ డా. ఓదెలుకుమార్, డా. గణేష్, డా. రాజేంద్రం, డా. శ్యామల, డా. మాధవి. కిరణ్ కుమార్, ఉమారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీపీ పావని వెంకటేష్

మృతురాలి కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేత




జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో కనవేన కోమల గురువారం మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన మానవత్వాన్ని చాటుకున్న ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పిలుపుమేరకు కనవేన చేరాలు ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి నేనే రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంతడుపుల మాజీ సర్పంచ్ మేకల పాపిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ పలకల కృష్ణారెడ్డి టీఆర్ఎస్ నాయకులు సప్పిడి మోహన్ గ్రామ శాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి కొమురయ్య గౌడ్ మంద శివశంకర్ కనవేన విరుపాక్ష శ్రీనివాస్ హరీష్ కరణ్ రాజకుమార్ అరుణ్ అంకుస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



మహేశ్వరం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): చంద్రయన్నగుట్ట నియోజకవర్గం పరిధిలోని చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, ప్రమాణ స్వీకారం చేశారు. కమిటీ సభ్యులు కె. భవిత, పి. మల్లికార్జున్ గౌడ్ లకు ఎం. అనిల్ కుమార్ యాదవ్, ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంపీ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్ చార్జి జుర్రు సంతోష్ రాణి రాజేందర్ కుమార్, జుర్రు అనిల్ కుమార్, మాజీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, నాగరాజు, ప్రభాకర్, రాజ్, శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించాలన్నారు. భక్తుల దాతల సహకారంతోనే ఆలయం దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో శివ రుద్రప్ప, ఇన్స్పెక్టర్ సురేందర్, భక్తులు పెద్దలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## పెళ్లి రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఏసీపీ



చేవెళ్ల ఏప్రిల్ 24(నినాదం న్యూస్):- చేవెళ్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే కాలే యాదయ్య పెళ్లి రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఏసీపీ కిషన్ చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ షాబాద్ సిఐ కాంత రెడ్డి చేవెళ్ల సీనియర్ నాయకుడు మర్పల్లి కృష్ణ రెడ్డి తదితరులు తెలిపారు.

# భూ భారతి చట్టంతో సాదా బై నామాలకు పరిష్కారం

- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు
- కలెక్టర్ సత్యప్రసాద్

మల్యాల, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బై నామ దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గురువారం మల్యాల మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున కోర్టు స్టే విధించిందని పెండింగ్ లోని సాదా బైనామా పరిష్కారం కోసం భూభారతి చట్టం సెక్షన్ 6 కింద ఆర్డీవోలకు బాధ్యతలు అందించిందన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరు లేరన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశపెట్టారని అన్నారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన సన్న ధాన్యం కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నారని సీఎంతో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయలు బోనస్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశం శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, తోట చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు రైతులు అధికారులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువలను బీజేపీ కాలరాస్తుంది: ప్రణవ్



జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్): బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల 13,14 వార్డుల్లో జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని వీధి వీధిలా నిర్వహించారు. రాజ్యాంగం అంటే దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని, అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానపరుస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరచారని వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేసినట్లు, బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎస్సీ రిజర్వేషన్ తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# తినే పండ్ల మాటున తీయని విషం

- కాయల పక్వానికి నిషేధిత రసాయనాల వాడకం
- కార్బయిడ్, ఇథిలిన్ విరివిగా వినియోగం
- మామిడి, అరటి వ్యాపారంలో ఆగని కెమికల్ దందా
- ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
- నామమాత్రపు తనిఖీలతోనే సరిపెడుతున్న అధికారులు

**కోదాడ (నినాదం) :** మారుతున్న ప్రస్తుత కాలంలో ప్రజలు భోజనంతో సమానంగా పండ్లను తినడం పై శ్రద్ధ చూపుతున్నారు. అయితే ఇంత ఇష్టంగా తినే పండ్లు మాత్రం విషంతో సమానంగా మారుతున్నాయి. కృత్రిమ పద్ధతిలో రసాయనాలతో కాయలను మాగపెట్టడంతో వాటిని తింటున్న ప్రజలు అనారోగ్యం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. సహజ పద్ధతిన పండిన పండ్లను తినడం వల్ల మన శరీరానికి ఎంత మంచి జరుగుతుందో ఈ కృత్రిమ పద్ధతి వల్ల మక్కించిన పండ్లతో అంతకు రెట్టింపు నష్టం జరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో మామిడి పండ్ల సీజన్ ప్రారంభమవుచుండగా, దీనిని అదునుగా చేసుకుని పలువురు వ్యాపారులు కనీసం పక్వానికి కూడా రాని అరటి, మామిడి కాయలను కార్బయిడ్, ఇథిలిన్ కెమికల్స్ పక్వానికి పెట్టి పండ్లుగా మార్చి మార్కెట్లో విక్రయిస్తున్నారు. సూర్యాపేట జిల్లాల్లో ఫ్రూట్ మార్కెట్లు, పండ్ల గోదాంలలో నిబంధనలకు విరుద్ధంగా రసాయనాలను వాడి పండ్లను మక్కపెట్టి మార్కెట్లలో విరివిగా విక్రయిస్తున్నను సంబంధిత ఫుడ్ కంట్రోల్, మున్సిపల్ అధికారులు మాత్రం బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రసాయనాలతో పక్వానికి పండ్లు**

ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సహజ సిద్ధంగా గడ్డిలో మమిడి పండ్లను మక్కించాల్సి ఉంటుంది. దీనికి వారం నుంచి 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉండడంతో వ్యాపారులు అత్యాశతో రెండు, మూడు రోజుల్లోనే రసాయణాలతో పండ్లు మక్కేల చేస్తున్నారు. అరటి, మామిడి తోటల నుంచి నేరుగా దిగుమతి చేసుకున్న కాయలను గోదాంలకు తరలించి కెమికల్స్ రెండు, మూడు రోజుల్లోనే పండ్లుగా మార్చి మార్కెట్లో విక్రయిస్తున్నారు. గతంలో కార్బయిడ్తో పండ్లను మక్కించడంపై హైకోర్టు ఆంక్షలు విధించడంతో ఇథిలిన్తో మాగ పెడుతున్నారని సమాచారం. ఇది గమనించని ఫుట్పాత్ పై అమ్ముకొని జీవనం కొనసాగించేవారూ మారు బేరానికి వారి దగ్గర నుండి విక్రయించి అమ్ముతున్నారు. కేవలం పట్టణాలకు పరిమితమైన ఈ అమ్మకాలు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఆటోలలో ట్రాలీ వాహనాలలో విక్రయిస్తున్నారు.

**ఎంత మోతాదులో వాడాలి...**

కార్బయిడ్, ఇథలిన్ ఎంత మెతాదులో వాడాలో తెలియని వ్యాపారులు, ఇష్టారీతిన వినియోగిస్తు మామిడి పండ్లతో పాటు అరటి, సపోట, పప్పాయి వంటి పండ్లను నానాబెట్టి మక్కిస్తున్నారు. దీంతో పండ్లు రెండు, మూడు రోజుల్లోనే మక్కి మార్కెట్లోకి వచ్చేస్తున్నాయి. బంగారు వర్ణంలో తాజాగా ఉన్నను అవి అత్యంత విషతుల్యమైనవని ప్రజలు గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**రసాయణాలతో మక్కిన పండ్లు రోగ కారకాలే**


రసాయణ పధార్థాలతో మాగబెట్టిన పండ్లు విషతుల్యంగా అవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తినడం వల్ల ఆరోగ్యం సమస్యలు ఉత్పన్నమవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా కార్బయిడ్, ఇథలిన్ వంటి రసాయణాలతో మక్కించిన పండ్లను తినడం వల్ల అల్సర్, కాలేయం, గొంతునొప్పి, రక్తహీనత, కిడ్నీ, నరాల సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సహజ సిద్ధంగా మాగపెట్టిన పండ్లను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మంచి చేకూరుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

**పూర్తిగా కరువైన అధికారుల పర్యవేక్షణ**

సూర్యాపేట జిల్లా లో ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకున్నవారే కరువయ్యారు. ఆహార కల్తీ నియంత్రణ శాఖ, మున్సిపల్ అధికారుల వ్యవహారం నిమ్మకు నీరెత్తినట్లుగా మారడంతో కల్తీరాయుల్ల ఆగడాలు మితిమీరి పోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు వస్తే తప్ప దాడులు చేయడం లేదని, దాడి చేసిన సమయంలో కొన్ని శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపగా వచ్చిన రిపోర్టుల ఆధారంగా చర్యలు మాత్రం లేవని విమర్శలు గుప్పుమంటున్నాయి. కానీ కాయలను పక్వానికి తెచ్చే ముందే వ్యాపారులకు అవగాహన కల్పించి సహజ పద్ధతిలో మక్కపెట్టేలా చర్యలు తీసుకుంటే కొంతలో కొంతైన సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**రసాయణాలతో మక్కిన పండ్లను గుర్తించడం ఎలా**

కార్బయిడ్, ఇథలిన్ మాగపెట్టిన పండ్లను గుర్తించడానికి నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. అరటి, మామిడి పండ్లపై ఆకుపచ్చని మచ్చలు ఉంటాయి. ఎక్కువ పసుపు వర్ణంలో ఉన్న ఈ పండ్లను తినే సమయంలో నోట్లో కొంచెం మంట, కడుపులో నొప్పి, గొంతు నొప్పి ఉంటుంది. ముఖ్యంగా ఈ పండ్లను తిన్న తర్వాత డయేరియా సమస్యకు గురైతే కార్బయిడ్ వాడినట్లు గుర్తించాలి. సహజ సిద్ధంగా మాగితే ఆకుపచ్చ మచ్చలు, పసుపు రంగు కనిపించి, కనిపించనట్లుగా ఉంటాయి. పండును కోసినప్పుడు లోపలి గుజ్జు ఎరుపు, పసుపు రంగు కలిసినట్లు ఉంటుంది. పండ్లలో రసం ఎక్కువగా ఉంటుంది. తొడిమే లోపలికి పోతోందని ఈ లక్షణాలతో పండ్లను కృత్రిమ పద్ధతిలో మక్కబెట్టారని గ్రహించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




# నేరేడు పండ్లతో లాభాలు ఎన్నో



వేసవి కాలంలో మనకు అనేక రకాల సీజనల్ పండ్లు లభిస్తుంటాయి. వాటిల్లో నేరేడు పండ్లు కూడా ఒకటి. వేసవి కాలం ముగింపు దశకు వచ్చే సరికి ఈ పండ్లు మనకు చాలా ఎక్కువగా లభిస్తాయి. అయితే ఈ పండ్లను తినేందుకు అసలైన సీజన్ ఇదే. నేరేడు పండ్లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. నేరేడు పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఆయుర్వేదంలో పలు ఔషధాల తయారీలో నేరేడు పండ్లు, వాటి విత్తనాలను ఉపయోగిస్తారు. అనేక వ్యాధులను నయం చేసేందుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. నేరేడు పండ్లను తింటే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**రోగ నిరోధక శక్తికి..**

నేరేడు పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటుండాలి. లేదా ఈ పండ్లకు చెందిన విత్తనాలను పొడిగా చేసి దాన్ని ఒక టీస్పూన్ మోతాదులో నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజానికి 30 నిమిషాల ముందు తాగుతుండాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. నేరేడు పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన ఆస్ట్రింజెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరిగి శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది.



**గుండె ఆరోగ్యానికి..**

నేరేడు పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. బీపీ ఉన్నవారు ఈ పండ్లను రోజూ తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. నేరేడు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో పాలిఫినాల్స్ ఇంకా ఆంథో సయనిన్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గుతాయి. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

**బరువు తగ్గాలనుకునే వారికి..**

నేరేడు పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. అంత సులభంగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ పండ్లను తింటే శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. దగ్గు, జలుబు ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే జీర్ణాశయం, పేగుల్లో అల్సర్లు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే పుండ్లు త్వరగా మానిపోతాయి. విరేచనాల సమస్య ఉన్నవారు నేరేడు పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందుతుంది.

NINADAM MARKET

# భవిష్యత్ కోసం ఎందులో పెట్టుబడి పెడితే మంచిది



పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకున్నవారికి రియల్ ఎస్టేట్, బంగారం రెండూ ఆకర్షణీయ ఎంపికలుగా కనిపిస్తాయి. ఒకవైపు, రియల్ ఎస్టేట్ దీర్ఘకాలిక సంపద సృష్టికి స్థిర ఆదాయానికి హామీ ఇస్తుంది. మరోవైపు బంగారం ఆర్థిక అస్థిరతలో సురక్షిత ఆశ్రయంగా, ద్రవ్యోల్బణం నుంచి రక్షణగా పనిచేస్తుంది. కానీ, ఈ రెండింటిలో ఏది భవిష్యత్తు కోసం సరైన పెట్టుబడి? ఇందులో రియల్ ఎస్టేట్, బంగారం ప్రయోజనాలు, నష్టాలు, వాటి మధ్య పోలికను వివరంగా తెలుసుకుందాం.. తద్వారా మీరు మీ ఆర్థిక లక్ష్యాలకు తగిన నిర్ణయం తీసుకోవచ్చు. రియల్ ఎస్టేట్, బంగారం రెండూ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెట్టుబడి ఎంపికలు. ఈ రెండూ భవిష్యత్తులో మంచి ఆదాయాన్ని అందించగలవు, కానీ 2025లో ఈ రెండింటిలో ఇన్వెస్ట్ చేయడానికి మీకు ఏది సరైనది? రియల్ ఎస్టేట్, బంగారం మధ్య పోలిక, వాటి ప్రయోజనాలు, నష్టాలు, ఏ పెట్టుబడి ఎప్పుడు ఉత్తమమో తెలుసుకుందాం.

**రియల్ ఎస్టేట్**

రియల్ ఎస్టేట్ అనేది భూమి, ఇళ్లు, లేదా వాణిజ్య ఆస్తులలో పెట్టుబడి పెట్టడం.

**ప్రయోజనాలు:**

దీర్ఘకాలంలో ఆస్తి విలువ పెరుగుతుంది, ముఖ్యంగా పట్టణీకరణ, ఆర్థిక వృద్ధి వంటి బెనిఫిట్స్ ఉంటాయి.

అద్దె ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చు.

పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యతను అందిస్తుంది.

**నష్టాలు:**

పెద్ద మొత్తంలో ప్రారంభ పెట్టుబడి అవసరం.

నిర్వహణ ఖర్చులు (మరమ్మత్తులు, పన్నులు) ఎక్కువగా ఉంటాయి.

మార్కెట్ అస్థిరత, ఆస్తి అమ్మకం చేయడానికి సమయం పడుతుంది (తక్కువ లిక్విడిటీ).

ఎవరికి సరిపోతుంది: దీర్ఘకాలిక (5-10 సంవత్సరాలు) పెట్టుబడి లక్ష్యం ఉన్నవారికి, ఎక్కువ మూలధనం ఉన్నవారికి ఇది సరిపోతుంది.

**బంగారం**

బంగారం ఒక సురక్షితమైన, సాంప్రదాయ పెట్టుబడి ఎంపికగా పరిగణించబడుతుంది.

**ప్రయోజనాలు:**

ఆర్థిక అనిశ్చితి ఉన్న సమయంలో సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది.

ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తుంది.

అధిక లిక్విడిటీ కలిగి ఉంటుంది, అంటే సులభంగా కొనుగోలు లేదా అమ్మకం చేయవచ్చు.

**నష్టాలు:**

అద్దె లాంటి స్థిర ఆదాయం అందించదు.

బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడతాయి.

నిల్వచేయడానికి దాని భద్రతకు అదనపు ఖర్చులు ఉండవచ్చు.

ఎవరికి సరిపోతుంది: తక్కువ మూలధనంతో స్వల్పకాలిక స్థిరత్వం కోరుకునేవారికి లేదా ఆర్థిక అస్థిరతలో సురక్షిత పెట్టుబడి కోసం చూసేవారికి బంగారం సరిపోతుంది.

**రెండింటికీ ఇదే అసలైన తేడా..**

ఆదాయాలు: రియల్ ఎస్టేట్ దీర్ఘకాలంలో అధిక ఆదాయాలను ఇవ్వగలదు, అయితే బంగారం త్వరిత లిక్విడిటీ స్థిరత్వాన్ని అందిస్తుంది.

**ప్రమాదం:** రియల్ ఎస్టేట్ మార్కెట్ చక్రాల కారణంగా అధిక ప్రమాదం కలిగి ఉంటుంది. బంగారం తక్కువ అస్థిరమైనది, కానీ గ్లోబల్ ధరలపై ఆధారపడుతుంది.

# జీమెయిల్‌లో బయటపడ్డ కొత్త రకం మోసం..

**- నిపుణుల హెచ్చరిక.. అదేంటో తెలుసా**

యాప్ చాలా ప్రత్యేకమైనది. అలాగే సురక్షితమైనదిగా భావిస్తున్నప్పటికీ ఇది కాలానుగుణంగా మోసాలకు కూడా గురవుతుంది. అంటే, ఇటీవల మెయిల్ యాప్‌లోని కొంతమందికి నుండి వచ్చినట్లుగా కనిపించే ఓ ఇమెయిల్ వస్తుంది. కొంతమంది వినియోగదారులు ఈమెయిల్‌కు ప్రతిస్పందించవద్దని చెబుతున్నారని, వినియోగదారుల.. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రజలు ఉపయోగిస్తున్నారు . యాప్ సురక్షితమైనదిగా పరిగణిస్తున్నప్పటికీ.. అప్పుడప్పుడు స్కామ్‌లు జరగడం సర్వసాధారణం అవుతోంది. ఆ విషయంలో ప్రస్తుతం జీమెయిల్ యాప్‌లో కొత్త రకం మోసం జరుగుతోంది. సమాచారం దొంగిలించబడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిలో జీమెయిల్ యాప్‌లో జరుగుతున్న ఈ కొత్త స్కామ్ గురించి తెలుసుకుందాం. జీమెయిల్ అనేది లక్షలాది మంది ఉపయోగించే యాప్. గూగుల్ లో అనేక రకాల యాప్స్ వాడుకలో ఉన్నాయి. గూగుల్ క్రోమ్‌లో గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఫోటోలు మొదలైన అనేక ఫీచర్లు ఉన్నాయి. వాటిలో ఒకటి ఈ జిమెయిల్ యాప్. కమ్యూనికేషన్ కోసం ఉపయోగించే ప్రధాన యాప్ %+శీశీస్త్రశ్రీవ +ఝఅశ్రీ% యాప్. చాలా మంది వ్యక్తులు సమాచారాన్ని త్వరగా, సురక్షితంగా మార్పిడి చేసుకోవడానికి దీనిని ఎంచుకుంటారు. వ్యక్తులు మాత్రమే కాదు, కొన్ని కంపెనీలు కూడా తమ ఉద్యోగులతో సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి జీమెయిల్ యాప్‌ను ఉపయోగిస్తాయి. అంతే కాదు, ప్రజలు, కంపెనీలు కూడా దానిపై డేటాను నిల్వ చేస్తాయి.




**జీమెయిల్ యాప్‌లో బయటపడిన కొత్త స్కామ్ :**

యాప్ చాలా ప్రత్యేకమైనది. అలాగే సురక్షితమైనదిగా భావిస్తున్నప్పటికీ ఇది కాలానుగుణంగా మోసాలకు కూడా గురవుతుంది. అంటే, ఇటీవల మెయిల్ యాప్‌లోని కొంతమందికి నుండి వచ్చినట్లుగా కనిపించే ఓ ఇమెయిల్ వస్తుంది. కొంతమంది వినియోగదారులు ఈమెయిల్‌కు ప్రతిస్పందించవద్దని చెబుతున్నారని, వినియోగదారుల గూగుల్ ఖాతాలలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించడానికి లింక్‌పై క్లిక్ చేయాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. జీమెయిల్ యాప్‌కు పంపిన మోసపూరిత ఇమెయిల్‌లో అందించిన లింక్ పై క్లిక్ చేయడం వల్ల సమాచార దొంగతనానికి దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గూగుల్ నుండి ప్రింట్‌లో వచ్చినట్లు కనిపిస్తున్నందున నకిలీ ఇమెయిల్‌ను గుర్తించడం కష్టంగా ఉంటుందని కొందరు అంటున్నారు. ఇలాంటి మోసపూరిత ఈమెయిల్స్ పట్ల వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి ఈమెయిల్స్‌లో అందించిన లింక్‌లపై క్లిక్ చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పాన్ కార్డుకు గడువు ఉంటుందా

**వ్యక్తి మరణించిన తర్వాత పాన్ ఏమవుతుంది**

నేటి కాలంలో పాన్ కార్డ్ ముఖ్యమైన పత్రాలలో ఒకటి. ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం నుండి బ్యాంక్ ఖాతా తెరవడం, కేవైసీ మొదలైన అనేక ఆర్థిక అవసరాలకు పాన్ కార్డ్ అవసరం. ఇది చట్టపరమైన కార్డుగా కూడా పరిగణించబడుతుంది. మీ ఆర్థిక చరిత్ర సమాచారాన్ని ట్రాక్ చేయడానికి ఆధార్ కార్డును పాన్ కార్డుతో కూడా ట్రాక్ చేస్తారు. కానీ పాన్ కార్డు కూడా గడువు ముగుస్తుందా అనే ప్రశ్న మీ మనసులోకి వస్తుందా? దాని గురించి తెలుసుకుందాం.

**మీకు ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు ఉంటే ఏమి చేయాలి?**

మీరు ఎప్పుడైనా మీ పాన్ కార్డు చెల్లుబాటును తనిఖీ చేసుకున్నారా? మీరు దీని గురించి తెలుసుకోవాలి. పాన్ కార్డును నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ జారీ చేస్తుంది. ఒక వ్యక్తి చనిపోయే వరకు పాన్ కార్డ్ చెల్లుబాటు ఎప్పటికీ ముగియదని గుర్తించుకోండి. వ్యక్తి మరణించినా తర్వాతే పాన్ కార్డు రద్దు చేయబడుతుంది. మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా పాన్ కార్డ్ మూసివేస్తారు. అందువల్ల ఇది జీవితాంతం చెల్లుబాటులో ఉంటుంది. ఇది పది సంఖ్యలతో కూడి ఉంటుంది. ఇది వ్యక్తి గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఎవరూ ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు కలిగి ఉండలేరు. ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు కలిగి ఉంటే, వారికి జరిమానా విధించవచ్చు.




**జరిమానా ఎంత?**

ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం సెక్షన్ ప్రకారం.. ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు కలిగి ఉంటే, వారిపై పది వేల రూపాయల జరిమానా విధించవచ్చు. ఒక వ్యక్తి అనుకోకుండా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు తీసుకుంటే, అలాంటి సందర్భంలో అతను ఒక పాన్ కార్డును అప్పగించాలి. మీరు దీన్ని ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో కూడా సరెండర్ చేయవచ్చు.

**ఇంట్లో కూర్చొని పాన్ కార్డు పొందవచ్చు:**

మీరు కోరుకుంటే, ఇంట్లో కూర్చొని కూడా మీ పాన్ కార్డును పొందవచ్చు. దీని కోసం, మీరు ముందుగా ఇ-ఫైలింగ్ పోర్టల్‌కి వెళ్లాలి. దీని తర్వాత మీరు ఆధార్ ద్వారా ఇన్‌స్టంట్ పాన్‌కి వెళ్లాలి. వ్యక్తి మరణించినా తర్వాతే పాన్ కార్డు రద్దు చేయబడుతుంది. మరణ ధృవీకరణ పత్రం ఆధారంగా పాన్ కార్డ్ మూసివేస్తారు. అందువల్ల ఇది జీవితాంతం చెల్లుబాటులో ఉంటుంది. ఇది పది సంఖ్యలతో కూడి ఉంటుంది. ఇది వ్యక్తి గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఇప్పుడు మీరు 'గెట్ న్యూ పాన్' ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఒక వ్యక్తి అనుకోకుండా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు తీసుకుంటే, అలాంటి సందర్భంలో అతను ఒక పాన్ కార్డును అప్పగించాలి. మీరు దీన్ని ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో కూడా సరెండర్ చేయవచ్చు. దీని తర్వాత మీరు మీ ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. మీరు ఆధార్ నంబర్‌ను నమోదు చేసిన తర్వాత, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వస్తుంది. ధృవీకరించబడిన తర్వాత మీ కార్డ్ జారీ అవుతుంది. మీరు కోరుకుంటే, ఈ ఇ-పాన్ ద్వారా మీరు భౌతిక కార్డును కూడా పొందవచ్చు.

## నూతన గృహప్రవేశానికి ప్రభుత్వ విప్ హాజరు



**ధర్మారం ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** ధర్మారం మండల కేంద్రంలో జైన ఈశ్వర్ నూతన గృహప్రవేశానికి వెలగటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు తో కలిసి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్ల పై వాహనాలు నిలపరాదు

### -మంథని ఎస్సై డి.రమేష్

**మంథని ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**



మంథని పట్టణంలో రోడ్ల పై వాహనాలు నిలపరాదని మంథని ఎస్ఐ డి.రమేష్ అన్నారు. అంబేద్కర్ చౌక్ నుండి ప్రధాన కూడలిలో వాహనాలు నిలిపితే వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఎవరైనా రోడ్డుపై వాహనాలు నిలిపితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామన్నారు. ఇతర వాహనాలు వెళ్ళే విధంగా పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుపై అడ్డ దిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. వ్యాపారులు తమ వద్దకు వచ్చే వినియోగదారుల వాహనాలను రోడ్డు పై అడ్డదిడ్డంగా నిలపకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని సూచించారు.

## రేణుక ఎల్లమ్మ గుడికి రూ. 33,333 అందజేత



**ఎలిగేడు(సుల్తానాబాద్) ఎప్రిల్ 24(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని న ర్సాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రేణుక ఎల్లమ్మ గుడికి స్వర్గీయ బుర్ర కొండయ్య గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు బుర్ర జగ దీశ్వర్ గౌడ్, వీరస్వామి గౌడ్ ఆంజనేయులుగౌడ్ పంపించిన 33 వేల 3 వందల 33 పైసలు గురు వారం నర్సాపూర్ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద ఎలి గేడు గౌడ సంఘం నాయకులు అడ్డగుంట శ్రీనివా స్ గౌడ్ ,రంగు శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా ఆ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పల్లెర్ల వెంకటయ్య ఉపాధ్య క్షుడు బుర్ర సదానందం కు అందజేశారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం నాయకులు తది తరులు పాల్గొన్నారు.


## జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి

### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. గురువారం ముత్తారం మండ లం అడవి శ్రీరాంపూర్ గ్రా మంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెలింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము, ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు. పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆయన్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డి దగ్ధం



**మంథని ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామంలో ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం అయ్యింది. గురువారం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో గమనించిన రైతులు మంటలు ఆర్పాడానికి ప్రయత్నించిన మంటలు అదుపులోకి రావపోవడంతో ఫైరింజన్ కు సమాచారం ఇవ్వడంతో వచ్చిన ఫైర్ సంఘటన స్థలానికి వెళ్లకపోవడంతో ఫైర్ సిబ్బంది, రైతులు చెట్ల కొమ్మలతో మంటలను అదుపుచేశారు. ఈ సంఘటనలో సుమారు 20 ఎకరాల పశుగ్రాసం దగ్ధం అయ్యినట్లు రైతులు తెలిపారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కొనుగోలు కేంద్రాలు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** రైతు సంక్షేమమే ధ్యేయంగా పిఎసిఎస్ ఆధ్వర్యం లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని సుల్తా నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు స్పష్టం చేశారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసల దాన్యం కొనుగో లు కేంద్రాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకుల తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మా ట్లాడు తూ, గత ప్రభుత్వం వరివేస్తే ఉరి అని అ న్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటా లకు 5వందల బోనస్ ఇస్తూ రైతులను ప్రోత్సహి స్తుందన్నారు. ఈ పంటలకు సైతం సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగు తుందని అన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొను గోలు కేంద్రాలలో పొందు పరిచిన ప్రభుత్వ నిబం ధనలను పాటించి రైతులు సహకరించాలని ఆ యన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సా యిరి మహేందర్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అ బ్బయ్య గౌడ్, మండలధ్యక్షుడు చిలుక సతీష్, అ మీరిశెట్టి రాజలింగు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పొన్నం చంద్రయ్య గౌడ్, వేగోళం అనిల్ గౌడ్ తో పాటు రైతులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో సాదా బైనామాలకు పరిష్కారం

- **ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**
- **భూ భారతి చట్టం అవగాహన కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, ఏప్రిల్24(నినాదం న్యూస్):**
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు.చిన్న సన్న కారు రైతులు 2014 కంటే ముందు కొనుగోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనామా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్రమే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,తహసిల్దార్ సునీత, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి



**పెద్దపల్లి,ఏప్రిల్ 24(నినాదం):**
యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఓదెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్,జనరల్ వార్డు, వ్యాక్సిన్ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు. ఆస్పత్రిలో అవుట్ పేషెంట్ రోగుల సంఖ్య వివరాలు, ప్రతి రోజు ఎన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారు, డయాగ్నొస్టిక్ హబ్ వాహనం ఎప్పుడు వస్తుంది, రోగులకు ఫలితాలను ఎంత సమయంలో అందజేస్తున్నారు ఇటువంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీహెచ్.సి డాక్టర్ షానవాజ్ ఖాన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు



**మంథని ఏప్రిల్ 24( నినాదం న్యూస్):**
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు అపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , తహసిల్దార్ మధు సూదన్ రెడ్డి, రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్ షైన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**కాల్వ శ్రీరాంపూర్ (సుల్తానాబాద్), ఎప్రిల్ 24(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడ పల్లి గ్రామంలో గల సన్‌షైన్ స్కూల్లో గ్రాడ్యుయే షన్ డే వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథిగాస్కూల్ కరస్పాండెంట్ నసీర్, బుర్ర నారాయణహాజరయ్యారు.ఈ సం దర్భంగా కరస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ,బా లల అభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమా లను అమలు చేస్తున్నాం. అందులో భాగంగా రీఓపెన్ డే వేడుకలు,స్వాతంత్ర ,గణతంత్ర దినోత్స వం,ఫుడ్ ఫెస్టివల్, విహారయాత్ర ,కృష్ణాష్టమి, బతు కమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలు , క్రిస్మస్ డే, మ్యాథ్స్ డే అనేకమైన అభ్యాస కార్యకలాపాలు. మూడవ తరగతి చదువు తున్న దీక్షిత్ విద్యార్థి ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి యోగ పోటీలలో బంగారు పథకం సాధించారని తెలిపారు. రాబో యే విద్యా సంవత్సరం కూడా పిల్లల కోసం అనేక మైన కార్యక్రమాలు మరియు డిజిటల్ క్లాస్, డాన్స్ క్లాస్ కూడా నిర్వహించబోతున్నారని తెలిపారు. నా సేవలను పిల్లల విద్యకోసం అంకితం చేశాను, తల్లి దండ్రులు, పిల్లల కోసం ఆయన ఎప్పటికీ అం దుబాటులో ఉంటాను అని పేర్కొన్నారు.అలాగే, నేటి సమాజంలో నైతిక విలువలు, చక్కటి ఆచా రాలను బోధించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. పిల్లల విజయానికి తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, వారు ఎప్పుడూ తమ పిల్లలకు



తోడుగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల సమయంలో పిల్లలు అప్రమత్తంగా ఉండేలా చూ డాలని, అనవసరంగా బయటకు పంపకూడదని పిలుపునిచ్చారు. అతిథిగా పాల్గొన్న బుర్రా నారా యణ మాట్లాడుతూ, విద్యారంగంలో నసీర్ సేవ లు ఎంతో మానవీయంగా, హృదయ పూర్వకంగా ఉన్నాయని ప్రశంసించారు. తన మనవరాళ్లు నసీర్ ప్రోత్సాహంతో 10 సాధించారని తెలిపా రు.వారు పడే కృషిని అనే అభినందించారు.మాజీ సర్పంచ్ అరెల్లి సుజాత ర మేష్, గ్రామ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పంపటి శ్రీకాంత్ , నవీన్, నిహారిక, మమత, అంజుమ్, చి త్ర, సుప్రియ, శ్రీలక్షిత, మౌనిక ,జెస్సీ పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):**
జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం దాడిలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. దాడికి పాల్పడిన వారినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజిత్ రావు, వంగ తిరుపతి, అక్కూరి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ మృతులకు ఘన నివాళి



**ధర్మారం ఏప్రిల్24, (నినాదం న్యూస్):**
కాశ్మీర్ రాష్ట్రంలోని పల్గాం గ్రామంలో టెర్రరిస్టులు టూరిస్ట్ ల పై చేసిన దమనకాండ కు నిరసనగా ఈరోజు నంది మేడారం అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు..అలాగే ఇట్టి ధమనకాండలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మౌనం పాటిం చారు. ఇట్టి కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి మాజీ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి జనరల్ సెక్రెటరీ,ఈదుల ప్రదీప్ రెడ్డి , కోశాధికారీ అకారి రాజేశం , క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి భీమారపు సంపత్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఎన్నికలపై వివాదం

### -హైకోర్టుకు ఎక్కిన ప్రత్యర్థులు

**మంథని ఏప్రిల్ 24( నినాదం న్యూస్):**
మంథని ఆర్యవైశ్య సంఘం ఎన్నికల వివాదం చిలికి చిలికి గాలివానైంది ప్రత్యర్థులు హైకోర్టు మెట్లెక్కారు. మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం జరగలేదని సముద్రాల రమేష్ హైకోర్టులో కేసు వేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎలాంటి అర్హత లేని రాష్ట్ర మహాసభ అనుబంధ రిజిస్ట్రేషన్ తప్పుడు బైలా తో ఎన్నికలు నిర్వహించడమే కాకుండా నామినేషన్ ప్రక్రియలో కూడా అక్రమాలకు పాల్పడినట్లు పిటిషన్ లో పేర్కొన్నారు. తొలుత అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తన నామినేషన్ను అంగీకరించిన ఎన్నికల అధికారులు ఓటింగ్ సమయంలో ఒత్తిడికి లొంగి నిబంధనలకు విరుద్ధంగా తనను పోటీ నుంచి తప్పించి తన ప్రత్యర్థి అభ్యర్థిని అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్ ఫైల్ చేయగా పిటిషన్ ను స్వీకరించిన హైకోర్టు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు, ఎన్నికల అధికారులకు, అధ్యక్షుడు గా ప్రకటించిన ఎల్లంకి వంశీధర్ కు పర్సనల్ గా నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈ కేసును జూన్ 7వ తేదీకి కోర్టు వాయిదా వేసినట్లు పిటిషన్ దారుడు సముద్రాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉగ్రదాడి ఘటన అమానుషం



**మంథని ఏప్రిల్ 24( నినాదం న్యూస్):**
జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి ఘటన అమానుషమని మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి ఎల్ ఎన్ హరిబాబు పేర్కొన్నారు. గురువారం మంథని కోర్టు ప్రాంగణంలో ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి ఘటనను ఖండిస్తూ దాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నియామకమైన సివిల్ జడ్జి భవాని తో బార్ అసోసియేషన్ సభ్యులు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సయేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రఘోత్తం రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను చాటిన విద్యార్థులకు ఘన సన్మానం

### -మూడో వార్డు మాజీ కౌన్సిలర్ నిషాత్ రఫిక్

**సుల్తానాబాద్, ఎప్రిల్ 24(నినాదం న్యూస్):**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంగా సుల్తానాబా ద్ లో ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్స రంలో ప్రతిభను చాటి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని,విద్యార్థులను మాజీ కౌన్సిలర్ నిషాత్ రఫీక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉన్నత చదువులతో తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థు లకు సూచించారు. అలాగే చదువుతో పాటు క్ర మశిక్షణ కలిగి ఉండాలని పేర్కొన్నారు.

# మల్కాజిగిరి ఎమ్మెల్యేకు క్యాంపు కార్యాలయం లేదు

- మున్సిపల్ కార్యాలయం ఎదుట చెట్టు కిందే ప్రజలతో ఎమ్మెల్యే
- కేసీఆర్ ప్రభుత్వం ప్రతీ నియోజక వర్గానికి క్యాంపు కార్యాలయం పర్సనల్ అసిస్టెంట్‌ను కూడ ఇచ్చింది
- ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్24,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేక చెట్టు కింద కూర్చొని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా రెండో రోజు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాదులోని మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా రెండో రోజు నిరసన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటున్నారు. కుల గణన సర్వే, ఆశా వర్కర్లు ,అంగన్వాడీల వేతనాలు చెల్లించకపోవడం వంటి సమస్య తెలుసుకొని వెంటనే డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. మౌలాలి డివిజన్ శివనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య, బస్సు సౌకర్యాలు కల్పించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా వినతి పత్రాలు సమర్పించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. వాజ్పేయి నగర్ లో గల బోర్వెల్ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. గౌతమ్ నగర్ డివిజన్ అయ్యన్ నగర్ లో గల చర్చి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ, వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం , ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, ప్రజలు అడుగుతున్నారని ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే కు ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని (పిఎ) కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జిఏడి అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడంతో నిరసనగా తాను మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కిందే కూర్చొని ప్రజా సమస్యలు తీసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నాం అని చెప్పారు. నియోజకవర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెఎసి వెంకన్న , మేకల రాము యాదవ్,మురుగేష్ , శివకుమార్, నవీన్ యాదవ్ , శ్రీనివాస్ గౌడ్, ఉస్మాన్ , సాయి గౌడ్ సుమన్ నవాబ్, రెబ్బ వాసు, దినేష్, శోభ, ఉషశ్రీ, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 132 - జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీల అభి వృద్ధి సాధ్యమని, అందరూ ఒక్కతాటిపై ఉంటూ ఐకమత్యంతో పని చేసినప్పుడే ఆ కాలనీ వేగవం తంగా అభివృద్ధి చెందుతుం దన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరిం చారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు నారా యణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతి రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పి.వి.వి. శ్రీనివాస్ రావు, కోటేశ్వర రావు, ఉపాధ్యక్షులు సతీష్, కోశాధికారి ఎం. శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంలో పీఓబీ రద్దుచేసే అధికారం

- ధరణి వల్ల పీఓబీ సమస్యలు ఉన్నాయి
- పకడ్బందీ భూ సరిహద్దులు ఏర్పాటు అవగాహన సదస్సులో కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్24,(నినాదం న్యూస్):** భూభారతిలో సమస్యల పై అపీల్ చేసుకునే హక్కు ప్రతి ఒక్క రైతుకు ఉందని, అదే విధంగా ప్రతి సమస్యను పరిష్కరించే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో కల్పిం చిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. గురువారం కీసర మండలం లోని చీర్యాల గ్రామంలో గల జయమోహన్ ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన అవగాహాన సదస్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రైతుల సమస్యలకు పరిష్కారం తెలుపుతూ త్వరలోనే ప్రతి గ్రామంలో తహాసీల్దారు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ సదస్సులో మీయొక్క వ్యక్తిగత భూసమస్యలకు సంబంధించిన అప్లికేషన్లు ఇస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పాసు బుక్కులు రానివారికి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వడం , అలాగే పాసు బుక్కులలో తప్పులను సవరించడం ఈ భూభారతి చట్టం ద్వారా చేయవచ్చని తప్పనిసరిగా రైతుల సమస్యలు తీరుస్తామని కలెక్టరు అన్నారు. రైతులు కోరుకుంటే లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని ఇంకా పకడ్బందీగా మీ భూసరిహద్దులు ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టరు తెలిపారు. ధరణి వల్ల పిఓబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు.ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టరు వివరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రభు త్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు 18 నిబంధన లున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసా యేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు. ఈ సదస్సులో కీసర ఆర్డిఓ ఉపేంద్ర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కీసర తహాసీ ల్దారు అశోక్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## అప్పుడే ఓటీటీలోకి వచ్చేస్తున్న సిద్ధు జొన్నలగడ్డ 'జాక్'..

సిద్దు జొన్నలగడ్డ నటించిన లేటెస్ట్ మూవీ 'జాక్' 'కొంచెం క్రాక్' అనే ట్యాగ్ లైన్‌తో తెరకెక్కిన ఈ మూవీకి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించగా.. ఇందులో యంగ్ బ్యూటీ వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర నిర్మించిన ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో కనిపించి మెప్పించారు. ఇక రిలీజ్‌కు ముందు సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాను ప్రేక్షకుల మధ్యలోకి తీసుకెళ్లిన ఎలాంటి ఉపయోగం లేకపోయింది. భారీ అంచనాల మధ్య ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్స్‌లోకి వచ్చి కేవలం మిక్సిడ్ టాక్ మాత్రమే సొంతం చేసుకుంది. దీంతో రిలీజైన 20 రోజులకే ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధం అయింది.





'జాక్' సినిమా డిజిటల్ ప్రీమియర్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా.. స్ట్రీమింగ్‌పై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. ఈ మేరకు "జాక్' ఓటీటీ విడుదల మే 1న నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. గతంలో మే 9న షెడ్యూల్ చేయగా.. ఇప్పుడు ముందుగానే వస్తోంది.. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడలో కూడా అందుబాటులో ఉంది' అంటూ ఓ పోస్టర్ రిలజ్ చేసింది. అయితే.. మొదటి ఈ సినిమా ఓటీటీ రిలీజ్ మే 9న అనుకోగా.. సినిమా అంతగా హిట్ కాకపో వడంతో ముందుగానే రిలీజ్ చేస్తున్నట్లు

## దయచేసి తప్పుడు వార్తలు సృష్టించొద్దు



యంగ్ హీరోయిన్ పవిత్ర లక్ష్మి 'ఓ కాదల్ కన్మణి' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయింది. దుల్కర్ సల్మాన్ సరసన నటించిన ఆమె ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది. ఆ తర్వాత పలు తమిళ, మలయాళ చిత్రాల్లో నటించిన ఆమె ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. చేసింది తక్కుల సినిమాలే అయినప్పటికీ పవిత్రలక్ష్మి తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఇక గత ఏడాది ఈ అమ్మడు 'వన్స్ అపాన్ టైమ్ ఇన్ మద్రాస్' సినిమాతో వచ్చి ప్రేక్షకులను అలరించింది. గత కొద్ది రోజుల నుంచి పవిత్ర ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. ఈ క్రమంలోనే ఆమె గురించి పలు పుకార్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ప్రాస్టిక్ సర్జరీ చేయించుకుందని దారుణంగా మాట్లాడుతున్నారు. తాజాగా, ఈ విషయంపై పవిత్ర స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 'గత కొద్ది రోజుల నుంచి నా గురించి కొన్ని తప్పుడు వార్తలు వైరల్ అవుతున్నాయి. నా లుక్ మారడం, బరువు పెరగడం వల్ల నేను సర్జరీ చేయించుకున్నాను అని అంటున్నారు. కొన్ని కామెంట్లు అయితే చెప్పడానికి కూడా వీలులేనంత దారుణంగా ఉన్నాయి. మీ అందరికీ ఓ ముఖ్యమైన విషయం చెప్తున్నాను. కొన్ని రోజుల నుంచి నేను తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాను. అందుకే చికిత్స కూడా తీసుకుంటున్నాను. ప్రస్తుతం దేవుడి దయవల్ల క్షేమంగానే ఉన్నా కానీ నా గురించి దారుణంగా కామెంట్లు చేస్తుండటం చూసి బాధగా అనిపిస్తుంది. నాకంటూ ఓ జీవితం ఉంది. దయచేసి నా పేరు చెడగొట్టకండి.. నా భవిష్యత్తును ఆగం చేయకండి. నా మీ ప్రేమ, గౌరవం ఇవ్వాలని కోరుకుంటున్నాను. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో మీ ముందుకు వస్తాను" అని రాసుకొచ్చింది. కానీ తనకు ఎమైందనేది వెల్లడించలేదు. ప్రస్తుతం పవిత్ర పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో నెటిజన్లు ఆమెకు సపోర్ట్‌గా నిలుస్తున్నారు.

## రజినీకాంత్ 'జైలర్-2'లో మలయాళ స్టార్ హీరో





సూపర్ స్టార్ రజినీకాంత్ వరుస చిత్రాల్లో నటిస్తూ దూసుకుపోతున్నారు. గత ఏడాది 'వెట్టియాన్' సినిమాతో వచ్చిన ఆయన పెద్దగా మెప్పించలేక పోయాడు. ప్రస్తుతం సూపర్ 'కూలీ, జైలర్-2 వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. అయితే నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా సూపర్ హిట్ 'జైలర్'కు సీక్వెల్‌గా రాబోతుంది. అయితే ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా.. ఇందులో మొదటి పార్ట్‌లో నటించిన నటీనటులు వసంత్ రవి, మీర్నా మీనన్, యోగిబాబు, వినాయకన్, శివరాజ్ కుమార్ మోహన్ లాల్ వంటి వారు నటిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా2025 మార్చిలో విడుదల కావాల్సి ఉండగా.. షూటింగ్ పూర్తి కానందున వాయిదా పడింది. వచ్చే ఏడాది దీపావళి కానుకగా జైలర్-2 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైనవన్నీ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకోగా.. మూవీ మేకర్స్ షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, జైలర్-2లో ఓ స్టార్ నటుడు కీలక పాత్రలో నటిస్తున్నట్లు టాక్. పుష్ప-2 చిత్రంలో పోలీస్ ఆఫీసర్‌గా నటించి ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న ఫహద్ ఫాజిల్ జైలర్-2లో నటిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ అవుతుండగా.. ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అసలు ఇందులో ఆయన విలన్‌గా నటిస్తున్నాడా.. లేక గెస్ట్ పాత్రలో కనిపించబోతున్నాడా అనే క్యూరియాసిటీ పెరిగిపోయింది. మొత్తానికి జైలర్-2పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## సమాజం నువ్వు ఎంత హ్యాపీగా ఉన్నది చూడదు



స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంటుంది. ఇక 'ఏమాయ చేసావే' సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి.. ఈ మూవీలో హీరోగా నటించిన అక్కినేని నాగచైతన్యతో ప్రేమలో పడింది. అలా కొన్నేళ్లు ప్రేమించుకున్న వీరు పెద్దలను ఒప్పించి పెళ్లి కూడా చేసుకున్నారు. కానీ, మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకొని దూరంగా ఉంటున్నారు. విడాకుల తర్వాత నాగచైతన్య రీసెంట్‌గా స్టార్ హీరోయిన్ శోభిత ధూళిపాళతో డిసెంబర్‌లో రెండో పెళ్లి చేసుకున్నాడు. సమంత మాత్రం విడాకుల తర్వాత మయోసైటీస్ అనే వ్యాధి బారిన పడడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చి.. హెల్త్ పై ఫోకస్ పెట్టింది. కాగా రీసెంట్‌గా 'సిటాడెల్: హనీ బన్నీ'అనే వెబ్ సిరీస్‌తో మన ముందుకు వచ్చి మంచి మార్కులే కొట్టేసింది. ప్రెజెంట్ నిర్మణ రంగంలోకి అడుగుపెట్టి శుభం సినిమాను నిర్మిస్తోంది. ఇక ఈ మూవీ మే 9న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే.. సమంత నిత్యం సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్‌గా ఉంటూ తన ఫొటోస్, వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా సామ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ స్టోరీ పెట్టింది. అందులో 'ఏ నది కూడా తమ దాహం తీర్చుకోవడం కోసం వాటి నీటిని తాగవు.. అలాగే చెట్లు కూడా తమకు కాసే పళ్లను తినలేవు. సూర్యుడు కూడా అంతే తన కోసం కాంతిని ప్రకాశింపడు.. పువ్వులు కూడా తమ పరిమళాన్ని తమ కోసమే ఉపయోగించవు.. ఆ విధంగా మనం కూడా పుట్టింది ఇతరులకు హెల్ప్ చేయడం కోసమే. సమాజం మనం ఎంత హ్యాపీగా ఉన్నామనేది చూడదు.. కానీ నీ వల్ల ఇతరులు ఎంత హెల్ప్ చేయబడ్డారనేది చూస్తుంది' అని పోప్ ఫ్రాన్సిక్ చెప్పిన డైలాగ్‌ను రాసుకొచ్చింది.ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## 'హిట్-3' థర్డ్ సింగిల్‌కు ముహూర్తం ఫిక్స్..



నేచురల్ స్టార్ నాని శైలేష్ కొలను కాంబినేషన్‌లో రాబోతున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'హిట్-3' అయితే ఇందులో నాని అర్జున్ సర్కార్ అనే పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నాడు. ఈ మూవీలో నాని సరసన పాన్ ఇండియా బ్యూటీ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. దీనిని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి వచ్చిన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ అన్ని భారీ అంచనాలను పెంచేశాయి. అయితే 'హిట్-3' సినిమా మే 1న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ జోరు పెంచిన మూవీ మేకర్స్ ఓ వైపు ఇంటర్వ్యూలో పాల్గొంటూనే వరుస అప్డేట్స్ విడుదల చేస్తున్నారు. తాజాగా, ఈ చిత్రానికి సంబంధించిన మూడో పాట రాబోతున్నట్లు ట్విట్టర్ ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేశారు. నాని, శ్రీనిధి శెట్టి కాంబోలో రాబోతున్న ఈ రొమాంటిక్ పాట 'తను' ఏప్రిల్ 25న సాయంత్రం 4: 05 గంటలకు రాబోతున్నట్లు వెల్లడించారు. అలాగే ఓ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇందులో హీరోయిన్ గోడకు నిల్చొని ఉండగా.. నాని గట్టిగా హగ్ చేసుకుని ముద్దు పెడుతున్నట్లు కనిపించాడు. అయితే ఈ పాటను అనిరుధ్ రవిచంద్రన్ పాడినట్లు కూడా తెలుపుతూ ఫైర్, క్రాకర్స్ ఎమోజీలు షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నాని అభిమానుల్లో అంచనాలను పెంచుతోంది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741